జాతీయ దినపత్రిక
Postail Licence No. L/KNL/3-52(D) 2018 - 2020
# ఉదయం న్యూస్
ఎడిటర్ : సి. శేఖర్ యం
Published from Kurnool ---- Circulated by Andhrapradesh, Telangana & New Delhi
సంపుటి :04 | సంచిక :09 | పేజీలు 8 | వెల : 5 | గురువారం 09 అక్టోబర్ 2025

విలేకరులు కావలెను
తెలుగు పత్రికా రంగంలో
మరో సంచలనం
వినూత్న రీతిలో వెలువడుతూ విశేష ఆదరణ పొందుతున్న ఉదయం తెలుగు దినపత్రికకు మరియు UM TV కేబుల్ TV చానల్ కు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ ల నందు పనిచేయుటకు జిల్లాల వారిగా స్టాఫ్ రిపోర్టర్లు నియోకవర్గాల వారిగా ఆర్.సి.ఇన్‌చార్జిలు మండలాల వారిగా విలేకరులు కావలెను
జాతీయ దినపత్రిక ఉదయం న్యూస్ | UM TV
Contact : 94401 40418, 63038 17489



## జగన్ అనకాపల్లి జిల్లా పర్యటన
షరతలుతో కూడిన అనుమతులు
ఉల్లంఘిస్తే చర్యలు తప్పవన్న కమిషనర్



# రూ.1.14 లక్షల కోట్ల పెట్టుబడులకు ఎస్ఐపీబీ ఆమోదం

**వివిధ రంగాల్లో 30కిపైగా ప్రాజెక్టులకు ఆమోదం**

**రూ.87,520 కోట్లు పెట్టుబడి పెట్టనున్న రైడెన్ ఇన్ఫోటెక్**

అమరావతి: ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన సచివాలయంలో నిర్వహించిన 11వ రాష్ట్ర పెట్టుబడుల ప్రోత్సాహక మండలి సమావేశంలో రూ.1.14 లక్షల కోట్ల పెట్టుబడులకు ఆమోదం తెలిపారు. ఐటీ, ఇంధనం, టూరిజం, ఏరోస్పేస్, ఫుడ్ ప్రాసెసింగ్ రంగాల్లో 30కిపైగా ప్రాజెక్టులకు ఆమోదం లభించింది. వీటి ద్వారా 67 వేల ఉద్యోగాలు వస్తాయని అంచనా. ఎప్పుడూ లేని విధంగా అతిపెద్ద విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులకు ఎస్ఐపీబీ ఆమోదం తెలిపింది. రూ.87,520 కోట్లు పెట్టుబడి పెట్టనున్న రైడెన్ ఇన్ఫోటెక్ డేటా సెంటర్‌కు ఆమోదించింది. రైడెన్ ఇన్ఫోటెక్ డేటా సెంటర్ ఏర్పాటును అతి పెద్ద ఘనతగా ఎస్ఐపీబీ భావిస్తోంది. మూడు 3 గంటల పాటు సుదీర్ఘంగా సాగిన ఎస్ఐపీబీ సమావేశంలో ప్రాజెక్టుల వారీగా లోతైన చర్చ జరిగింది. భారీ ప్రాజెక్టులకు ప్రత్యేక అధికారుల నియామకానికి ఈ సమావేశంలో నిర్ణయం తీసుకున్నారు. కంపెనీలు త్వరగా గ్రౌండ్ అయ్యేలా ప్రత్యేక అధికారులు బాధ్యత తీసుకోనున్నారు. ఐటీ, ఇంధనం, టూరిజం, ఏరోస్పేస్, ఫుడ్ ప్రాసెసింగ్ రంగాల్లో 30కిపైగా ప్రాజెక్టులకు ఈ సమావేశంలో ఆమోదం లభించింది. వీటి ద్వారా 67 వేల ఉద్యోగాలు వస్తాయని అంచనా. దేశ చరిత్రలోనే అతిపెద్ద విదేశీ ప్రత్యక్ష పెట్టుబడికి 11వ ఎస్ఐపీబీ ఆమోదం తెలిపింది. రూ.87,520 కోట్లు పెట్టుబడి పెట్టనున్న రైడెన్ ఇన్ఫో టెక్ డేటా సెంటర్‌కు కు ఈ సమావేశంలో ఆమోదం లభించింది. గతంలో ఎప్పుడూ ఈ స్థాయిలో ఎఫ్‌డీఐ రాలేదని ప్రభుత్వ వర్గాలు చెబుతున్నాయి. అతిపెద్ద ఫారిన్ ఇన్వెస్టిమెంట్ సాధించడంపై ఐటీ మంత్రి నారా లోకేష్‌కు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రులు అభినందనలు తెలియజేశారు. 15 నెలల కాలంలో పెట్టుబడుల ప్రయత్నాలు సత్ఫలితాలు ఇస్తున్నాయని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. ఇప్పటి వరకు జరిగిన 11 ఎస్ఐపీబీల ద్వారా రూ. 7.07 లక్షల కోట్ల పెట్టుబడులకు ఆమోదం లభించింది. దీని ద్వారా 6.20 లక్షల మందికి ఉద్యోగాలు వచ్చే అవకాశం ఉంది. 15 నెలల కాలంలో పెట్టుబడుల ప్రయత్నాలు సత్ఫలితాలు ఇస్తున్నాయని చంద్రబాబు అభిప్రాయపడ్డారు. 3గంటల పాటు సాగిన ఈ సమావేశంలో ప్రాజెక్టుల వారీగా లోతైన చర్చ జరిగింది.

# జగన్ పర్యటనకు ఇన్ని ఆంక్షలా

**18 కండిషన్లు పెట్టారన్న మాజీమంత్రి అమర్‌నాథ్**



విశాఖపట్నం:మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పర్యటనకు సంబంధించిన పోలీసులు ఇచ్చిన కొత్త రూట్‌ను తాము అంగీకరిస్తున్నామని మాజీ మంత్రి గుడివాడ అమర్‌నాథ్ అన్నారు. బుధవారం మీడియాతో మాట్లాడుతూ.. జగన్ పర్యటనకు అనుమతి ఇస్తూనే 18 కండిషన్లు పెట్టారన్నారు. పోలీసులు ఇన్ని నిబంధనలు పెట్టడం సమంజసం కాదని... పునఃసమీక్షించుకోవాలని కోరుతున్నామని మాజీ మంత్రి తెలిపారు. గురువారం జగన్ పర్యటన ఎయిర్ పోర్టు నుంచి ఎన్ఏడి కొత్త రోడ్డు, గోపాల పట్నం, వేపగుంట, అనకాపల్లి మీదగా ప్రయాణిస్తారని... నర్సీపట్నం మెడికల్ కళాశాలకు వెళ్తారని వెల్లడించారు. స్టీల్ ప్లాంట్ కార్మికులు తమ బాధను చెప్పుకోవడానికి ఎయిర్ పోర్టుకు కానీ మార్గం మధ్యలో ఎక్కడికైనా రావాల్సిందిగా కోరుతున్నామన్నారు. పోలీసుల రూట్ మార్చినంత మాత్రాన వైసీపీ తన మాటను మార్చదని స్పష్టం చేశారు. విశాఖ స్టీల్ ఎ÷–లాంట్ ప్రైవేటీకరణకు వైసీపీ ఎప్పుడూ వ్యతిరేకమే అని.. తమ స్టాండ్ మారలేదని గుడివాడ అమర్‌నాథ్ తేల్చిచెప్పారు. ప్రజా ఉద్యమంలో భాగంగానే నర్సీపట్నం మెడికల్ కళాశాలకు జగన్ వస్తున్నారని మాజీ మంత్రి విడదల రజనీ తెలిపారు. ప్రతి జిల్లాకు ఒక మెడికల్ కళాశాల ఉండాలన్నది జగన్ ఆలోచన అని అందుకే 17 కళాశాలకు శ్రీకారం చుట్టామన్నారు. ఇందులో 5 కళాశాలలను ఆల్రెడీ ప్రారంభించామన్నారు. నర్సీపట్నం మెడికల్ కాలేజీకి సంబంధించి 2023 సంవత్సంలో జీఓ నెంబర్ 39 ఇచ్చామని గుర్తుచేశారు.ఈ మెడికల్ కాలేజీని 500 కోట్లతో నిర్మించ నున్నామని జీవో ఇచ్చాం.. ఈ జోవోను చూసి అయినా కూటమి నేతలు మాట్లాడాలి కదా అని ప్రశ్నించారు.

# పేలుడు ఘటనపై మంత్రి లోకేశ్ దిగ్భ్రాంతి

**బాధితులకు అండగా ఉంటామని ప్రకటన**



అమరావతి: కోనసీమ జిల్లాలో బాణసంచా తయారీ పరిశ్రమలో జరిగిన అగ్నిప్రమాదంపై మంత్రి లోకేష్ స్పందించారు. రాయవరంలోని ఓ బాణసంచా తయారీ కేంద్రంలో జరిగిన పేలుడు ఘటనలో ఆరుగురు వ్యక్తులు దుర్మరణం పాలవడం తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసిందన్నారు. మంటల్లో చిక్కుకుని కార్మికులు సజీవ దహనం కావడం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు.



## మా ఓపికను పరీక్షించవద్దు

2 లో




2లో..

- తెలంగాణలో బీసీ రిజర్వేషన్ల అంశంపై హైకోర్టులో విచారణ వాయిదా
- బిసి రిజర్వేషన్లపై హైకోర్టులో వాదనలు
- విచారణ తిరిగి నేటికి వాయిదా వేసిన కోర్టు
- సమగ్ర కులగణన..బిసి రిజర్వేషన్లపై ప్రభుత్వం వాదనలు
- జీవోను కొట్టేయాలని పటిషనర్ తరపు లాయర్ వాదన
- తిరస్కరించిన ధర్మాసనం...ట్రిపుల్ టెస్ట్ విధానంపై ప్రశ్న
- గవర్నర్ దగ్గర పెండింగ్ బిల్లు..అసెంబ్లీ తీర్మానాలపై ఆరా

ట్రిపుల్ టెస్టు విధానం అమలు చేశారా, బీసీ రిజర్వేషన్ల పక్రియ ఎలా నిర్వహించారు, కమిషన్ రిపోర్ట్ పబ్లికేషన్ చేశారా, ప్రజల అభ్యంతరాలను స్వీకరించారా.. అంటూ హైకోర్టు ప్రశ్నించింది. షెడ్యూల్ నోటిపై అయ్యిందా అని ఏజీని ప్రశ్నించించింది. వాదనలు ఇంకా వినిపించాల్సి ఉన్నందున విచారణ రేపటికి వాయిదా వేయాలని ఏజీ కోరారు. ఇదిలాఉండగా, నామినేషన్లు వేయకుండా స్టే ఇవ్వాలని పిటిషనర్లు కోరారు. అయితే స్టే ఇచ్చేందుకు హైకోర్టు నిరాకరించింది.



2లో..

## జూబ్లీహిల్ ఎన్నికల్లె కలసికట్టుగా కృషి

- పార్టీ అభ్యర్థి మాగంటి సునీత గెలుపే లక్ష్యం
- ప్రభుత్వ వ్యతిరేకతను ప్రజల్లోకి తీసుకుని వెళ్లాలి
- పార్టీ నేతలకు కెటిఆర్ దిశానిర్దేశం

ఉదయం, సాయంత్రం వేళల్లో పాదయాత్రలు నిర్వహించాలి. బూత్ కమిటీలు నిరంతరం ఓటర్లతో సంప్రదింపులు జరపాలి. జూబ్లీహిల్స్ ఉపఎన్నికల్లో భారత రాష్ట్ర సమితి గెలిస్తేనే రాష్ట్ర ప్రభుత్వానికి చెక్ పడుతుందని పేర్కొన్నారు.



2లో..

## జాతీయ భద్రతలో రాజీపడ్డ కాంగ్రెస్

- ముంబై దాడులకు ఎందుకు ప్రతీకారం తీర్చుకోలేదు
- ప్రతీకారం తీర్చుకోకుండా అడ్డుకున్నదెవరు
- తమకు జాతీయ భద్రతే ముఖ్యమన్న ప్రధాని మోడీ



## వరుస లాభాలకు బ్రేక్

2 లో


## కాంగ్రెస్‌లో సమిసిన పంచాయితీ

- పిసిసి చీఫ్ నివాసంలో ఇరు మంత్రుల భేటీ
- అడ్లూరికి క్షమాపణలు చెప్పిన మంత్రి పొన్నం
- కలిసి పనిచేయాలని ఇద్దరికీ మహేశ్ గౌడ్ సూచన

బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ మూడు చట్టాలు తీసుకొచ్చామని పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు. పొన్నం క్షమాపణ కోరడంతో ఈ సమస్య ఇంతటితో సమసిపోయిందని మంత్రి అడ్లూరి లక్ష్మణ్ తెలిపారు. పొన్నం ప్రభాకర్‌ను గౌరవిస్తా.. కానీ ఆయన వాఖ్యల పట్ల మాదిగ జాతి బాధపడింద న్నారు. అట్టడుగు సామాజిక వర్గాలకు కాంగ్రెస్ అండగా ఉంటుందని తెలిపారు.



2లో..



## బంగారం ధరల దూకుడు

2 లో



## గ్రూప్-1 అభ్యర్థులకు అండగా ఉంటాం

**ఏ ఒక్కరికీ అన్యాయం జరగరాదు**

**2లక్షల ఉద్యోగాల హామీని నెరవేర్చండి**

**గన్‌పార్క్ వద్ద విద్యార్థులకు మద్దతుగా కవిత దీక్ష**

హైదరాబాద్: గ్రూప్-1 అభ్యర్థులకు అండగా ఉంటామని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత అన్నారు. గన్ పార్కు అమరవీరుల స్తూపం వద్ద గ్రూప్-1 అభ్యర్థులు చేపట్టిన ఆందోళనలో ఆమె పాల్గొని మాట్లాడారు. ప్రిలిమ్స్ పరీక్షల నుంచే అవకతవకలు జరుగుతున్నాయని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ పేరు కోసం బోగస్ ఉద్యోగాలు ఇవ్వొద్దని చెప్పారు. అభ్యర్థులు ఏళ్ల తరబడి ఉద్యోగాల కోసం కష్టపడుతున్నారని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ నిరుద్యోగుల పేరు చెప్పుకొని అధికారంలోకి వచ్చిందని దుయ్యబట్టారు. రాహుల్ గాంధీ అశోక్ నగర్‌కు వచ్చి ఉద్యోగాలు ఇస్తామని చెప్పారని గుర్తుచేశారు. పారదర్శకంగా పరీక్షలు పెట్టండి. 2 లక్షల ఉద్యోగాలు ఇస్తామన్నారు. అధికారంలోకి వచ్చాక పాత ఉద్యోగాలే ఇచ్చారు. ఇవి తప్పుడు పరీక్షలు. కాంగ్రెస్ కోసం వారిని ఎంపిక చేశారు. ప్రొఫెసర్ హరగోపాల్ మాట్లాడాలి. మిమ్మల్ని విద్యార్థులు నమ్మారు.. వారి పక్షాన నిలబడండి. మూల్యాంకనం సరిగా జరగాలి. కోర్టుల్లో జడ్జీలకు అర్థం అయ్యేదాకా పోరాటం చేస్తాం. గ్రూప్-1 నియామకాలను రద్దు చేసి.. మళ్లీ పరీక్ష నిర్వహించాలని కవిత డిమాండ్ చేశారు. గన్‌పార్క్‌లోని అమరవీరుల స్థూపం వద్ద తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత బుధవారం నిరసనకు దిగారు. నిరుద్యోగులకు మద్దతుగా ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా కవిత మాట్లాడుతూ.. విద్యార్థుల గోస కాంగ్రెస్ ప్రభుత్వానికి పట్టడం లేదని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీలో కొంత మందికి ఉద్యోగాలు ఇవ్వడానికి గ్రూప్ 1 పెట్టారా అని ప్రశ్నించారు. తెలిసో తెలియకనో గత పదేళ్లలో గ్రూప్ 1 పెట్టలేదన్నారు. నిరుద్యోగులతో అధికారంలోకి వచ్చి వాళ్ళనే రేవంత్ రెడ్డి మోసం చేస్తున్నారని మండిపడ్డారు. పరీక్ష రాసిన విద్యార్థులు.. ఉద్యోగాలు వచ్చిన విద్యార్థులు రాసిన పేపర్లు బయట పెట్టమని అడుగుతున్నారన్నారు. 50 వేల పాత ఉద్యోగాలు ఇచ్చి తాము ఇచ్చినం అని అంటున్నారని విమర్శించారు. ప్రొఫెసర్ హరగోపాల్‌ను స్వయంగా కలుస్తామని.... వ్యవస్థ ప్రక్షాళన చేయాలని డిమాండ్ చేశారు. విద్యార్థులలో నిరుద్యోగులను మోసం చేస్తే కుర్చీలో నుంచి తీసి బయట పడేస్తారని హెచ్చరించారు. ప్రెస్‌క్లబ్‌లో రౌండ్ టేబుల్ మీటింగ్ ఉందన్నారు. ప్రజా ఆగ్రహానికి గురికావొద్దని ప్రభుత్వానికి సూచించారు. ఉద్యోగాలు వచ్చిన వారిపై తమకు కోపం లేదని.. అక్రమంగా తెచ్చుకున్న వారిపైనే కోపమని కవిత స్పష్టం చేశారు.



## పాక్ నయవంచక విధానాలు !

2 లో

# స్వదేశీ టెక్నాలజీకి ఆదరణ

**జోహో మెయిల్‌కు మారిన కేంద్ర మంత్రులు**

**ఈ జాబితాలో తాజాగా చేరిన అమిత్ షా**



న్యూఢిల్లీ: దేశీయ ఉత్పత్తులు, సేవలను వినియోగించాలన్న ప్రధాని నరేంద్రమోదీ పిలుపుతో కేంద్రమంత్రులు సిద్ధం అవుతున్నారు. స్వదేశీ టెక్నాలజీని ప్రోత్సహించేందుకు, డిజిటల్ ఇండియాలో భాగంగా 'జోహో' ప్లాట్‌ఫామ్ వైపు మొగ్గుచూపుతున్నారు. అశ్వినీ వైష్ణవ్, ధర్మేంద్ర ప్రధాన్ ఆ సంస్థ సేవలు వినియోగిస్తుండగా.. కేంద్ర హోంమంత్రి అమిత్ షా జోహో మెయిల్‌లోకి మారిపోయారు. ఈ విషయాన్ని ఆయన ఎక్స్ వేదికగా వెల్లడించారు. హలో..

నేను జోహో మెయిల్‌కు మారాను. నా ఈమెయిల్ చిరునామాలో ఈ మార్పును గమనించండి. నా కొత్త మెయిల్ అడ్రస్ గురించి అమిత్ షా తన పోస్టులో రాసుకొచ్చారు.

ఇకనుంచి మెయిల్స్ అన్నీ ఈ కొత్త అడ్రస్‌కే పంపాలని చెప్పారు. భారత్‌పై అమెరికా సుంకాల మోత, జీఎస్టీ సంస్కరణల వేళ ప్రధాని మోదీ 'స్వదేశీ' పిలుపు ఇచ్చిన సంగతి తెలిసిందే.

ఉదయం న్యూస్
ఎడిటర్ : సి. శేఖర్ యం

# వరుస లాభాలకు బ్రేక్


## నష్టాల్లో ముగిసిన దేశీయ మార్కెట్లు



న్యూఢిల్లీ: దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు నష్టాల్లో ముగిశాయి. ఉదయం లాభాల్లో ప్రారంభమైన సూచీలు.. రోజంతా ఒడుదొడుకులు ఎదుర్కొని చివరికి నష్టాలతో ముగిసాయి. దీంతో సూచీల నాలుగు రోజుల వరుస లాభాలకు బ్రేక్ పడింది. క్యూ2 ఫలితాల సీజన్ త్వరలో ప్రారంభం కానుండడం, అంతర్జాతీయ మార్కెట్ల నుంచి మిశ్రమ సంకేతాల నేపథ్యంలో మదుపర్లు అప్రమత్తత పాటించారు. ఐటీ, కన్జ్యూమర్ డ్యూరబుల్ షేర్లు మినహా మిగిలిన అన్ని రంగాల షేర్లు నష్టాలు చవిచూశాయి. సెన్సెక్స్ ఉదయం 81,899.51 పాయింట్ల వద్ద స్వల్ప నష్టాల్లో ప్రారంభమైంది. కాసేపటికే మళ్లీ లాభాల్లోకి వచ్చింది. ఈ క్రమంలోనే 82,257.74 వద్ద గరిష్ఠాన్ని తాకింది. కాసేపటికే మళ్లీ నష్టాల్లోకి జారుకుంది. ఇలా రోజంతా ఒడుదొడుకులు ఎదుర్కొన్న సూచీ.. చివరికి 153.09 పాయింట్ల నష్టంతో 81,773.66 వద్ద స్థిరపడింది. నిఫ్టీ 62.15 పాయింట్ల నష్టంతో 25,046.15 వద్ద ముగిసింది. డాలరుతో రూపాయి మారకం విలువ 88.80గా ఉంది. సెన్సెక్స్ 30 సూచీలో టాటా మోటార్స్, మహీంద్రా అండ్ మహీంద్రా, బీఈఎల్, అల్ట్రాటెక్ సిమెంట్, ట్రెంట్ షేర్లు ప్రధానంగా నష్టపోయాయి. టైటాన్, ఇన్ఫోసిస్, టీసీఎస్, హెచ్‌సీఎల్ టెక్నాలజీస్, టెక్ మహీంద్రా షేర్లు లాభపడ్డాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 66.16 డాలర్ల వద్ద కొనసాగుతుండగా.. బంగారం ఔన్సు 4043.76 డాలర్ల వద్ద ట్రేడయ్యింది.

# మా ఓపికను పరీక్షించవద్దు

## పిటిషన్లపై హైకోర్టు అసహనం



హైదరాబాద్: పిటిషనర్లను ఉద్దేశించి తెలంగాణ హైకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. ఇదే చివరి విచారణ కాదని.. అన్ని అంశాలనూ ప్రస్తావించొద్దని సూచించింది. తమ ఓపికను పరీక్షించకండంటూ పిటిషనర్లను ఉద్దేశించి సున్నితంగా హెచ్చరించింది. గంటలకొద్దీ ఒకే అంశం ప్రస్తావించి, తమ సమయాన్ని వృథా చేయొద్దని చెప్పింది. ఈ సందర్భంగా ప్రభుత్వం తరపు లాయర్ అభిషేక్ మను సింఘ్వీ తన వాదనలు వినిపించారు. బీసీ రిజర్వేషన్ల పై అన్ని రాజకీయ పార్టీలు అసెంబ్లీలో ఏకగ్రీవంగా ఆమోదించాయని చెప్పారు. జీఓ పై స్టే ఇవ్వాలని కోరడం సరైంది కాదని అన్నారు. ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకొని రిజర్వేషన్లు పెంచుకునే అవకాశం ప్రభుత్వానికి ఉందని చెప్పారు. పిటిషనర్ లాయర్లు ఇన్నిగంటలు వాదనలు వినిపిస్తే.. మాకు అవకాశం వస్తుందా.. అంటూ ప్రశ్నించారు. కులగణన లెక్కలు ఫోర్జరీ అనుకుంటున్నారా.. వాస్తవాలు తెలియకుండా పిటిషనర్లు ఎలా మాట్లాడుతారని అన్నారు.

లంగాణలో బీసీ రిజర్వేషన్ల పెంపుపై హైకోర్టులో బుధవారం కీలక విచారణ సాగింది. బీసీల్లో వర్గాల వారీగా రిజర్వేషన్ల కేటాయింపు జరగలేదని పలు పిటిషన్లు దాఖలైన నేపథ్యంలో, విచారణ వాడివేడిగా కొనసాగింది. ఈ సందర్భంగా పిటిషనర్ల తరఫున లాయర్ సుదర్శన్ వాదనలు వినిపించారు. అయితే, నిరంతరం అదే అంశాలను పునరావృతం చేస్తూ కోర్టు సమయాన్ని వృథా చేయొద్దని హైకోర్టు హెచ్చరించింది. ఇది చివరి విచారణ కాదు. అన్ని అంశాలను ఒకేసారి ప్రస్తావించవద్దు. మా ఓపికను పరీక్షించకండని కోర్టు స్పష్టం చేసింది.

# బంగారం ధరల దూకుడు

## రోజురోజుకు సరికొత్త రికార్డు తాజాగా రూ.1.25 లక్షలకు చేరిక



**హైదరాబాద్:** ప్రపంచ మార్కెట్లలో అనిశ్చితి కారణంగా బంగారం ధరలు ఆకాశమే హద్దుగా దూసుకెళ్తున్నాయి. కనీవినీ ఎరుగని రీతిలో రికార్డుల్ని బద్దలుకొడుతున్న పసిడి ధరలు.. రాకెట్ వేగంతో పైపైకి పరుగులు పెడుతున్నాయి. బంగారం ధర రోజుకో సరికొత్త రికార్డును నమోదు చేస్తోంది. మొన్నటి వరకు 10 గ్రాముల ధర రూ.లక్ష దాటితేనే ఔరా అనుకున్న వాళ్లంతా.. తాజాగా రూ.1.25 లక్షలకు చేరుకోవడం చూసి ముక్కున వేలేసుకుంటున్నారు. అంతర్జాతీయంగానూ పుత్తడి ఔన్సు తొలిసారి 4వేల డాలర్ల మార్కును దాటింది. అమెరికా ఫెడరల్ గవర్నమెంట్ షట్‌డౌన్, ఆ దేశ ఆర్థిక పరిస్థితిపై నెలకొన్న అనిశ్చితులు పసిడికి తాజాగా డిమాండ్ పెంచుతున్నాయి. బంగారం ధర బుధవారం మరింత పెరిగింది. ఒక్కరోజే రూ.2,290 పెరిగి ఆల్‌టైమ్ హైకి చేరింది. బుధవారం హైదరాబాద్‌లో 24 క్యారెట్ల 10 గ్రాముల పుత్తడి ధర తొలిసారి రూ.1,26,070కి ఎగబాకింది. 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,16,750కి చేరింది. మరోవైపు వెండి ధర కూడా బంగారంతో పోటీపడి మరీ పెరిగిపోతోంది. హైదరాబాద్‌లో కిలో వెండి రూ.1.58 లక్షలుగా ఉందని మార్కెట్ వర్గాలు తెలిపాయి. పసిడి ధరలు పెరగడానికి అనేక కరాణాలు ఉన్నాయని మార్కెట్ వర్గాలు చెబుతున్నాయి. ట్రంప్ అధిక టారిఫ్‌లు, అంతర్జాతీయ భౌగోళిక పరిస్థితులకు తోడు అమెరికా ఫెడరల్ గవర్నమెంట్ షట్‌డౌన్ కూడా ఓ కారణంగా పేర్కొంటున్నాయి. వడ్డీరేట్లను ఫెడరల్ రిజర్వ్ బ్యాంక్ ఇంకా తగ్గిస్తుందన్న అంచనాల మధ్య మదుపరులు తమ పెట్టుబడులను సురక్షిత సాధనమైన పుత్తడి వైపునకు మళ్లిస్తున్నారు. డాలర్‌తో పోల్చుకుంటే రూపాయి క్షీణిస్తుండడం కూడా బంగారం పెరుగుదలకు కారణంగా కనిపిస్తోంది. దీంతో పసిడి ధరలు అంతకంతకూ పెరుగుతూ పోతున్నాయని మార్కెట్ నిపుణులు విశ్లేషిస్తున్నారు. రానున్న రోజుల్లో మరింత పెరిగే అవకాశం ఉందని మార్కెట్ వర్గాలు అంచనా వేస్తున్నాయి. హైదరాబాద్ బులియన్ మార్కెట్‌లో బుధవారం మధ్యాహ్నం 12 గంటల సమయానికి 24 క్యారెట్ల స్వచ్ఛమైన 10 గ్రాముల బంగారం ధర రూ.1,25,780 వద్ద కొనసాగు తోంది. 22 క్యారెట్ల పసిడి రూ.1,12,900 పలుకుతోంది. అటు వెండి సైతం కిలో రూ.1.56 లక్షలు దాటింది. అంతర్జాతీయ విపణిలో స్పాట్ గోల్డ్ ఔన్సు 4034 డాలర్ల వద్ద ట్రేడవుతోంది. వెండి ఔన్సు 48.62 డాలర్ల వద్ద కొనసాగుతోంది. డాలరుతో రూపాయి మారకం విలువ 88.79గా ఉంది.అంతర్జాతీయంగా నెలకొన్న అనిశ్చిత పరిస్థితులు బంగారానికి డిమాండ్ పెంచుతున్నాయి. ముఖ్యంగా అంతర్జాతీయ వాణిజ్యంపై టారిఫ్‌ల ప్రభావం, భౌగోళిక రాజకీయ పరిస్థితులు, కేంద్ర బ్యాంకులు కొనుగోళ్ల కారణంగా సురక్షిత పెట్టుబడి సాధనంగా భావించే పుత్తడి వైపు పెట్టుబడులు మళ్లడమే దీనికి కారణం. దాదాపు రెండేళ్లక్రితం ఔన్సు బంగారం ధర 2 వేల డాలర్ల దిగువనే ఉండేది. అలాంటిది ఈ ఒక్క క్యాలెండర్ సంవత్సరంలోనే దాదాపు 50 శాతం మేర పెరగడం గమనార్హం. ఈ పెరుగుదలతో పసిడి కొనుగోళ్లకు ప్రజలు వెనకడుగు వేస్తున్నారు. పండగ సీజన్‌లో వ్యాపారాలు తగ్గడంతో ఆభరణ వ్యాపారులు సైతం ఆందోళన వ్యక్తంచేస్తున్నారు.

# పాక్ నయవంచక విధానాలు !

ఆపరేషన్ సిందూర్ ద్వారా చావుదెబ్బతిన్న పాకిస్థాన్...కాల్పుల విరమణ ఒప్పందాన్ని తెరపైకి తెచ్చి, మరింత నష్టం జరక్కుండా చూసుకుంది. లేకుంటే భారత్ చేతిలో చావుదెబ్బ తినివుండేది. కానీ ఇప్పుడా విషయం మరచిపోయింది. మళ్లీ యుద్ధ ప్రేలాపనలు పేలుతోంది. ఆపరేషన్ సిందూర్‌తో భారత్ దెబ్బను రుచి చూసినా.. పాకిస్థాన్ ప్రగల్భాలు మాత్రం ఆపట్లేదు. తాజాగా ఆ దేశ రక్షణ మంత్రి ఖవాజా ఆసిఫ్ మాటలే ఇందుకు నిదర్శనం. భారత్‌తో మళ్లీ యుద్ధం జరిగే అవకాశాలను తోసిపుచ్చలేమన్నారు. అయితే, ఈసారి యుద్ధం వస్తే తాము అనుకూల ఫలితాలు సాధిస్తామంటూ బీరాలు పలికారు. నేను ఉద్రిక్తతలను కోరుకోవట్లేదు. కానీ, ముప్పు పొంచి ఉన్నమాట వాస్తవం. భారత్‌తో యుద్ధం అవకాశాలను కొట్టిపారేయ లేం. కానీ, ఈసారి యుద్ధం జరిగితే.. గతంలో కన్నా మెరుగైన ఫలితాలు సాధిస్తాం అంటూ రెచ్చగొట్టేలా మాట్లాడారు. సీమాంతర ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తోన్న పాక్‌కు ఇటీవల భారత్ ఆర్మీ చీఫ్ గట్టి వార్నింగ్ ఇచ్చిన సంగతి తెలిసిందే. దానికి బదులిస్తూనే ఖవాజా ఈ విధంగా కవ్వింపులకు పాల్పడ్డారు. ఇటీవల భారత ఆర్మీ చీఫ్ జనరల్ ఉపేంద్ర ద్వివేది మాట్లాడుతూ.. భారత్ పూర్తి సన్నద్ధంగా ఉంది. ఆపరేషన్ సిందూర్ 1.0లో మాదిరిగా ఈసారి సహనం ప్రదర్శించబోం. పాక్ ప్రపంచపటంలో ఉండాలనుకుంటే సీమాంతర ఉగ్రవాదాన్ని ఆపి తీరాల్సిందే. లేదంటే ఆ దేశాన్ని చరిత్ర నుంచి తుడిచిపెట్టాల్సి వస్తుంది జాగ్రత్త అని జనరల్ ద్వివేది గట్టిగా హెచ్చరించారు. అయితే వీటిని ఓ హెచ్చరికగా తీసుకుని జాగ్రత్తగా ఉండాల్సిన పాక్ నేతలు తరచూ మాటలు పేలుతూనే ఉన్నారు. ఇదంతా కేవలం అమెరికా అండచూసుకునే అని వేరుగా చెప్పనక్కరలేదు. అమెరికా కూడా గతాన్ని మరచి పాక్‌కు పాలుపోసి పెంచుతోంది. ఎందుకంటే ద్రోహం, వంచనకు మారుపేరు పాకిస్తాన్. ఇన్నాళ్లు కష్టకాలంలో ఆర్థికంగా, సైనికంగా రక్షిస్తూ వస్తున్న డ్రాగన్ కంట్రీ చైనాకు పాకిస్తాన్ నమ్మకద్రోహం చేస్తోంది. పాకిస్తాన్ ప్రధాని షెహబాజ్ షరీఫ్, పాక్ ఆర్మీ చీఫ్ ఆసిమ్ మునీర్‌లు అమెరికా పంచన చేరి, చైనా ప్రయోజనాలకు భంగం కలిగిస్తున్నారు. రెండుదేశాల మధ్య పాకిస్తాన్ డేంజరస్ గేమ్ ఆడుతోంది. ఇటీవల, పాకిస్తాన్ ట్రంప్‌తో చెట్టాపట్టాలు వేసుకుని తిరుగు తోంది. ముఖ్యంగా, ఇరు దేశాల మధ్య ఖనిజ ఒప్పందం కుదిరింది. దీంతో బలూచిస్తాన్ ప్రాంతంలోని రేర్ ఎర్త్ మినరల్స్,రాగి వంటి లోహాలను అమెరికా కొల్లగొట్టడానికి చూస్తోంది. దీనికి పాకిస్తాన్ ప్రభుత్వం ప్రత్యక్షంగా సహకరిస్తోంది. నిజానికి ఇంతకాలం చైనాతో చెట్టాపట్టాలేసుకుని తిరిగింది. ఆపరేషన్ సిందూర్ లో కూడా చైనా సాయం తీసుకుంది. అమెరికా దగ్గరకు పిలిచి ముద్దు చేయడంతో ఇప్పుడు చైనాకు చెక్ పెట్టి అమెరికా పంచన చేరింది. అమెరికా, పాకిస్తాన్ స్నేహం భారత్‌కు ఇబ్బందులు తెచ్చిపెట్టే అవకాశం ఉంది.

# తెలంగాణలో బీసీ రిజర్వేషన్ల పై హైకోర్టులో విచారణ వాయిదా




హైదరాబాద్: బీసీ రిజర్వేషన్ బిల్లుపై హైకోర్టులో వాదప్రతివాదనలు సాగాయి. ఇరు పక్షాలు తమ వాదనలను ధర్మాసనం ముందు బలంగా వినిపించాయి. ఇప్పటికే స్థానిక ఎన్నికలకు నోటిఫికేషన్ ఇచ్చినందున ప్రభుత్వం జీవో ఇవ్వాల్సి వచ్చిన ఆవశ్యకతను ప్రభుత్వం కోర్టు ముందు ఉంచింది. వాదనలు విన్న ధర్మాసనం బీసీ రిజర్వేషన్ బిల్లుపై హైకోర్టు తీర్పును నేటికి వాయిదా వేసింది. తిరిగి నేటి మధ్యాహ్నం 2.15గంటలకు విచారణ చేపట్టనున్నట్లు తెలిపింది. బీసీ రిజర్వేషన్లపై మొత్తం 28 ఇంప్లీడ్ పిటిషన్లు దాఖలయ్యాయి. అన్ని పిటిషన్లను కలిపి హైకోర్టు.. బుధవారం మధ్యాహ్నం లంచ్ బ్రేక్ తర్వాత విచారణ చేపట్టింది. ప్రభుత్వం తరపున అభిషేక్ సింఘ్వీ తన వాదనలు వినిపించారు. ఈ సందర్భంగా తెలంగాణ ప్రభుత్వానికి హైకోర్టు పలు ప్రశ్నలు వేసింది. గవర్నర్ దగ్గర బిల్లు ఎప్పటినుంచి పెండింగ్‌లో ఉంది?, ట్రిపుల్ టెస్టు విధానం అమలు చేశారా, బీసీ రిజర్వేషన్ల పక్రియ ఎలా నిర్వహించారు, కమిషన్ రిపోర్ట్ పబ్లికేషన్ చేశారా, ప్రజల అభ్యంతరాలను స్వీకరించారా.. అంటూ హైకోర్టు ప్రశ్నించింది. షెడ్యూల్ నోటిపై అయ్యిందా అని ఏజీని ప్రశ్నించించింది. వాదనలు ఇంకా వినిపించాల్సి ఉన్నందున విచారణ రేపటికి వాయిదా వేయాలని ఏజీ కోరారు. ఇదిలాఉండగా, నామినేషన్లు వేయకుండా స్టే ఇవ్వాలని పిటిషనర్లు కోరారు. అయితే స్టే ఇచ్చేందుకు హైకోర్టు నిరాకరించింది. ఎన్నికల్లో బీసీలకు రిజర్వేషన్లు కల్పిస్తూ ప్రభుత్వం.. జీవో 9ని జారీ చేసిన విషయం తెలిసిందే. అయితే ఈ జీవోను సవాల చేస్తూ సముద్రాల రమేశ్, బు÷-టటెంబారి మాధవరెడ్డి.. పిటిషన్ దాఖలు చేశారు. జీవోను సమర్థిస్తూ తమను ప్రతివాదులుగా చేర్చాలంటూ.. సోమ, మంగళవారాల్లో పలువురు ఇంప్లీడ్ పిటిషన్లు దాఖలు చేశారు. సీపీఐ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, ఎంపీ ఆర్.కృష్ణయ్య, కాంగ్రెస్ నేతలు చరణ్‌కౌశిక్ యాదవ్, ఇందిరా శోభన్ తదితరులు మంగళవారం ఈ పిటిషన్‌లు దాఖలు చేశారు. ఇదిలాఉండగా, బీసీ రిజర్వేషన్ బిల్లుపై హైకోర్టు విచారణలో ట్రిపుల్ టెస్ట్ అంశం కీలకంగా మారింది. ట్రిపుల్ టెస్ట్‌ను పాటించకుండా రిజర్వేషన్లపై చట్టం చేయలేరంటూ పిటిషనర్ తరపు లాయర్ వాదించారు. 50 శాతం రిజర్వేషన్ల పరిధి దాటడం రాజ్యాంగ విరుద్ధమన్నారు. రాజ్యాంగ బద్ధంగా ఉన్న రిజర్వేషన్ల ప్రకారం..2021 డిసెంబర్‌లో ట్రిపుల్ టెస్ట్‌పై మార్గదర్శకాలు ఉన్నాయంటూ గుర్తు చేశారు. బీసీ జనగణన కోసం డెడికేటెడ్ కమిషన్ సిఫార్సుల మేరకు.. రిజర్వేషన్ల శాతం తేల్చాలని సుప్రీంకోర్టు మార్గదర్శకాలు ఉన్నట్లు పిటిషనర్ తరపు లాయర్ గుర్తు చేశారు. అలాగే బీసీలకు 42 శాతం రిజర్వేషన్లపై శాస్త్రీయ ఆధారాలు చూపలేదని, బీసీ కులగణన చేశారు కానీ బహిర్గతం చేయలేదన్నారు. బీసీ కులగణన ఆధారంగా 42 శాతం రిజర్వేషన్లు అంటున్నారని, ఎస్సీ, ఎస్టీలకు మాత్రం 2011 జనాభా ఆధారం అంటున్నారని, ఎస్టీ, ఎస్టీల జనాభా పెరిగిందా? తగ్గిందా? ఆ లెక్కలు లేవని, ఎస్టీ, ఎస్టీల జనాభా తేలకుండా బీసీ రిజర్వేషన్ల పెంపు ఎలా అంటూ ప్రశ్నించారు. 2018లో 34 శాతం బీసీ రిజర్వేషన్లను ఇదే కోర్టు కొట్టివేసిందంటూ పిటిషనర్ తరపు లాయర్ ప్రస్తావించారు. బిసి రిజర్వేషన్ల ఆవశ్యకతను ప్రభుత్వం తరపున సీనియర్ లాయర్ అభిషేక్ సింగ్ మన్వి వాదించారు. ఈ క్రమంలో విచారణ అనంతరం నేటి మధ్యాహ్నం 2.15 గంటలకు వాదనలు వింటామని సీజే జస్టిస్ ఏకే సింగ్ నేతృత్వంలోని ధర్మాసనం తెలిపింది. స్థానిక ఎన్నికలకు గురువారం నోటిఫికేషన్ జారీపై స్టే ఇవ్వాలని పిటిషన్ కోరారు. పిటిషనర్ విజ్ఞప్తిని హైకోర్టు పరిగణనలోకి తీసుకోలేదు. స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ రాష్ట్ర ప్రభుత్వం జీవో నంబర్ 9 జారీ చేసిన విషయం తెలిసిందే. దీన్ని సవాల్ చేస్తూ మాధవరెడ్డి, సముద్రాల రమేశ్ హైకోర్టులో పిటిషన్లు దాఖలు చేశారు. బీసీ రిజర్వేషన్లకు అనుకూలంగా ఆర్.కృష్ణయ్య, వి.హనుమంతరావుతో పాటు పలువురు బీసీ నేతలు ఇంప్లీడ్ పిటిషన్లు వేశారు. అన్ని పిటిషన్లను కలిపి సీజే జస్టిస్ ఏకే సింగ్ నేతృత్వంలోని ధర్మాసనం విచారణ చేపట్టింది. పిటిషనర్ల తరఫున న్యాయవాది వాదనలు వినిపిస్తూ రిజర్వేషన్లు పెంచుకునే అధికారం ప్రభుత్వానికి ఉన్నా 50 శాతానికి మించరాదన్నారు. విద్య, ఉద్యోగాల్లో 50శాతం దాటినా రాజకీయ రిజర్వేషన్లు పెంచరాదని చెప్పారు. ఏజెన్సీల్లో ఎస్టీలకు మాత్రమే రిజర్వేషన్ల సీలింగ్ వర్తించదన్నారు. 42శాతం రిజర్వేషన్లపై శాస్త్రీయ ఆధారాలు చూపలేదు. బీసీ కుల గణన చేశారు.. కానీ బహిర్గతం చేయలేదు. బీసీ కులగణన ఆధారంగా 42శాతం రిజర్వేషన్లు అంటున్నారు. ఎస్సీ, ఎస్టీల రిజర్వేషన్లకు మాత్రం 2011 జనాభా ఆధారమని చెబుతున్నారు. రాజ్యాంగ విరుద్ధంగా ఎలా నిర్వహిస్తారని పిటిషనర్ల తరపు న్యాయవాది కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. రాష్ట్ర ప్రభుత్వం తరపున సీనియర్ న్యాయవాది అభిషేక్ మను సింఘ్వీ వాదనలు వినిపించారు. బీసీ రిజర్వేషన్ల బిల్లును అన్ని పార్టీలు ఏకగ్రీవంగా ఆమోదించాయి. రాజకీయాలకు అతీతంగా మద్దతు లభించింది. జీవో నంబర్ 9పై స్టే ఇవ్వాలని కోరడం సరికాదు. సమగ్ర కులగణన ద్వారానే ప్రభుత్వం ముందుకెళ్తోంది. ప్రజాసంక్షేమం కోసం నిర్ణయాలు తీసుకునే అధికారం ప్రభుత్వానికి ఉంది. బీసీ ప్రత్యేక కమిషన్ ఇచ్చిన నివేదిక ఆధారంగా ప్రభుత్వం రిజర్వేషన్లను 50 శాతానికి మించి పెంచొచ్చు.

శాసనవ్యవస్థ చేసిన చట్టాన్ని ఎవరూ ప్రశ్నించలేరు. సవరణ చేసినా, చట్టం చేసినా శాసనవ్యవస్థదే నిర్ణయం. చట్టసభలు చేసిన చట్టాలను కొంతమంది గవర్నర్లు త్రిశంకు స్వర్గంలో ఉంచుతున్నారు. నెలలపాటు ఏ నిర్ణయమూ చెప్పడం లేదు. బిల్లును ఆమోదించడం లేదు, తిరస్కరించడం లేదు, తిప్పిపంపడం లేదు. తమిళనాడులో ఒక బిల్లు ఏళ్లతరబడి గవర్నర్ వద్దే ఉంది. ప్రజల ద్వారా ఎన్నికైన సభలు చేసే చట్టాలను ఆమోదించకపోతే ఎలా? ఆర్టికల్ 200ను గవర్నర్లు దుర్వినియోగం చేస్తున్నారు. వారు నిర్ణయం తీసుకోకపోవడంతో వ్యవస్థ స్తంభించిపోతోంది. బీసీ రిజర్వేషన్ల విషయంలోనూ గవర్నర్ ఇలాగే వ్యవహరించారు. వారి చర్యల వల్ల ప్రభుత్వాలు ప్రజల ఆకాంక్షలను నెరవేర్చలేకపోతున్నాయి. ఇప్పటికే ఎన్నికల షెడ్యూల్ విడుదలైందని, ఎన్నికల పక్రియలో కోర్టులు జోక్యం చేసుకోవద్దనే తీర్పులున్నాయని అభిషేక్ సింగ్ వాదించారు. ఈ సమయంలో స్టే ఇవ్వడం కూడా సరికాదు. సమగ్ర అధ్యయనం తర్వాతే బీసీ బిల్లు చేశారు, జీవో తెచ్చారు. పూర్తి వాదనలు విన్న తర్వాతే జీవో నెంబరు 9పై నిర్ణయం తీసుకోవాలి. ప్రభుత్వం తరఫున పూర్తి స్థాయి వాదనలు సమర్పిస్తాం అని సింఘ్వీ కోర్టు దృష్టికి తెచ్చారు.

# అమెరికా వెళ్లేందుకు జంకు

వాషింగ్టన్: అమెరికా అధ్యక్షుడు ట్రంప్ విద్యార్థి వీసాలపై విధించిన కఠిన ఆంక్షలతో.. వీసాల తగ్గుదలలో భారతీయ విద్యార్థులే అగ్రస్థానంలో ఉన్నట్లు నివేదిక తెలిపింది. బెదిరింపు విధానాలు, ఆంక్షల మధ్య అమెరికా వెళ్లేందుకు భారీతీయ విద్యార్థులు వెనకడుగు వేస్తున్నారు. దీంతో ఈయేడు అమెరికా వెళ్లాలనుకున్న వారు తగ్గారు. ఆగస్టులో అమెరికా సుమారు ఐదోవంతు తక్కువ విద్యార్థి వీసాలు జారీ చేసిందని, దీంతో భారతీయ విద్యార్థుల సంఖ్య పడిపోయిందని ఇంటర్నేషనల్ ట్రేడ్ అడ్మినిస్ట్రేన్ విడుదల చేసిన నివేదికలో పేర్కొంది. అమెరికా యూనివర్శిటీల్లో విద్యాసంవత్సర ప్రారంభ నెల అయిన ఆగస్టులో 3,13,138 విద్యార్థి వీసాలను జారీ చేసింది. ఇది 2024 ఆగస్టుతో పోలిస్తే 19.1శాతం తగ్గినట్లు వెల్లడించింది. గతేడాది అమెరికాకు వెళ్లిన విద్యార్థుల్లో భారతీయ విద్యార్థులు అగ్రస్థానంలో ఉన్న సంగతి తెలిసిందే. గతేడాది కన్నా 44.5శాతం తక్కువ విద్యార్థి వీసాలు జారీ అయ్యాయి. అదే సమయంలో చైనా విద్యార్థులకు 84,647 వీసాలను జారీ చేసింది. ఇది భారతీయ విద్యార్థులకు జారీ చేసిన వీసా సంఖ్య కన్నా రెట్టింపు కంటే ఎక్కుగా ఉన్నట్లు నివేదిక తెలిపింది. అయితే ఈనివేదిక అమెరికాలో విధ్యనభ్యసిస్తున్న మొత్తం అంతర్జాతీయ విద్యార్థుల సంఖ్యను ప్రతిబింబించదు. వీరిలో చాలా మది గతంలో జారీ చేసిన వీసాలపైనే నివసిస్తున్నారు. తాజా గణాంకాలు అనేక ముస్లిం దేశాల నుండి విద్యార్థి వీసాలలో గణనీయ మైన తగ్గుదల నమోదైనట్లు నివేదిక తెలిపింది. ఇరాన్ నుండి ప్రవేశాలు 86శాతం తగ్గాయి.

## భారత్‌తో యుద్ధ ప్రమాదం తొలగిపోలేదు

లాహోర్: ఆపరేషన్ సిందూర్‌తో భారత్ దెబ్బను రుచి చూసినా.. పాకిస్థాన్ ప్రగల్భాలు మాత్రం ఆపట్లేదు. తాజాగా ఆ దేశ రక్షణ మంత్రి ఖవాజా ఆసిఫ్ మాట్లాడుతూ.. భారత్‌తో మళ్లీ యుద్ధం జరిగే అవకాశాలను తోసిపుచ్చలేమన్నారు. అయితే, ఈసారి యుద్ధం వస్తే తాము అనుకూల ఫలితాలు సాధిస్తామంటూ బీరాలు పలికారు.పాక్ మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఖవాజా ఆసిఫ్ ఈ వ్యాఖ్యలు చేశారు. నేను ఉద్రిక్తతలను కోరుకోవట్లేదు. కానీ, ముప్పు పొంచి ఉన్నమాట వాస్తవం. భారత్‌తో యుద్ధం అవకాశాలను కొట్టిపారేయలేం. కానీ, ఈసారి యుద్ధం జరిగితే.. గతంలో కన్నా మెరుగైన ఫలితాలు సాధిస్తాం అంటూ రెచ్చగొట్టేలా మాట్లాడారు. సీమాంతర ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తోన్న పాక్‌కు ఇటీవల భారత్ ఆర్మీ చీఫ్ గట్టి వార్నింగ్ ఇచ్చిన సంగతి తెలిసిందే. దానికి బదులిస్తూనే ఖవాజా ఈ విధంగా కవ్వింపులకు పాల్పడ్డారు.ఇటీవల భారత ఆర్మీ చీఫ్ జనరల్ ఉపేంద్ర ద్వివేది మాట్లాడుతూ.. 'భారత్ పూర్తి సన్నద్ధంగా ఉంది. ఆపరేషన్ సిందూర్ 1.0లో మాదిరిగా ఈసారి సహనం ప్రదర్శించబోం. పాక్ ప్రపంచపటంలో ఉండాలనుకుంటే సీమాంతర ఉగ్రవాదాన్ని ఆపి తీరాల్సిందే. లేదంటే ఆ దేశాన్ని చరిత్ర నుంచి తుడిచిపెట్టాల్సి వస్తుంది జాగ్రత్త అని జనరల్ ద్వివేది గట్టిగా హెచ్చరించారు. అంతేగాక, ఎలాంటి పరిస్థితులనైనా ఎదుర్కొనేందుకు సంసిద్ధంగా ఉండాలని సైనికులను ఆదేశించారు. పూర్తి సన్నద్ధంగా ఉండండి. దేవుడు వాంఛిస్తే ఆ అవకాశం త్వరలోనే మనకు వస్తుంది అని భారత జవాన్లకు ఆయన పిలుపునిచ్చారు.

# జూబ్లీహిల్ ఎన్నికల్లె కలసికట్టుగా కృషి

హైదరాబాద్: జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో కలిసికట్టుగా పనిచేసి పార్టీ అభ్యర్థి మాగంటి సునీత విజయానికి కృషి చేయాలని భారత రాష్ట్ర సమితి నేతలకు కేటీఆర్, హరీశ్‌రావు దిశానిర్దేశం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజల్లో వ్యతిరేకత ఉందని, దాన్ని సమర్థంగా ఉపయోగించుకోవాలన్నారు. ఈమేరకు బుధవారం సమావేశం నిర్వహించారు. మాగంటి సునీత, దివంగత మాగంటి గోపీనాథ్ సోదరుడు వజ్రనాథ్ తదితర పార్టీ నేతలు హాజరయ్యారు. ఎన్నికల బాధ్యతలు అప్పగించిన మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఇన్‌ఛార్జిలు సమన్వయంతో పనిచేయాలి. ఎవరికి వారు తమకు అప్పగించిన డివిజన్లలో పూర్తిస్థాయిలో బాధ్యతలు నిర్వర్తించాలి. బాకీ కార్డుల ద్వారా విస్తృత ప్రచారం చేయాలన్నారు. ఉదయం, సాయంత్రం వేళల్లో పాదయాత్రలు నిర్వహించాలి. బూత్ కమిటీలు నిరంతరం ఓటర్లతో సంప్రదింపులు జరపాలి. జూబ్లీహిల్స్ ఉపఎన్నికల్లో భారత రాష్ట్ర సమితి గెలిస్తేనే రాష్ట్ర ప్రభుత్వానికి చెక్ పడుతుందని పేర్కొన్నారు. ప్రచారం చివరి దశలో రోడ్ షోలు నిర్వహించాలని నిర్ణయించారు. పార్టీ అధినేత కేసీఆర్ కూడా ప్రచారానికి రావాలని కొందరు నేతలు ప్రతిపాదించినట్లు సమాచారం. అయితే దీనిపై తదుపరి ఆలోచన చేస్తామని అన్నారు. అనేక హామీలు ఇచ్చిన కాంగ్రెస్ వాటిని నెరవేర్చడంలో విఫలం అయ్యిందన్నారు.

# జాతీయ భద్రతలో రాజీపడ్డ కాంగ్రెస్

ముంబై:2008 ముంబై ఉగ్రవాద దాడుల తర్వాత కాంగ్రెస్ పార్టీ తన 'బలహీనత'ను ప్రదర్శించిందని ప్రధాని మోడీ ఆరోపించారు. నవీ ముంబై అంతర్జాతీయ విమానాశ్రయం మొదటి దశను ఈ రోజు ప్రధాని నరేంద్రమోడీ బుధవారం ప్రారంభించారు. ప్రారంభ కార్యక్రమంలో ఆయన కాంగ్రెస్ హయాంలోని యూపీఏ పాలనపై విమర్శలు గుప్పించారు. అప్పటి రాజకీయ నిర్ణయాలు మరో దేశం నుంచి వచ్చిన ఒత్తిడి ద్వారా ప్రభావితమయ్యాయని ఆరోపించారు. ముంబై దేశంలోని అత్యంత శక్తివంతమైన నగరాల్లో ఒకటి అని, అందుకే ఉగ్రవాదులు 26/11 దాడులకు తెగబడ్డారని అన్నారు.

ఇటీవల, కాంగ్రెస్ మాజీ హోం మంత్రి పి. చిదంబరం ముంబై ఉగ్రదాడుల గురించి మాట్లాడుతూ.. ప్రపంచ దేశాల ఒత్తిడి వల్ల తాము పాకిస్తాన్‌పై దాడి చేయలేదని చెప్పారు. ముంబై దాడుల తర్వాత మన భద్రతా దళాలు పాకిస్తాన్‌పై దాడి చేయడానికి సిద్ధమయ్యాయయని, కానీ వేరే దేశం ఒత్తిడి కారణంగా అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం భద్రతా బలగాలను ఆపిందని చిదంబరం అన్నారు. దీనిపై ప్రధాని మోడీ మాట్లాడుతూ.. ఏ దేశం ఒత్తిడి తెచ్చిందో వెల్లడించాలని కాంగ్రెస్‌ను డిమాండ్ చేశారు. ఈ నిర్ణయం కారణంగా భారత్

తీవ్రంగా నష్టపోయిందని ప్రధాని అన్నారు. కాంగ్రెస్ బలహీనత ఉగ్రవాదుల్ని బలపరిచిందని, ప్రాణాలను త్యాగం చేయడం ద్వారా దేశం పదే పదే ఉగ్రవాదానికి మూల్యం చెల్లించాల్సి వచ్చిందని అన్నారు.

ఉగ్రదాడి అనంతరం సైనిక చర్యను అడ్డుకుంటూ ఆనాడు నిర్ణయం తీసుకున్నదెవరో చెప్పాలని కాంగ్రెస్‌ను నిలదీశారు. దేశంలో అత్యంత శక్తివంతమైన నగరాల్లో ముంబై ఒకటి కావడంతోనే ఉగ్రవాదులు దానిపై దాడి చేశారన్నారు. నాటి నిర్ణయం ఎవరు తీసుకున్నారో కాంగ్రెస్ చెప్పాలని, దేశ ప్రజలకు ఈ విషయం తెలియాలని అన్నారు. కాంగ్రెస్ చూపించిన బలహీనతే ఉగ్రవాదులకు బలంగా మారిందన్నారు. జాతీయ భద్రత విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం రాజీపడిందని ఆక్షేపించారు. తమ ప్రభుత్వానికి దేశం, దేశ పౌరుల భద్రతే అత్యంత ముఖ్యమని ప్రధానమంత్రి స్పష్టం చేశారు. పహల్గాం ఉగ్రదాడికి ప్రతిగా ఆపరేషన్ సిందూర్ పేరుతో మిలటరీ యాక్షన్ చేపట్టామని గుర్తు చేశారు. ఉగ్రవాదంపై తమ ప్రభుత్వం నిర్ణయాత్మక చర్యలు తీసుకుంటుందనడానికి ఇదే ఉదాహరణ అని చెప్పారు.మన దేశ భద్రత, పౌరుల భద్రత కన్నా మరేది ముఖ్యం కాదని మోడీ అన్నారు. పహల్గామ్ దాడి తర్వాత ఆపరేషన్ సిందూర్ ప్రస్తావిస్తూ, నేటి భారతదేశం తన శత్రువులను వారి ఇళ్లలోకే వెళ్లి హతమారుస్తోదని ప్రధాని అన్నారు. నవీ ముంబై ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్ట్ 'వికసిత్ భారత్'ను ప్రతిబింబించే ప్రాజెక్ట్ అని ప్రధాని అన్నారు. కొత్త విమానాశ్రయం ద్వారా మహారాష్ట్రలోని రైతుల ఉత్పత్తులు మిడిల్ ఈస్ట్, యూరప్ మార్కెట్లతో అనుసంధానించబడుతాయని చెప్పారు.

# కాంగ్రెస్‌లో సమిసిన పంచాయితీ

హైదరాబాద్: తెలంగాణ కాంగ్రెస్‌లో ఇటీవల ఏర్పడిన అంతర్గత విభేదాలు సర్దుబాటు అయ్యాయి. తెలంగాణ మంత్రులు పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్ మధ్య చెలరేగిన వివాదానికి తెరపడింది. టీపీసీసీ మాజీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ చొరవ తీసుకుని ఇరు నేతలకు సర్దిచెప్పడం తో సమస్య పరిష్కారమైంది. మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కు మంత్రి పొన్నం ప్రభాకర్ భేషరతుగా క్షమాపణ తెలిపారు. మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కు వ్యక్తిగతంగా క్షమాపణలు చెబుతున్నట్లు మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. తెలంగాణ పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ నివాసంలో ఈ మంత్రులిద్దరూ భేటీ అయ్యారు.

టీపీసీసీ చీఫ్ మహేష్ గౌడ్ నివాసంలో ఇరువురు మంత్రుల మధ్య సయోధ్య కుదిరింది. బుధవారం ఉదయం పీసీసీ చీఫ్ నివాసంలో బ్రేక్‌ఫాస్ట్ మీటింగ్‌లో అడ్లూరికి పొన్నం క్షమాపణలు చెప్పారు. దీంతో ఇరువురి మధ్య వివాదం ముగిసింది. దీనిపై పీసీసీ చీఫ్ మాట్లాడుతూ.. మంత్రి పొన్నం ప్రభాకర్ చేశారన్న వ్యాఖ్యల పట్ల మరో మంత్రి లక్ష్మణ్ నొచ్చుకోవడంతో యావత్ సమాజం కొంత బాధపడిందన్నారు. మంత్రుల మధ్య జరిగిన సంఘటన కుటుంబ సమస్యగా వెల్లడించారు. జరిగిన సంఘటన పట్ల చింతిస్తూ మంత్రి పొన్నం ప్రభాకర్ క్షమాపణలు చెప్పారన్నారు. మంత్రులు పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్ కష్టపడి పైకొచ్చిన నేతలని తెలిపారు. ఈ సమస్య ఇంతటితో సమసిపోవాలని యావత్ మాదిగ సామాజిక వర్గానికి పీసీసీ చీఫ్ విజ్ఞప్తి చేశారు. ఎక్కడ మాట్లాడినా కూడా బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సహచర మంత్రివర్గానికి కూడా విజ్ఞప్తి చేశారు. కాంగ్రెస్ పార్టీ అన్ని వర్గాల పార్టీ అని స్పష్టం చేశారు. రాహుల్ గాంధీ ఆశయాన్ని ఆకాంక్షలను కాంగ్రెస్ పార్టీ ముందుకు తీసుకెళ్తుందన్నారు. సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సహాయంతో కుల సర్వే పారదర్శకంగా నిర్వహించామన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ మూడు చట్టాలు తీసుకొచ్చామని పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు. పొన్నం క్షమాపణ కోరడంతో ఈ సమస్య ఇంతటితో సమసిపోయిందని మంత్రి అడ్లూరి లక్ష్మణ్ తెలిపారు. పొన్నం ప్రభాకర్‌ను గౌరవిస్తా.. కానీ ఆయన వాఖ్యల పట్ల మాదిగ జాతి బాధపడింద న్నారు. అట్టడుగు సామాజిక వర్గాలకు కాంగ్రెస్ అండగా ఉంటుందని తెలిపారు.

## తుమ్మిడిహెట్టి వద్ద బ్యారేజీ కట్టితీరుతాం: మంత్రి ఉత్తమ్

**హైదరాబాద్ ప్రతినిధి, ఉదయం న్యూస్**



తుమ్మిడిహెట్టి వద్ద బ్యారేజీ కట్టితీరుతాం మంత్రి ఉత్తమ్ తెలంగాణ ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టులో భాగంగా తుమ్మిడ హెట్టి వద్ద బ్యారేజీని కట్టి తీరుతామని మంత్రి ఉత్తమ్ తేల్చి చెప్పారు.రెండు అలైన్‌మెంట్లను పరిశీలిస్తున్నామని, ఈనెల 22 నాటికి ఒక దానిని ఖరారు చేస్తామన్నారు. మొదటి అలైన్‌మెంట్‌లో తుమ్మిడిహెట్టి–మైలారం 71.5 కి.మీ గ్రావిటీ కెనాల్, 14కి.మీ టన్నెల్ ద్వారా సుందిళ్లకు నీటి తరలింపు, రెండో దానిలో పంపింగ్ స్టేషన్‌తో ఎల్లంపల్లికి నేరుగా నీటిని తరలించే ప్లాన్ ఉందని తెలిపారు.

## జిల్లాలో స్వేచ్ఛగా నిష్పాక్షికంగాఎన్నికల ప్రవర్తనా నియమావళికి భంగం కలగకుండా

ఎంపిటిసి, జడ్పిటిసి మరియు సర్పంచ్ ఎన్నికలను విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ కె. హైమావతి సూచించారు

**సిద్దిపేట ప్రతినిధి, ఉదయం న్యూస్**




బుధవారం జిల్లా కలెక్టర్ కె. హైమావతి, సీపీ విజయ్ కుమార్ లు ఎసిఎల్బి, ఎసి రెవెన్యూ లతో కలిసి ఐడి ఓసి సమావేశ మందిరంలో వనరబుల్, క్రిటికల్ పోలింగ్ కేంద్రాల ఏర్పాటు, సిబ్బంది విధులు తదితర అంశాలపై సంబంధిత అధికారులకు దిశానిర్దేశం చేశారు.
ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. జిల్లాలో స్వేచ్ఛగా, నిష్పాక్షికంగా ఎంపిటిసి, జడ్పిటిసి మరియు సర్పంచ్ ఎన్నికలు జరిగేలా పకడ్బంది చర్యలు తీసుకోవాలని. జిల్లాలో వనరబుల్, క్రిటికల్ పోలింగ్ కేంద్రాలను గుర్తించాలని, సెక్టోరల్ అధికారులు పోలింగ్ కేంద్రాలను క్షేత్రస్థాయిలో తనిఖీ చేసి, ఇబ్బందులను గుర్తించి వాటిని నిర్దేశించిన ఫార్మెట్ లలో నివేదికలను సిద్ధం చేయాలని ఆదేశించారు. ఇప్పటికే జిల్లాలో ఎన్నికల ప్రవర్తనా నియమావళికి అనుగుణంగా టిమ్ లను ఏర్పాటు చేయడం జరిగిదని, వారు క్షేత్ర స్థాయిలో విధులు నిర్వహిస్తున్నారని తెలిపారు.
గతంలో జరిగిన సంఘటనలను దృష్టిలో పెట్టుకుని, క్షేత్ర స్థాయిలో పరిస్థితులను ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ ఎక్కడ లా అండ్ ఆర్డర్ సమస్యలు తలెత్తకుండా ఎస్ఎచ్ఓ, తహసీల్దార్, ఎంపీడీఓ, గ్రామ స్థాయి అధికారులు మరియు స్థానిక ప్రజాప్రతినిధులతో మండల, గ్రామ స్థాయిలో సమావేశాలు ఏర్పాటు చేసి పకడ్బంది నివేదికలు సిద్ధం చేయాలని, మరియు అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. క్రిటికల్, సెన్సిటివ్ మరియు హైపర్ సెన్సిటివ్, పోలింగ్ కేంద్రాల్లో సిబ్బంది కొరత లేకుండా ముందుగానే సమీక్షించుకోవాలని, పోలింగ్ రోజు పోలింగ్ సామాగ్రి తరలింపు మరియు పోలింగ్ కేంద్రాల్లో వెబ్ క్యాస్టింగ్, మైక్రో అబ్జర్వర్లు, డిస్ట్రిబ్యూషన్ రిసెప్షన్ సెంటర్లను ఏర్పాటు చేయడంతో పాటు, స్ట్రాంగ్ రూమ్ లను సిద్ధం చేసుకోవాలని ఆదేశించారు.
ఈ సమావేశంలో ఎసిఎల్బి గరిమా అగ్రవాల్, ఎసి రెవెన్యూ అబ్దుల్ హమీద్, ఏసీపీలు, ఆర్డీఓలు, సీఈఓ, డిఆర్డిఓ, డీపీఓ మరియు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## జీఎస్టీ పై వివిధ రకాల పోటీల నిర్వహణ

**ఉదయం న్యూస్ రాజు శ్రీశైలం ప్రాజెక్ట్**




సుండిపెంట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో "సూపర్ జిఎస్టీ సూపర్ సేవింగ్స్" పై కళాశాల విద్యార్థినీ విద్యార్థులకు వ్యాసరచన, వకృత్వ మరియు పోస్టర్ పెయింటింగ్ పోటీలను నిర్వహించి వీరిలో మొదటి, రెండవ మరియు మూడవ స్థానాలు సాధించిన విద్యార్థిని విద్యార్థులకు కళాశాల ఇన్చార్జ్ ప్రిన్సిపల్ డాక్టర్ ఎం. పద్మ గారి చేతులు మీదుగా బహుమతులను ప్రధానం చేయడం జరిగింది. ఈ పోటీల్లో పాల్గొన్న విద్యార్థినీ, విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్. మహేశ్వర్ రెడ్డి, డాక్టర్ కే. రాజన్న, శ్రీమతి టీ. ఇందిరా ప్రియదర్శిని, శ్రీ ఎస్. పూర్ణేశ్వర్ రెడ్డి, డాక్టర్ ఎస్. శివ నాగిరెడ్డి, కుమారి షాహిదా, డాక్టర్ వై. కిరణ్ కుమార్, శ్రీమతి మీనాక్షి మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

## బుధవారం బోధన కు ప్రాధాన్యత ఇవ్వాలి:

జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

**కరీంనగర్ ప్రతినిధి, ఉదయం న్యూస్**



ప్రభుత్వ పాఠశాలల్లో బుధవారం బోధన కార్యక్రమానికి ప్రాధాన్యత ఇస్తూ విద్యార్థులకు కఠినమైన అంశాలు, పాఠాలు నేర్పించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. కరీంనగర్ రూరల్ మండలం నగునూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను కలెక్టర్ బుధవారం సందర్శించారు. జడ్పీహెచ్ఎస్ లో, బుధవారం బోధన లో భాగంగా పదవ తరగతి విద్యార్థులు నేర్చుకుంటున్న అంశాలను పరిశీలించారు. ఆంగ్ల పాఠం నేర్చుకుంటుండగా ప్రతి విద్యార్థితో ఆంగ్ల పాఠాన్ని చదివించారు. పాఠాలు చదవడంలో మెళకువలు నేర్పారు. అన్ని పాఠశాలల్లోని అన్ని తరగతుల్లో బుధవారం బోధన పకడ్బందీగా అమలు చేయాలని విద్యాధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థులు కఠినమైన సబ్జెక్టులను నేర్చుకునే అవకాశం ఉంటుందని అన్నారు. ముఖ్యంగా ఇంగ్లీష్ సమర్థవంతంగా నేర్చుకోవడానికి చక్కటి వేదిక అని తెలిపారు. విద్యార్థులు కష్టతరమైన పాఠం పట్ల బుధవారం బోధనలో దృష్టి పెట్టాలని, శ్రద్ధ, అంకితభావంతో నేర్చుకోవాలని సూచించారు. అనంతరం పాఠశాలల్లోని తరగతి గదులు, వంటగది, విటమిన్ గార్డెన్ పరిశీలించారు. ప్రాథమిక పాఠశాలలో మధ్యాహ్న భోజనం నాణ్యతను పరిశీలించారు. భోజనం చేస్తున్న చిన్నారులతో మాట్లాడి భోజనం ఎలా ఉందని అడిగి తెలుసుకున్నారు. అంగన్వాడీ కేంద్రం సందర్శన: నగునూరు అంగన్వాడి కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సందర్శించారు. అంగన్వాడీలో భోజనం చేస్తున్న చిన్నారులతో ముచ్చటించారు. పిల్లల హాజరు, నమోదు, గర్భిణీ, బాలింతల సంఖ్య వంటి వివరాలు అంగన్వాడి టీచర్ ను అడిగి తెలుసుకున్నారు. చిన్నారులకు వడ్డించిన భోజనాన్ని పరిశీలించారు. అంగన్వాడి పిల్లల హాజరు పెంచాలని ఆదేశించారు.
పల్లె దవాఖాన సందర్శన:నగునూర్ పల్లె దవాఖాన,ను జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సందర్శించారు. ఆయుష్మాన్ భారత్ రిజిస్ట్రేషన్లు, వైద్య పరీక్షల రిజిస్టర్ ను పరిశీలించారు. ఆరోగ్య మహిళ ఉచిత వైద్య సేవల పట్ల గ్రామస్తులందరికీ అవగాహన కల్పించి, నూరు శాతం మందికి ఆరోగ్య మహిళ పరీక్షలు చేయించాలని వైద్య సిబ్బందిని ఆదేశించారు. కలెక్టర్ వెంట జిల్లా వైద్యాధికారి వెంకటరమణ, ప్రోగ్రాం ఆఫీసర్ సనా, తహసిల్దార్ రాజేష్, ఎంఈఓ రవీందర్ ఉన్నారు.

# విలువలతో కూడిన విద్య విద్యార్థులకు అవసరం.

**విద్యకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పెద్ద పీఠ**

**కేంద్రీయ విద్యాలయంలో సీటు వచ్చిందంటే అదృష్టవంతులు.**

**నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి.**

**నంద్యాల ప్రతినిధి ఉదయం న్యూస్**



నేటి తరం విద్యార్థులకు భారతీయ సంస్కృతీ, సంప్రదాయ విలువలతో కూడిన విద్య ఎంతో అవసరం అని, కేంద్రీయ విద్యాలయంలో చదువుకునేందుకు సీటు వచ్చిందంటే వారి పిల్లలు అదృష్ట వంతులని, కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వం విద్యకు మొదటి ప్రాధాన్యత ఇస్తూ అవసరమైన నిధులు కూడా అందిస్తుందని నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి అన్నారు. బుధవారం నంద్యాల జిల్లా డోన్ పట్టణంలో నూతన కేంద్రీయ విద్యాలయ తరగతులను ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి ప్రారంభించారు.ఈ సందర్భంగా విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులను ఉద్దేశించి ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి మాట్లాడుతూ రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ విద్యపట్ల ప్రత్యేక దృష్టి పెట్టి ముందుకు తీసుకెళు తున్నారని, కేంద్ర ప్రభుత్వం ద్వారా విద్యకు అధిక నిధులు రాబట్టేందుకు కృషి చేస్తున్నారని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి వివరించారు. ఎక్కడ సమస్య ఉన్నా అక్కడికి ప్రిన్సిపాల్ ను బదిలీ చేసి ఆ మంచి కార్యక్రమం పూర్తి చేసేలా ప్రభుత్వం బాధ్యత అప్పగిస్తుందని, మూడు సమస్యలు తొలగించి నాల్గవ బాధ్యత డోన్ కేంద్రీయ విద్యాలయం అప్పగించడంతో ఎన్నో సమస్యలు ఉన్నా తక్కువ సమయంలో వాటిని పూర్తి చేసి నేడు డోన్ పట్టణంలో కేంద్రీయ విద్యాలయం తరగతులు ప్రారంభం కావడానికి శ్రమించిన ప్రిన్సిపాల్ ఎం. మాలిక్ ను ప్రత్యేకంగా అభినందిస్తున్నానని ఎంపీ డాక్టర్ బైరెడ్డి అనడంతో హార్షధ్వనాలు మొగాయి.
ఎవరో తెచ్చింది కాదని, కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు ఎక్కువగా ఉన్న చోట, ప్రతి జిల్లా కేంద్రంలో కేంద్ర ప్రభుత్వం కేంద్రీయ విద్యాలయం ఏర్పాటు చేస్తుందని, అందులో భాగంగానే నంద్యాలలో ఏర్పాటు చేయాల్సిన ఈ విద్యాలయం డోన్ లో ఏర్పాటు చేయడం జరిగిందని, జిల్లా కేంద్రం నంద్యాలలో కూడా కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు అధికంగా ఉండడంతో మరో కేంద్రీయ విద్యాలయం ఏర్పాటు చేయాలని తాను కేంద్ర ప్రభుత్వంను కోరగా మంజూరుకు అంగీకారం తెలిపినట్లు ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి తెలిపారు.
కేంద్రీయ విద్యాలయంలో చదువుకునేందుకు చాలా పోటీ ఉందని, ఇక్కడ సీటు వచ్చిందంటే మీ పిల్లలు ఎంతో అదృష్టవంతులని, వారు ఇక సెటిల్ అయినట్లేనని, తల్లిదండ్రులు నిచ్చింతగా ఉండొచ్చాన్నారు. దేశ వ్యాప్తంగా ఒకే సిలబస్ తో ఇక్కడ విద్య అందుతుందని, కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు బదిలీ అయ్యేప్పుడు విద్యార్థుల చదువులకు ఎలాంటి ఆటంకం కలుగకుండా ఒకే సిలబస్ తో కేంద్రీయ విద్యాలయంలో విద్యాబోధన ఉంటుందనీ, కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల పిల్లలకు మొదటి ప్రాధాన్యత ఇక్కడ ఉంటుందన్నారు. హిందీ చదవడం, వ్రాయడం నేర్చుకున్న విద్యార్థులు దేశంలో ఎక్కడైనా రానించగలరని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి అన్నారు.
తాను పార్లమెంటరీ విద్యా సలహా కమిటీ సభ్యురాలుగా ఉన్నానని, ఈ అవకాశం ఉపయోగించుకొని రాష్ట్రానికి, నంద్యాల జిల్లాకు కేంద్ర ప్రభుత్వం ద్వారా విద్యకు ఎక్కువ నిధులు రాబట్టేందుకు కృషి చేస్తానన్నారు.
డోన్ కేంద్రీయ విద్యాలయంలో చదువుకునే విద్యార్థులు చదువుతో పాటు అన్ని రంగాల్లో రానించాలని, ఏ అవసరం వచ్చిన తనకు ఫోన్ ద్వారా కలిసి సమస్య పరిష్కారించుకోవాలని, విద్యార్థులందరూ ఉన్నత శిఖరాలు అవరోధించాలని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి విద్యార్థులను దీవించారు. ఈ కార్యక్రమంలో డోన్ ఆర్ డి ఓ కె. పి. నరసింహులు, డోన్ అర్బన్ సి ఐ ఇర్ఫాన్, అధ్యాపకులు పాల్గొన్నారు.

# సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ పై జరిగిన దాడి దుర్మార్గమైన చర్య

**పిడుగురాళ్లలో అంబేద్కర్ విగ్రహం వద్ద ప్రజాసంఘాల నిరసన**

**పిడుగురాళ్ల, ఉదయం న్యూస్, అక్టోబర్ 08 :**




పిడుగురాళ్ల పట్టణంలోని పోలీస్ స్టేషన్ వద్ద గల డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద అంబేద్కర్ ప్రచార సేవా సమితి అధ్యక్షుడు అబ్రహాము ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం జరిగింది. ఇటీవల కాలంలో భారతదేశ అత్యున్నత న్యాయస్థానం అయినటువంటి సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ డాక్టర్ బి.ఆర్ గవాయ్ పై ఆగస్టు 6న సుప్రీంకోర్టులో తన విధులు నిర్వహిస్తుండగా సీనియర్ న్యాయవాది రాకేష్ కిషోర్ అనే మతోన్మాది తన కాలీ బూటు గవాయి పై విసిరిచేయడం దుర్మార్గ మైన చర్య అని దాడిని ఖండించారు. ఈ సందర్భంగా బుధవారం పిడుగురాళ్ల పట్టణంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలు వేసి నివాళులర్పించి ప్లేకార్డులతో నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలిపారు.
అంబేద్కర్ ప్రచార సేవా సమితి అధ్యక్షులు దేగల అబ్రహం మాట్లాడుతూ, ఈ దాడి జ్ఞానిపై అజ్ఞాని చేసిన దాడిగా అభివర్ణించారు. దుర్మార్గం మైన చర్య అని, తన కాలి బూటు విసిరి సనాతన ధర్మాని అవమానపరిస్తే ఊరుకోమని, దేశం ఊరుకోదని, దేశ ప్రజలు ఊరుకోరని, మత కల్లోల సృష్టించే విధంగా ప్రజలను రెచ్చగొట్టే విధంగా మాట్లాడిన రాకేష్ కిషోర్ పై కఠినమైన కేసులు నమోదు చేయాలనీ ఆయన డిమాండ్ చేశారు. అలా చేయకపోతే భవిష్యత్తులో 1వ అదనపు మెజిస్ట్రేట్ మొదలుకొని సుప్రీంకోర్టు జడ్జి వరకు మళ్లీ ఇలాంటి దాడి చేసేఅవకాశం ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో భారతీయ బహుజన పార్టీ వ్యవస్థాపకులు సంపద వెంకట్ యాదవ్ మాట్లాడుతూ, ఈ దాడి గవాయ్ పైనే కాదు భారత రాజ్యాంగంపై మతోన్మాదులు చేసిన దాడిని అని మండిపడ్డారు. ఎస్సీ నాయకులు కొమ్ము విజయకుమార్ మాట్లాడుతూ, ఈ దాడి గవాయి పై భారతదేశంలో ప్రతి పౌరుడు పైన ఒక దళితుడు అత్యున్నతమైన న్యాయస్థానికి సుప్రీంకోర్టు జడ్జ్ అవ్వడం ఓర్వలేని లేని మతోన్మాదులు చేసిన దాడి
అన్ని మండిపడ్డారు. పల్నాడు జిల్లా ఆర్టిఐ కార్యదర్శి కోడి రెక్క కుమార్ మాట్లాడుతూ, నిందితుడు
రాకేష్ కిషోర్ పై ఎస్సీ ఎస్టి కేసు పెట్టాలని డిమాండ్ చేశారు. మల్లెల రాజేష్, సంద్రపాటీ నాగేశ్వరరావులు మాట్లాడుతూ, రాకేష్ కిషోర్ పై దేశ ద్రోహం కేసు నమోదు చేయాలన్నారు. ఏఐఎం పల్నాడు జిల్లా కార్యదర్శి పాశం శ్యామ్ మాట్లాడుతూ, భారతదేశంలోని 140 కోట్ల జనాభా ఈ యొక్క దాడిని ఖండిస్తున్నాయని, అతనీ కఠినంగా శిక్షించాలని కోరారు.ఈ కార్యక్రమంలో చిలకా పున్నారావు, తాళ్లూరి రమేష్, మంద రవి, దేగల వంశి, మందా రత్నాకర్, కొదమల కిషోర్, ఎస్.కె నాగూర్, ఎస్.కె జమాల్, మీసాల లాజరు, మంద వెంకటేశ్వర్లు, తమ్మిశెట్టి చిన్న తదితరులు పాల్గొన్నారు.

## రైతుల సహకారంతో ప్రశాంతంగ్గా యూరియా పంపిణీ

**ఆత్మకూరు ఉదయం న్యూస్ ప్రతినిధి**




ఈరోజు కొత్తపల్లి మండలంలోని మన గ్రోమోర్ సెంటర్ కి 11.96 మెట్రిక్ టన్నుల యూరియా వచ్చింది.వీటిని కొత్తపల్లి మండలంలోని రైతులకు ఆధార్,పొలం పాసుబుక్ తో పాటు రైతులతో ఈపాస్ మిషన్ నందు వేలిముద్ర వేపించుకొని యూరియాను రైతులకు ఇవ్వడం జరిగింది. మండల టీం పరివేక్షణలో రైతులకు యూరియా పంపిణీ చేయడం జరిగింది. రైతుల సహకారంతో యూరియాను ప్రశాంతంగా పంపిణీ చేసినట్లు మండల వ్యవసాయ అధికారి తెలియజేశారు.

## బంగారాన్ని బాధితురాలికి అందించిన సీఐ చరణ్

సీఐ చరణ్ కు కృతజ్ఞతలు తెలిపిన బాధితురాలు

**నరసరావుపేట, ఉదయం న్యూస్, అక్టోబర్ 08 :**




పల్నాడు జిల్లా నరసరావుపేట వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో బంగారపు చైన్ పోయిందని ఒక బాధితురాలు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఆమె ఫిర్యాదు మేరకు, సీఐ ఎం.వి. చరణ్ తక్షణమే స్పందించి క్రైమ్ విభాగానికి ఆదేశాలు జారీ చేశారు.
క్రైమ్ డిపార్ట్మెంట్ సమర్థంగా విచారణ జరిపి, బంగారపు చైన్‌ను తిరిగి స్వాధీనం చేసుకున్నారు. అనంతరం ఆ చైన్‌ను ఆ బాధితురాలికి కి అప్పగించారు. ఈ సందర్భంగా సీఐ ఎం.వి. చరణ్ మాట్లాడుతూ, ప్రజలు ఏదైనా వస్తువు పోయిన వెంటనే పోలీసులను సంప్రదించాలని, పోలీసులు ఎల్లప్పుడూ ప్రజల భద్రత కోసం సిద్ధంగా ఉంటారని తెలిపారు. ఈ సందర్భంగా వన్ టౌన్ సీఐ ఎంవి చరణ్ ను నరసరావుపేట పట్టణానికి చెందిన పలువురు అభినందించారు.

## స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీని బొంద పెట్టడం ఖాయం మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి.

**ఉదయం న్యూస్ వనపర్తి.**



ఎన్నికల నగారా మోగించిన నిరంజనుడు.బాకీ కార్డుల పంపిణీకి ప్రజల అనూహ్య స్పందన.స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీనీ బొందపెట్టడం ఖాయం.వెల్లువలా తరలివచ్చిన బి.ఆర్.ఎస్ శ్రేణులు.మాజీ మంత్రి సింగిరెడ్డి.నిరంజన్ రెడ్డి ఎన్నికల నగారా మోగించి పాటగడ్డ(20వ వార్డ్)నందు అలవికాని, ఆచరణ సాధ్యం కాని,అమలు కానీ హామీలు ఇచ్చి బకాయిపడ్డ రూపాయలు ఎన్నో బాకీ కార్డు ద్వారా ఇంటింటికి పంపిణీ చేశారు. బాకీ కార్డులు అందుకున్న మహిళలు, నిరుద్యోగులు,వృద్ధులు అనూహ్యంగా స్పందిస్తూ స్వయంగా కాంగ్రెస్ పార్టీ చేసిన మోసాలు వివరిస్తూ వారికి బుద్ధి చెబుతామని కె.సి.ఆర్ కి అండగా నిలుస్తామని అన్నారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ ,మహాలక్ష్మి ద్వారా మహిళకు 50000,రైతు భరోసా ద్వారా 76000,నిరుద్యోగులకు 2లక్షల ఉద్యోగాలు,విద్యార్థులకు విద్యా బరోసా,విద్యార్థినులకు స్కూటీలు,వృద్ధుల ఫించన్ల ద్వారా 44000,వికలాంగుల ఫించన్ల ద్వారా 44000,కళ్యాణ లక్ష్మీ ద్వారా తులం బంగారం,రైతు కూలీలకు రైతు భరోసా వంటి పథకాలకు కాంగ్రెస్ పార్టీ బకాయి పడ్డదని ప్రజలకు వివరిస్తూ ఎన్నికల్లో వచ్చే కాంగ్రెస్ పార్టీ నాయకులను నిలదీయాలని పిలుపునిచ్చారు. దేశచరిత్రలో ఇంతగా ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయకుండా మోసం చేసిన పార్టీ కాంగ్రెస్ అని దుయ్యబట్టారు. ప్రజలు స్థానిక సంస్థల ఎన్నికల్లో తమ నిరసన వ్యక్తం చేయడానికి సిద్ధంగా ఉన్నారని ధీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమములో బి.ఆర్.ఎస్ నాయకులు,ప్రజాప్రతినిధులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## కారంపూడిలో అక్రమ రేషన్ బియ్యం పట్టివేత

**కారంపూడి, ఉదయం న్యూస్, అక్టోబర్ 08 :**




కారంపూడి లో అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యాన్ని మంగళవారం రాత్రి పట్టుకున్నట్లుగా కారంపూడి ఎస్ ఐ వాసు తెలిపారు. 90 బస్తాలను లను స్వాధీనం చేసుకున్నట్లుగా ఆయన తెలిపారు. అవి ఒక్కొక్కటి 40 కేజీలు ఉంటాయని ఆయన తెలిపారు. దీనికి సంబంధించి సంబంధిత శాఖ అధికారులకు సమాచారం ఇచ్చినట్లుగా, కేసు నమోదు చేసినట్లుగా ఎస్ఐ వాసు తెలిపారు.

# చిన్న కేశం పల్లె తిరువెంగళపురం వెటర్నరీ డాక్టర్లను సస్పెండ్ చేయాలి. డివైఎఫ్ఐ దళిత ప్రజా సంఘాలు డిమాండ్

**ప్రతి గ్రామంలో వందల సంఖ్యలో గొర్రెలు మేకలు, బర్రెలు చనిపోయినందుకు గాను ఈ డాక్టర్ల ద్వారా వారికి నష్టపరిహారం ఇప్పించాలి..**

**చెన్నకేశంపల్లె వెటర్నరీ హాస్పిటల్ నందు ధర్నా**

**డాక్టర్లపై మరియు సిబ్బందిపై చర్యలు తీసుకోకపోతే ఆందోళన చేపడతాం**

**డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ముడియం చిన్ని..**

బద్వేలు ఉదయం ప్రతినిధి




బద్వేల్ మండలం లోని చెన్నకేశన్ పల్లె తిరువెంగళపురం వెటర్నరీ డాక్టర్లు అయినా లక్ష్మీనరసయ్య, పవన్ కుమార్ లు గత నాలుగు నెలల నుండి ఉదయం పూట ఆసుపత్రికి వచ్చి మధ్యాహ్నానికి మూసివేసి వెళ్తున్న డాక్టర్లు సిబ్బందిని తక్షణమే వారిని సస్పెండ్ చేయాలని డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ముడియం చిన్ని మాల మహాసేన రాష్ట్ర కార్యదర్శి మీసాల రవి దళిత నాయకుడు నాగిపోగు నారాయణ లు డిమాండ్ చేశారు.

బుధవారం మధ్యాహ్నం సమయంలో చెన్నకేశం పల్లె వెటర్నరీ హాస్పిటల్ నందు డివైఎఫ్ఐ మరియు దళిత ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఈరోజు అక్కడ ధర్నా నిర్వహించడం జరిగింది

ఈ సందర్భంగా డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ముడియం చిన్ని, మాల మహాసేన రాష్ట్ర కార్యదర్శి మీసాల రవి దళిత నాయకుడు నాగిపోగు నారాయణ లు మాట్లాడుతూ...... ఈ డాక్టర్స్ గతంలో పనిచేసిన వెటర్నరీ హాస్పిటల్ కు సకాలంలో హాజరు కాకుండా ఉదయం మాత్రమే హాజరవుతున్నారు మధ్యాహ్నం నుండి ఆసుపత్రి మూసి వేస్తారు ఉదయం రావడం హాజరు వేసుకోవడం వెళ్లిపోవడం జరుగుతున్నది గ్రామంలో ఆరోగ్య వైద్యం చేయడం కానీ హాస్పిటల్ నందు పశువులకు వైద్యం అందుచుట అరుదుగా ఉంటుంది ప్రజలు అడిగితే నాకు రాజకీయ అండదండలు అధికారుల అండదండలు వారి సహకారాలు మాకు పుష్కలంగా ఉన్నాయి ఎవరు నన్ను ప్రశ్నించలేరు అని చెప్పుకుంటూ ఉంటారు ప్రస్తుతం చెన్నకేశవ పల్లెలో మరియు త్రివేంగలాపురంలో ఇద్దరు డాక్టర్లు అయినా లక్ష్మీనరసయ్య పవన్ కుమార్లు ఉదయం రావడం హాజరు మాస్టర్ నమోదు చేసుకోవడం వెళ్లిపోవడం జరుగుతుంది మధ్యాహ్నం 12 గంటలకు ఆసుపత్రి మూసి వేయడం జరుగుతుంది అన్నారు పశువులకు వైద్యం అందక చాలావరకు ఇటీవల గ్రామాలలో వందల సంఖ్యలో గొర్రెలు, మేకలు బర్రెలు చనిపోవడం జరిగింది అక్కడక్కడ గ్రామాలలో చనిపోవడం జరిగింది ఆ గ్రామస్తులు తగు చర్యలు నిమిత్తం రాతపూర్వకంగా ఇవ్వడం జరిగినది అని వారన్నారు చెన్నకేశం పల్లెలో వైద్యం నిమిత్తం ఒక గంట కూడా ఉండదు పశువులు మేకలు, గొర్రెలు హాస్పిటల్కు వ్యాధి నివారణ నిమిత్తం తీసుకువెళ్తే హాస్పిటల్ మూసివేసి ఉంటుంది టీకాలు మందులు లేవని నిర్లక్ష్యంగా సమాధానం చెబుతున్నారు . రైతులు పశువులకు వైద్యం అందక బద్వేల్ పట్టణముకు వెళ్లి టీకాలు మందులు తీసుకొని వైద్యం నిమిత్తం వారే చేసుకోవడం జరుగుతుందన్నారు సదర్ డాక్టర్ బద్వేల్ లోని తన సొంత హాస్పిటల్ సుమిత్రానగర్ సీఎస్ఐ చర్చికి ఎదురుగా ఉంటూ విధులకు హాజరు కాకుండా వ్యాపారం చేసుకుంటూ ఉంటాడు మూగజీవాలు చనిపోవుటకు కారకుడు అయినాడు గ్రామాలలో సంబంధిత అధికారులు పర్యటించి ప్రజల నుండి సమాచారం తీసుకుంటే వారి ఆగడాలు బహిర్గతం అవుతాయి అన్నారు వారు పశువుల డాక్టర్లని గ్రామాలలో ఎవరికి తెలియదు . ఇది వాస్తవం అన్నారు డ్యూటీకి సక్రమంగా రాకుండా ప్రభుత్వం నుండి వేలకు వేల రూపాయలు జీతాలు తీసుకుంటున్నటువంటి ఈ డాక్టర్లను వెంటనే సస్పెండ్ చేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు అలాగే జీవో నెంబర్ 610 ప్రకారం స్థానికులకు పోస్టింగ్స్ ఇవ్వకూడదని ఉంది కానీ ఈ డాక్టర్లు ఇద్దరూ అధికారాన్ని అడ్డబెట్టుకొని జిల్లా అధికారులకు వేలకు వేల రూపాయల ముడుపులు చెల్లిస్తూ అక్రమ బదిలీలలో ఇక్కడ రావడం జరిగిందన్నారు వీళ్ళిద్దరూ గతంలో పనిచేసిన చోట కూడా ఇలాగే డ్యూటీకి వెళ్తున్నారని వారి పైన ఎందుకు అధికారులు చర్యలు తీసుకోకపోవడం వెనక ఆంతర్యం ఏమిటన్నారు కాబట్టి ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి చనిపోయినటువంటి మూగజీవాలకు వారి ద్వారా నష్టపరిహారం చెల్లించాలని అలాగే డాక్టర్లతో పాటు వారి సిబ్బందిని కూడా సస్పెండ్ చేయాలని లేని పక్షంలో జిల్లా వ్యాప్తంగా ఆందోళన పోరాటాలు చేపడుతామని వారు హెచ్చరించారు ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ బద్వేల్ పట్టణ కార్యదర్శి ఎస్కే ఆదిల్ పట్టణ నాయకులు సురేష్ ఎస్కే ఖలీల్ భాష,రాజు, పృథ్వి, సింహాద్రి, కార్తీక్, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.



## డ్రైవర్లు పెద్ద ఎత్తున నిరసన

ఉదయం న్యూస్

కడప జిల్లా దువ్వూరు వద్ద నిన్న ఆర్టీసీ హైర్ బస్సు డ్రైవర్ పై జరిగిన దాడికి నిరసనగా వాళ్లకు డాక్టర్ ఆర్టీసీ డిపోలో బుధవారం హైర్ బస్సు డ్రైవర్లు విధులను బహిష్కరించి పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించారు. %CITU% కార్యదర్శి తాళ్ల శ్రీనివాసులు ఆధ్వర్యంలో డ్రైవర్లు పెద్ద ఎత్తున నిరసన నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు నాయకులు శ్రీనివాసులు మాట్లాడుతూ .. బస్సు డ్రైవర్ పై దాడి చేసిన వ్యక్తులను నాన్ బెయిలబుల్ కేసులను నమోదు చేసి వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు.

# విద్యార్థులు క్రమశిక్షణతో ఉంటూ కష్టపడి చదివి ఉన్నత స్థాయికి ఎదగాలి జిల్లా ఎస్ p రావుల గిరిధర్ ఐపీఎస్.

ఉదయం న్యూస్ వనపర్తి




విద్యార్థులు క్రమశిక్షణతో కష్టపడి చదివి జీవితంలో ఉన్నత స్థానంలో నిలవాలి.విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను ఎంచుకోవాలి.విద్యార్థినీలకు పోక్సో చట్టం, గుడ్ టచ్, బాడ్ టచ్ గురించి అవగాహన సైబర్ మోసాలు గురించి విద్యార్థులు తల్లిదండ్రులకు బంధువులకు అవగాహన కల్పించాలి ఎస్పీవిద్యార్థినీ విద్యార్థులకు తరగతి గదిలోనే ఉజ్వలమైన భవిష్యత్తు ఉందని విద్యార్థులు చెడు వ్యసనాలకు దూరంగా ఉంటూ కష్టపడి చదవి, ఉన్నతస్థాయికి ఎదగి తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు, మాతృభూమికి మంచి పేరు తేవాలని జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపిఎస్. అన్నారు.బుధవారం రోజు వనపర్తి జిల్లా కొత్తకోట మండలం పామాపురం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో వనపర్తి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపిఎస్. విద్యార్థినీ విద్యార్థులకు సైబర్ నేరాలు,బాల్యవివాహాలు పొక్సో నేరాల గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించి అవగాహన కల్పించారు.ఈసందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ... సమాజంలో చిన్నారులపై నేరాలను అరికట్టడంలో ప్రతి ఒక్క ఉపాధ్యాయుడు విద్యార్థులకు గుడ్ టచ్ బ్యాడ్ టచ్ గురించి అవగాహన కల్పించాలని అన్నారు. అదేవిధంగా ఉపాధ్యాయులు పిల్లలకి థర్డ్ పేరంట్ గా వ్యవహారించాలని, వారిపై ఎల్లప్పుడూ ఒక దృష్టి పెట్టి తప్పుడు మార్గంలో వెళ్లకుండా చర్య తీసుకోవాలన్నారు.జిల్లాలోని అన్ని కళాశాల, పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులకు ఫోక్సు చట్టాల గురించి గుడ్ టచ్ బాడ్ టచ్ మీద అవగాహన కల్పిస్తున్నామని సూచించారు. పాఠశాలలో ఉపాధ్యాయులతో పాటు, ఇంటిదగ్గర తల్లిదండ్రులు కూడా పిల్లలపై పర్యవేక్షణ ఉంచాలని తెలియజేశారు. సమాజంలో అందరూ కలిసికట్టుగా ఒక అంశాన్ని లేవనెత్తినప్పుడే నేరాలు జరగకుండా నివారించవచ్చని చెప్పారు. ఉపాధ్యాయులు బాధ్యతగా వ్యవహరించి పోక్సో చట్టంపై అందరికీ అవగాహన కల్పించాలని, చక్కటి వనపర్తి నిర్మాణానికి కృషి చేయాలని తెలియజేశారు. చిన్నారులపై జరిగే అఘాయిత్యాలపై ప్రతి ఒక్కరూ గలం విప్పాలని ఎస్పీ చెప్పారు.అదేవిధంగా సైబర్ నేరాల గురించి మాట్లాడుతూ.. ఆన్లైన్ మోసాలు, సైబర్ మోసాలు ఉపాధ్యాయులు విద్యాసంస్థలలో అవగాహన కల్పిస్తూ విద్యార్థులను , వారి కుటుంబ సభ్యులకు అప్రమత్తం చేయాలని సూచించారు. డిజిటల్ అరెస్ట్ పేరుతో ఆన్లైన్ లో వీడియో కాల్స్ చేసి, పోలీసు అధికారులం అంటే నమ్మరాదని ఎస్పీ అన్నారుఈ కార్యక్రమంలో వనపర్తి సీఐ, రాంబాబు, కొత్తకోట ఎస్సై, ఆనంద్, పెబ్బేరు ఎస్సై, యుగంధర్ రెడ్డి, శ్రీరంగాపూర్ ఎస్సై, హిమబిందు, కొత్తకోట వైద్యాధికారి, ఆసియాబేగం అప్పరాల వైద్యాధికారి, శ్రీనివాసులు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు,రవి పాఠశాలఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు క్రమశిక్షణతో ఉంటూ కష్టపడి చదివి ఉన్నత స్థాయికి ఎదగాలి జిల్లా ఎస్ p రావుల గిరిధర్ ఐపీఎస్.






ఉదయం న్యూస్ వనపర్తి

విద్యార్థులు క్రమశిక్షణతో కష్టపడి చదివి జీవితంలో ఉన్నత స్థానంలో నిలవాలి.విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను ఎంచుకోవాలి.విద్యార్థినీలకు పోక్సో చట్టం, గుడ్ టచ్, బాడ్ టచ్ గురించి అవగాహన సైబర్ మోసాలు గురించి విద్యార్థులు తల్లిదండ్రులకు బంధువులకు అవగాహన కల్పించాలి ఎస్పీవిద్యార్థినీ విద్యార్థులకు తరగతి గదిలోనే ఉజ్వలమైన భవిష్యత్తు ఉందని విద్యార్థులు చెడు వ్యసనాలకు దూరంగా ఉంటూ కష్టపడి చదవి, ఉన్నతస్థాయికి ఎదగి తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు, మాతృభూమికి మంచి పేరు తేవాలని జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపిఎస్. అన్నారు.బుధవారం రోజు వనపర్తి జిల్లా కొత్తకోట మండలం పామాపురం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో వనపర్తి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపిఎస్. విద్యార్థినీ విద్యార్థులకు సైబర్ నేరాలు,బాల్యవివాహాలు పొక్సో నేరాల గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించి అవగాహన కల్పించారు.ఈసందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ... సమాజంలో చిన్నారులపై నేరాలను అరికట్టడంలో ప్రతి ఒక్క ఉపాధ్యాయుడు విద్యార్థులకు గుడ్ టచ్ బ్యాడ్ టచ్ గురించి అవగాహన కల్పించాలని అన్నారు. అదేవిధంగా ఉపాధ్యాయులు పిల్లలకి థర్డ్ పేరంట్ గా వ్యవహారించాలని, వారిపై ఎల్లప్పుడూ ఒక దృష్టి పెట్టి తప్పుడు మార్గంలో వెళ్లకుండా చర్య తీసుకోవాలన్నారు.జిల్లాలోని అన్ని కళాశాల, పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులకు ఫోక్సు చట్టాల గురించి గుడ్ టచ్ బాడ్ టచ్ మీద అవగాహన కల్పిస్తున్నామని సూచించారు. పాఠశాలలో ఉపాధ్యాయులతో పాటు, ఇంటిదగ్గర తల్లిదండ్రులు కూడా పిల్లలపై పర్యవేక్షణ ఉంచాలని తెలియజేశారు. సమాజంలో అందరూ కలిసికట్టుగా ఒక అంశాన్ని లేవనెత్తినప్పుడే నేరాలు జరగకుండా నివారించవచ్చని చెప్పారు. ఉపాధ్యాయులు బాధ్యతగా వ్యవహరించి పోక్సో చట్టంపై అందరికీ అవగాహన కల్పించాలని, చక్కటి వనపర్తి నిర్మాణానికి కృషి చేయాలని తెలియజేశారు. చిన్నారులపై జరిగే అఘాయిత్యాలపై ప్రతి ఒక్కరూ గలం విప్పాలని ఎస్పీ చెప్పారు.అదేవిధంగా సైబర్ నేరాల గురించి మాట్లాడుతూ.. ఆన్లైన్ మోసాలు, సైబర్ మోసాలు ఉపాధ్యాయులు విద్యాసంస్థలలో అవగాహన కల్పిస్తూ విద్యార్థులను , వారి కుటుంబ సభ్యులకు అప్రమత్తం చేయాలని సూచించారు. డిజిటల్ అరెస్ట్ పేరుతో ఆన్లైన్ లో వీడియో కాల్స్ చేసి, పోలీసు అధికారులం అంటే నమ్మరాదని ఎస్పీ అన్నారుఈ కార్యక్రమంలో వనపర్తి సీఐ, రాంబాబు, కొత్తకోట ఎస్సై, ఆనంద్, పెబ్బేరు ఎస్సై, యుగంధర్ రెడ్డి, శ్రీరంగాపూర్ ఎస్సై, హిమబిందు, కొత్తకోట వైద్యాధికారి, ఆసియాబేగం అప్పరాల వైద్యాధికారి, శ్రీనివాసులు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు,రవి పాఠశాలఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# మిట్టకందాల జిల్లా పరిషత్ హైస్కూల్ మధ్యాహ్న భోజనం పథకాన్ని ఆకస్మిక తనిఖీ

ఆత్మకూరు ఉదయం న్యూస్ ప్రతినిధి



మిట్టకందాల జిల్లా పరిషత్ హైస్కూల్ మధ్యాహ్న భోజనం పథకాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ మెంబర్ లింగాల.నాగరాజుపాములపాడు మండలంలోని, మిట్టకందాల గ్రామ ప్రభుత్వ జిల్లా పరిషత్ హైస్కూల్ ను ఆకస్మిక తనిఖీ చేసి మధ్యాహ్న జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ నెంబర్ లింగాల.నాగరాజు మధ్యాహ్న భోజనం పథకాన్ని పరిశీలించి స్టోర్ అన్నము, నీళ్ల సాంబారు పిల్లలకు పెట్టడం ఏంది అని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా డీవీఎంసీ మెంబర్ లింగాల. నాగరాజు మాట్లాడుతూ స్కూల్ నందు 1వ తరగతి నుండి పదవ తరగతి వరకు మొత్తం 280 మంది పిల్లలు ఉండగా ఈరోజు 206మంది పిల్లల హాజరయ్యారని ఈరోజు మెనూ తెల్లన్నము, సాంబారు, చిక్కి, గుడ్డు ఉండగా గుడ్లు రాక గుడ్డు ఇవ్వలేదని ఆయన అన్నారు. అయితే స్టోర్ అన్నం వండినందుకు అన్నం చితికిపోయి, సాంబారు నాణ్యత లేదని ఆయన అన్నారు. సన్న బియ్యం ఎందుకు ఒండలేదని అడగగా టీచర్ సుబ్బయ్య ఇంతకుముందు ఇచ్చినటువంటి బియ్యం అయిపోయిన తర్వాత సన్న బియ్యం ఒండాలని జిల్లా అధికారులుమెసేజ్ పెట్టామని టీచర్ సమాధానం ఇచ్చాడు. వెంటనే సన్న బియ్యం వండి పిల్లలకు మంచి భోజనం పెట్టాలని ఆయన అన్నారు. పిల్లల హాజరు శాతం పెరిగేలా చూడాలని ఆయన అన్నారు. ఈ విషయాలపై జిల్లా కలెక్టర్ కు వివరిస్తానని సాంబారు, నీళ్ల చారు లేకుండా చేయాలని ఆయన హెచ్చరించారు. పై విషయాలపై తొందర్లో జిల్లా కలెక్టర్ ను కలిసి విన్నవిస్తానని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు 205 బూత్ ఇంచార్జి ఎల్.శివ రాముడు, ఎల్.అబ్రహాము, ఎల్,సురేష్, తదితరులు పాల్గొన్నారు

## ప్రతి పౌరుడి రాజ్యాంగ బద్ధ బాధ్యత

ఉదయం న్యూస్ వనపర్తి.



సుప్రీం కోర్టు చీఫ్ జస్టిస్ శ్రీ బి.ఆర్. గవాయి గారిపై "సనాతన ధర్మం" ముసుగులో మతోన్మాద దుర్మార్గుడు రాకేష్ కిషోర్ చేసిన దాడిని అంతర్జాతీయ మానవ హక్కుల సంస్థ %-% వనపర్తి జిల్లా కమిటీ తీవ్రంగా ఖండిస్తుంది.దేశంలోని అత్యున్నత న్యాయ వ్యవస్థకు గౌరవం ఇవ్వడం ప్రతి పౌరుడి రాజ్యాంగ బద్ధ బాధ్యత. న్యాయమూర్తులపై వ్యక్తిగత, మతపరమైన లేదా విద్వేషపూరిత వ్యాఖ్యలు ప్రజాస్వామ్య విలువలకు, రాజ్యాంగ స్ఫూర్తికి వ్యతిరేకం.మనుస్మృతిని తమ రాజ్యాంగం గా కొనసాగించాలని కుట్రతో బిజెపి తమ మాతృ సంస్థ ఆర్ఎస్ఎస్ , పి హెచ్ పి ఇతర అనుబంధ సంస్థలు సనాతన ధర్మ రక్ష పేరుతో ప్రేరేపిస్తున్నారు . ఇటువంటి సనాతన దుర్మార్గ న్యాయవాది రాకేష్ కిషోర్ ను వెంటనే అరెస్ట్ చేసి దేశద్రోహం క్రింద కేసు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తున్నాము.మానవ హక్కుల పరిరక్షణలో ఉన్నత న్యాయస్థానాల పాత్రను గౌరవిస్తూ, ప్రజాస్వామ్య వ్యవస్థ బలోపేతం కోసం అందరూ సహకరించాలని మేము కోరుతున్నాం. జిటి.శ్యామ్,స్టేట్ సెక్రటరీ తెలంగాణ ( అంతర్జాతీయ మానవ హక్కుల సంస్థ )( IHRO) వనపర్తి జిల్లా కమిటీ.

## విద్యార్థి బస్సుల సమస్యలు పరిష్కరించాలి:- భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ

ఆత్మకూరు ఉదయం న్యూస్ ప్రతినిధి



కొత్తపల్లి:- మండలంలోని విద్యను అభ్యసించడానికి వస్తున్నటువంటి పేద, బడుగు, బలహీన విద్యార్థులకు విద్యార్థి బస్సు సమస్యలు పరిష్కరించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు కే దినేష్ కుమార్ ఎస్ఎఫ్ఐ నాయకులు సాయి కోరారు. ఈ సందర్భంగా స్థానిక ఆత్మకూరు ఏపీఎస్ఆర్టీసీ డిపో మేనేజర్ వినయ్ కుమార్ గారికి విద్యార్థి బస్సుల సమస్యలపై వినతిపత్రం ఇవ్వడం జరిగిందని వారు అన్నారు. వారు మాట్లాడుతూ మండలంలోని మారుమూల ప్రాంత విద్యార్థులకు కొత్తపల్లి మండలం కి విద్యను అభ్యసించడానికి వస్తున్నటువంటి వారికి విద్యార్థి బస్సు ఏర్పాటు చేసి ఆ విద్యార్థి బస్సుల్లో శ్రీ శక్తి మరియు ప్యాసింజర్ ఎక్కించుకోకూడదని వారు డిమాండ్ చేశారు. విద్యార్థి బస్సు లో శ్రీ శక్తి అదే విధంగా ప్యాసింజర్ని ఎక్కించుకోవడం వల్ల విద్యార్థులు బస్సుల్లో ఇబ్బందులు పడుతున్నారని వారు అన్నారు. విద్యార్థి బస్సుల్లో ఇబ్బందులు ఉండటం వల్ల పేద బడుగు బలహీన విద్యార్థులు దూరమయ్యే అవకాశం ఉందని వారు అన్నారు. విద్యార్థి బస్సుల సమస్యలపై అనేకసార్లు వినతి పత్రాలు ఇవ్వడం జరిగిందని కూడా వారు తెలిపారు అయినా కూడా శ్రీ శక్తి అమలు కూటమి ప్రభుత్వం చేయడంతో స్టూడెంట్ బస్సులలో అనేక రకంగా సమస్యలు ఏర్పడుతున్నాయని వారు తెలిపారు సరైనటువంటి సమయంలో పాఠశాలలకు కళాశాలలకు వెళ్లలేకపోతున్నారని వారు అన్నారు కావున విద్యార్థులపై దయచూపి స్టూడెంట్ బస్సులలో ప్యాసింజర్ శ్రీ శక్తి లేకుండా కేవలం విద్యార్థి బస్సుల గానే నడపాలని వారు డిమాండ్ చేశారు లేనియెడల ఏపీఎస్ ఆర్టీసీ డిపోను వందలాది మంది విద్యార్థులతో ముట్టడిస్తామని విద్యార్థుల బస్సు సమస్యలు పరిష్కారం అయ్యేంతవరకు పోరాడుతామని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు తేజ జగదీష్ లక్ష్మణ్ సంజయ్ నితిన్ వేణు శ్రావణ్ సాలయ్య తదితరులు పాల్గొన్నారు.

## 10 నుండి స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ మండల స్థాయి పోటీలు

తుగ్గలి:ఉదయం న్యూస్



ఈనెల 10వ తేదీ నుండి నుండి స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ మండల స్థాయి పోటీలను నిర్వహిస్తున్నట్లు వ్యాయామ ఉపాధ్యాయుల డివిజనల్ కోఆర్డినేటర్ చందు నాయక్ తెలియజేశారు. బుధవారం రోజున తుగ్గలి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల యందు తుగ్గలి మండల వ్యాయామ ఉపాధ్యాయుల సమావేశం డివిజనల్ కోఆర్డినేటర్ చందు నాయక ఆధ్వర్యంలో జరిగింది. ఈ సమావేశంలో భాగంగా ఆయన మాట్లాడుతూ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ మండల స్థాయి పోటీలు 10వ తేదీ, శుక్రవారం రోజు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల రామలింగాయపల్లి నందు పోటీలు నిర్వహించబడతాయని మండల స్పోర్ట్స్ కోఆర్డినేటర్ ఎన్ వేణుగోపాల్ తెలియజేశారు.ఈ మండల స్థాయి సెలక్షన్ నందు కబడ్డీ,వాలీబాల్, ఖోఖో,చెస్,యోగ మొదలగు క్రీడలలో డివిజన్ స్థాయికి క్రీడాకారులను ఎంపిక చేయడం జరుగుతుందని వారు తెలియజేశారు.ఈ సమావేశంలో నియోజకవర్గ కోఆర్డినేటర్ పాండు రంగ రాజు,వ్యాయామ ఉపాధ్యాయులు రంగస్వామి,భాస్కర్ నాయక్,కదిరప్ప నాయక్,ఎస్పీ రంగస్వామి, జయలక్ష్మి,సలోమి తదితరులు పాల్గొన్నారు.

## ప్రధాని ఉమ్మడి జిల్లా పర్యటనను విజయవంతం చేయండి: డోన్ ఎమ్మెల్యే



బేత అక్టోబర్ 16వ తేదీన ఉమ్మడి జిల్లా పర్యటనకు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ వస్తున్నట్లు డోన్ నియోజకవర్గం ఎమ్మెల్యే కోట్ల జయ సూర్య ప్రకాశ్ రెడ్ సందర్భంగా కూటమి నాయకుల సమావేశాన్ని బేతంచర్ల పట్టణంలోని టి.డి.పి కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 16వ తేదీన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ రానున్నట్లు తెలియజేశారు. అదేవిధంగా భారీ సంఖ్యలో డోన్ నియోజవర్గం నుంచి కూటమి నాయకులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు పాల్గొన్నారు.

ఉదయం న్యూస్
ఎడిటర్ : సి. శేఖర్ యం



# రెడ్‌క్రాస్ సమాజ సేవా విస్తరణ దిశగా కొత్త కమిటీ అడుగులు

## రెండవసారి చైర్మన్‌గా దస్తగిరి పర్ల ఎన్నిక

**నంద్యాల, ప్రతినిధి ఉదయం న్యూస్**




ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా ప్రెసిడెంట్, జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి ఆదేశాల మేరకు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా ఏజీఎం సమావేశం ఏర్పాటు చేసి నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగిందని ఇన్చార్జ్ రెడ్ క్రాస్ చైర్మన్, డిఆర్ఓ రాము నాయక్ తెలిపారు. బుధవారం కలెక్టరేట్ లోని పిజిఆర్ఎస్ హాలులో జిల్లా ఏజీఎం సమావేశం నిర్వహించి, నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగిందని తెలిపారు. లిజిల్లా కలెక్టర్ సూచనల మేరకు రెడ్ క్రాస్ కార్యకలాపాలను బలోపేతం చేయడం, సమాజ సేవలను విస్తరించడం లక్ష్యంగా నూతన కమిటీని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పాత కమిటీలోని కొంతమంది సభ్యులతో పాటు పట్టణంలోని ప్రముఖ వైద్యులను, విద్యాసంస్థల ప్రతినిధులను చేర్చి కొత్త కమిటీని రూపుదిద్దారన్నారు. అలాగే, కొంతమంది పట్టణ ప్రముఖులను ఎక్స్-ఆఫీషియో సభ్యులుగా చేర్చనున్నట్లు తెలిపారు. ఈ ఎన్నికల్లో రెండవసారి చైర్మన్‌గా దస్తగిరి పర్ల ఎన్నికవగా, వైస్ చైర్మన్‌గా డాక్టర్ మమతారెడ్డి, కోశాధికారిగా డి. నాగేశ్వరరావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. నూతన మేనేజ్మెంట్ కమిటీలో డాక్టర్ ఆరిఫా భాను, డాక్టర్ నిషితా రెడ్డి, డాక్టర్ నెరవాటి అరుణకుమారి, ఉస్మాన్ భాష, పేరుసోముల నరసింహమూర్తి, తెలకపల్లి రాధాకృష్ణయ్య, శ్రీశైలం నాగశేషయ్య, యాకూబ్ తదితరులు సభ్యులుగా ఎన్నికయ్యారు.

ఈ ఎన్నికల ప్రక్రియకు రాష్ట్ర కమిటీ తరఫున రాష్ట్ర కోశాధికారి రామచంద్ర రాజు అబ్జర్వర్‌గా హాజరయ్యారు. కర్నూలు జిల్లా రెడ్ క్రాస్ చైర్మన్ డాక్టర్ కే.జీ. గోవిందరెడ్డి, రెడ్ క్రాస్ ప్రస్తుత జిల్లా సెక్రటరీ మరియు కలెక్టరేట్ ఏఓ శుభకర్, జిల్లా కోఆపరేటివ్ డివిజన్ అధికారి (ఎన్నికల అధికారి) జానకిరాముడు, సబ్ రిజిస్ట్రార్ వెంకటసుబ్బయ్య తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఎన్నికైన చైర్మన్ దస్తగిరి పర్ల మాట్లాడుతూ, "గౌరవ జిల్లా కలెక్టర్ గారి మార్గదర్శకత్వంలో నంద్యాల జిల్లాలో రెడ్ క్రాస్ సేవలను మరింత విస్తరించే దిశగా కృషి చేస్తాం. ప్రతి కాలేజీ, ప్రతి పాఠశాలలో జూనియర్ మరియు యూత్ రెడ్ క్రాస్ యూనిట్లను ఏర్పాటు చేసి, విపత్కర పరిస్థితుల్లో సహాయక సైన్యంగా తీర్చిదిద్దడమే మా ప్రధాన లక్ష్యం" అని తెలిపారు. పట్టణంలోని వైద్యులు, విద్యాసంస్థల ప్రతినిధులు, రెడ్ క్రాస్ సభ్యులతో సమన్వయంతో సేవా కార్యక్రమాలను మరింత విస్తరించేందుకు కృషి చేస్తామని దస్తగిరి పర్ల తెలిపారు. రెడ్ క్రాస్ కార్యకలాపాలకు సహకరించిన జిల్లా కలెక్టర్ గారికి, జిల్లా అధికారులకు, రాష్ట్ర రెడ్ క్రాస్ ప్రతినిధులకు, జిల్లా రెడ్ క్రాస్ సభ్యులందరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు.

# ఉమ్రా యాత్రకు బయలుదేరిన 40 మంది ముస్లిం భక్తులు




**ఉదయం న్యూస్ శిరివెళ్ల**

సాగనంపిన బి. సి ఫిదా హుస్సేన్‌దువా చదివించి ఆశీర్వదించిన హజరత్ లు

శిరివెళ్ళ : మండల కేంద్రంలోని చౌక్ మస్జీద్ నుండి 40 మంది ముస్లిం భక్తులు బుధవారం నాడు పవిత్ర ఉమ్రా యాత్రకు ఘనంగా బయలుదేరారు. యాత్రికులను శిరివెళ్ళ తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత , ముస్లిం మైనారిటీ లీడర్ బి.సి. ఫిదా హుస్సేన్ స్వయంగా సాగనంపారు. ఈ సందర్భంగా ఫిదా హుస్సేన్ మాట్లాడుతూ... శిరివెళ్ళ పట్టణ ప్రజలు బాగుండేలా , శాంతి , అభివృద్ధి మరియు సౌభ్రాతృభావం నెలకొనేలా పవిత్ర మక్కా , మదీనా నగరాల్లో ప్రార్థనలు చేయాలి అని యాత్రికులను కోరారు. యాత్ర ప్రారంభానికి ముందు చౌక్ మస్జీద్ ప్రాంగణంలో హాజరత్ ఉమ్మర్ ఫరూక్ ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి దువా చదివారు. అనంతరం యాత్రికులు కుటుంబ సభ్యుల ఆశీస్సులతో ఉత్సాహంగా ఉమ్రా యాత్రకు బయలుదేరారు. సుమారు 15 రోజులపాటు ఈ పవిత్ర యాత్ర కొనసాగనుందని , యాత్ర ముగించుకొని యాత్రికులు తిరిగి శిరివెళ్ళకు చేరుకోనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక మత పెద్దలు , కుటుంబ సభ్యులు , ముస్లిం మైనారిటీ నాయకులు మరియు పట్టణ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని యాత్రికులకు శుభాకాంక్షలు తెలిపారు.

# రైతులను మభ్యపెట్టి ఎన్నాళ్ళు ఇలాంటి రాజకీయాలు చేస్తారు రఘురాం రెడ్డి గారు..

**మైదుకూరు**



రైతులను మభ్యపెట్టి ఎన్నాళ్లు ఇలాంటి రాజకీయాలు చేస్తారని మైదుకూరు మార్కెట్ యార్డు చైర్మన్ ఏపీ రవీంద్ర మాజీ ఎమ్మెల్యే రఘురాం రెడ్డి పై ఆగ్రహం వ్యక్తం చేశారు . బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఇలాంటి చౌకబారు ప్రకటనలు ఎంతకాలం చేస్తారని ఆయన పేర్కొంటున్నారు.

అకాల వర్షాలతో పంటలు దెబ్బతిని రైతులు ఇబ్బంది పడుతుంటే వాళ్ళ దగ్గరికి వెళ్లి పరామర్శించాల్సింది పోయి ...రైతులు పంటలు పండక ఆత్మహత్యలు చేసుకుంటున్నారు .. అని చెబుతూ రైతులు ఆత్మహత్యలు కు పాల్పడేలా ఉసిగొల్పడం న్యాయమా అని ప్రశ్నిస్తున్నాను..

ప్రశాంతంగా వ్యవసాయం చేసుకొని రైతులను మీరు వస్తే ధర్నాలు చేస్తాం .. మీరు వస్తే కలెక్టర్ ఆఫీస్ ముట్టడి చేస్తాము.. అంటూ వారిని మీ రాజకీయ స్వలాభం కోసం బలి పశువులు చేస్తున్నారు.

గత ప్రభుత్వం హయాంలో ఆదిరెడ్డి పల్లె రెవెన్యూ పరిధిలో కేవలం 600 ఎకరాలు మాత్రమే పంట నమోదు కార్యక్రమం జరిగింది.

కూటమి ప్రభుత్వం వచ్చిన ఏడాదిలోనే సుమారు 1000 ఎకరాల పంట నమోదు కార్యక్రమం అధికారులు చేపట్టడం జరిగింది.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో రైతుల సంక్షేమం కోసం డ్రిప్ ఇరిగేషన్ పద్ధతిని ..ఆనాడు చంద్రబాబు నాయుడు గారు తీసుకొచ్చారు.. ఆ విషయం మీరు మరిచిపోయినట్టున్నారు కానీ ప్రజలు రైతులు మర్చిపోలేదు.

యూరియా వద్దు.. సేంద్రీయ వ్యవసాయం ముద్దు.. అని ఎందుకు అంటున్నారు అంటే.. సేంద్రీయ వ్యవసాయంతో పంటలు పండిస్తే తక్కువ పెట్టుబడి ఎక్కువ దిగుబడి మరియు ఆరోగ్యకారణమైన పంట ప్రజలకు అందించవచ్చు అనే ఉద్దేశంతో.. మాత్రమే యూరియా, పురుగుమందులు వాడితే భూమిలో భూసారం.. తగ్గిపోయి పంటలు సరిగా పండవు.. తద్వారా ప్రజల ఆరోగ్యం నాశనం అవుతుందనే ఉద్దేశంతోనే యూరియాలు,కెమికల్ మందులు వాడద్దని రాష్ట్ర ప్రభుత్వం మరియు శాస్త్రవేత్తలు చెబుతుంది..

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కూటమి పాలన వచ్చిన తర్వాత ఒకవైపు అభివృద్ధి ..ఒకవైపు సంక్షేమం తో రాష్ట్రం సుభిక్ష పాలనతో ముందుకెళ్తోంది.

రాష్ట్ర ప్రభుత్వం ఉల్లి రైతులకు హెక్టారు 50 వేల రూపాయలు నష్టపరిహారం ప్రకటించింది. ఆ సంగతి మీరు మరిచారా..

ఒకవైపు రైతులు అకాల వర్షాలతో రైతులు ఇబ్బంది పడుతుంటే .. వారిని ఓదార్చాల్సింది పోయి , పుండు మీద కారం చల్లినట్టు మాజీ ఎమ్మెల్యే గారు మాట్లాడుతున్నారు.

ఇది ఎంత వరకు న్యాయం... రఘురాం రెడ్డి గారు.

మీరు సీనియర్ నాయకులని భావించి... మైదుకూరు నియోజవర్గ అభివృద్ధికి సహకరించండి అని..మా ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ బహిరంగ ప్రకటన చేశారు. అది మా ఎమ్మెల్యే మంచితనానికి నిదర్శనం.. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో పాలన చేస్తుంది. బటన్ నొక్కి ప్రభుత్వం మాత్రం కాదు.. కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను అన్ని ఒక్కొక్కటిగా నెరవేర్చుకుంటూ ముందుకెళ్తుంది. మైదుకూరు శాసనసభ్యులు పుట్టా సుధాకర్ యాదవ్ గారి ఆదేశాల మేరకు మైదుకూరు మండలంలో ఇప్పటివరకు 8, 800 ఎకరాలకు పంట నమోదు కార్యక్రమాన్ని అధికారులు పూర్తి చేయడం జరిగింది.

రైతు సోదరులు ప్రభుత్వం నుండి రాయితీలు పొందాలంటే పంట నమోదు చేసుకొని వారు ఈనెల 25 లోపల చేయించుకోవాలని మనవి.

ప్రభుత్వం నుంచి రైతు సోదరులకు ఎలాంటి సాయం అందాలన్న పంట నమోదు తప్పనిసరిగా చేయించుకోవాలి.

# బాధ్యులైన వారిపై కఠిన చర్యలు

**ఉదయం న్యూస్ ఆళ్లగడ్డ**



ఆళ్లగడ్డ డిపోకు చెందిన ఆళ్లగడ్డ మైదుకూరు హైర్ బస్సు సర్వీస్ డ్రైవర్ మహమ్మద్ పై దాడిని రీజినల్ మేనేజర్ రజియా సుల్తానా తీవ్రంగా ఖండించారు. బుధవారం ఆమె ఆళ్లగడ్డ ఆర్టీసీ డిపోను తనిఖీ చేశారు. అనంతరం ఆమె మీడియాతో మాట్లాడుతూ.. ఈ సంఘటనతో జిల్లావ్యాప్తంగా హైయర్ బస్సు డ్రైవర్లు ఈరోజు ధర్నాలో పాల్గొనడం జరిగిందన్నారు. బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ విషయాన్ని తాము ఆళ్లగడ్డ డీఎస్పీ దృష్టికి కూడా తీసుకొని వెళ్లి న్యాయం చేస్తామని తెలిపారు.

# వ్యవసాయ మార్కెట్ ప్రాంగణంలో కొత్త రైతు బజార్ ప్రారంభం

**తిరుపతి జిల్లా ప్రతినిధి ఉదయం న్యూస్**



కూటమి ప్రభుత్వం రైతుల సంక్షేమానికి పెద్దపీట వేస్తుందని రైతుల పక్షపాతి అని చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని అన్నారు. తిరుపతి రూరల్ మండలం, తిరుచానూరు వ్యవసాయ మార్కెట్ ప్రాంగణంలో నూతనంగా ఏర్పాటు చేసిన రైతు బజార్ సముదాయం ప్రారంభోత్సవ కార్యక్రమం బుధవారం ఘనంగా జరిగింది ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే పులివర్తి నాని ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభించారు. రూ. 50 లక్షల వ్యయంతో నిర్మించిన ఈ రైతు బజార్‌లో 54 స్టాల్స్, నాలుగు రూములతో రైతుల కోసం ఆర్.ఓ వాటర్ ప్లాంట్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పులివర్తి నాని మాట్లాడుతూ,"కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే రైతులకు మెరుగైన సౌకర్యాలు మెరు కల్పించడంలో భాగంగా ఇచ్చిన మాట ప్రకారం రైతు బజార్ ప్రారంభోత్సవం కార్యక్రమం జరిగిందని అన్నారు. సరసమైన ధరలకు నాణ్యమైన కూరగాయలు ఈ రైతు బజార్లో లభిస్తాయి తెలిపారు .. రైతులకు వినియోగదారులకు మేలు చేసే విధంగా ఈ బజార్‌ను తీర్చిదిద్దామని ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.. తిరుచానూరు వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ మౌనిక మునిశేఖర్ మాట్లాడుతూ,రైతులకు ఉపయోగపడే ఈ బజార్ ఏర్పాటులో సహకరించినందుకు ఎమ్మెల్యే నాని కి కృతజ్ఞతలు. రైతులు, స్థానిక ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలి," అన్నారు. రాష్ట్ర వన్నియ కుల క్షత్రియ కార్పొరేషన్ చైర్మన్ సి ఆర్ రాజన్ మాట్లాడుతూ రైతు బజార్లు సామాన్యులకు అలాగే రైతులకు ఎంతగానో మేలు చేకూరుస్తుందని అన్నారు. కూటమి ప్రభుత్వం రైతుల సంక్షేమానికి పెద్దపీట వేసే విధంగా మరిన్ని పథకాలు రానున్న కాలంలో తీసుకొని వస్తారని అన్నారూ ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ ఏ.డి. మార్కెటింగ్ సురేంద్ర బాబు, మార్కెట్ యార్డ్ కార్యదర్శి జానకి రామ్, పర్యవేక్షకులు హరి కిషోర్, అబ్దుల్లా టిడిపి తిరుపతి రూరల్ అధ్యక్షులు ఈశ్వర్ రెడ్డి, టీడీపీ నాయకులు మధు, డా. బడి సుధా యాదవ్, ఉపాధ్యక్షుడు ముని కృష్ణారెడ్డి, సభ్యులు పుష్ప, బేబీ సరోజ, లలితమ్మ, సిద్దారెడ్డి, శ్రీహరి, జమున, ఆశ, ముంతాజ్ బేగం, విజయ్ కుమార్, రాదేష్ విజయ్ కుమార్ నాయక్, ప్రసన్న, సాంబశివయ్య, శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

# స్వర్గధామం నందు 1000 పూల మొక్కలు నాటే కార్యక్రమంలో పాల్గొన్న మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్

**నంద్యాల ప్రతినిధి ఉదయం న్యూస్**



నంద్యాల స్థానిక భీమవరం రస్తాలో ఉన్న స్వర్గధామం నందు 1000 పూల మొక్కలు నాటే కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ పాల్గొని మొక్కలు నాటారు అలాగే పోయిన సంవత్సరం దసరాకి మంత్రి ఫరూక్ చేతుల మీదుగా నాటిన నాలుగువేల పూల మొక్కలు ఈరోజు ఒక అందమైన బృందావనంగా తీర్చిదిద్దబడ్డాయని ఆనందం వ్యక్తం చేశారు .ఈ సందర్భంగా మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ దుర్భరమైన పరిస్థితుల్లో పబ్లిక్ టాయిలెట్స్ గా వాడుకునే స్మశానవాటికలను నవనిర్మాణ సమితి ఒక ఆహ్లాదకరమైన పరిశుభ్రమైన స్మశాన వాటికలుగా తీర్చిదిద్దడం అభినందనీయమన్నారు . ఈ స్వర్గధామం రాయలసీమలోనే కాకుండా తెలంగాణ రాష్ట్రంలో వనపర్తి జడ్చర్ల పట్టణాల నుంచి కూడా వచ్చి స్వర్గధామాన్ని ఏ విధంగా నిర్వహించేది తెలుసుకొని పోవడం నంద్యాల స్వర్గధామం యొక్క కృషిని అభినందించదగ్గ విషయం అన్నారు . అంతేకాకుండా ఇందులో పనిచేస్తున్న స్వర్గధామం సేవకులు కూడా ఎవరిని ఇబ్బంది పెట్టకుండా అన్ని సేవలు అందించడం చాలా సంతోషంగా ఉందన్నారుస్వర్గ ధామం అధ్యక్షులుగా డాక్టర్ మధుసూదన్ రావు మాట్లాడుతూ ఇంకా కొన్ని వసతులు ఈ స్వర్గధామం లో చేయవలసిన అవసరం ఉంది దానికోసం ఆర్థిక వనరుల అవసరం ఉందని చెప్పడం జరిగింది. ఇంకొక వెకుంఠ ఒక వైకుంఠ రథం ఇంకా కావలసిన అవసరముంది. అలాగే నంద్యాల చుట్టుపక్కన గ్రామాలకు కూడా స్వర్గధామం సేవలను ఇవ్వడానికి మేము రెడీగా ఉన్నాము అని చెప్పడం జరిగింది . అనంతరం మంత్రి ఫరూక్ చేతుల మీదుగా స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్ అవార్డును అందుకున్నారు ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి రామచంద్రరావు , నెరవాటి సత్యనారాయణ , ఒకటో వార్డు కౌన్సిలర్ నాగార్జున , పబ్బతి వేణు , గెలివి రామకృష్ణ, సి. రాజశేఖర్, కొమ్మ హరి, సముద్రాల పాండురంగయ్య, బొగ్గరపు సత్యనారాయణ, బాబురావు, చిత్తలూరు రాంప్రసాద్, నెరవాటి మధు, ఇతర కార్యవర్గ సభ్యులు పాల్గొనడం జరిగింది.

# శ్రీశైలానికి ప్రధాని మోదీ రానున్న వేళ...

**పర్యటన ఘన విజయవంతం కావాలని భవనాసి వాసు, పిలుపు...**

**నంద్యాల ప్రతినిధి ఉదయం న్యూస్**




శ్రీశైలంలోని పవిత్ర క్షేత్ర వాతావరణంలో దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అడుగు పెట్టనున్న వేళ జనసేన నాయకులు, నిత్య అన్నదాన దాత భవనాసి (శ్రీనివాసు) వాసు, నాగి వెంకటేశ్వర్లు ప్రజలతో కలిసి పర్యటనను ఘనవిజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ నెల 16న జరగనున్న ప్రధానమంత్రి యాత్రకు సంబంధించి వారు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. భవనాసి వాసు మాట్లాడుతూ"శ్రీశైలం భారతీయ ఆధ్యాత్మిక వారసత్వానికి ప్రతీక. అటువంటి స్థలానికి ప్రధానమంత్రి రాక తెలుగు ప్రజలకు గర్వకారణం. దేశాన్ని అభివృద్ధి ప్రస్థానంలో ముందుకు నడిపిస్తున్న నరేంద్ర మోదీ ఈ యాత్ర చారిత్రాత్మకంగా నిలవాలని ఆకాంక్షిస్తున్నాం" అన్నారు. నాగి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ"భారతీయ సంస్కృతిలో ఆధ్యాత్మికత ఉజ్వలమైన మార్గదర్శకం. అటువంటి విలువలను పరిరక్షిస్తున్న ప్రధాని శ్రీశైలాన్ని దర్శించుకోవడం ప్రజల జీవితాల్లో స్ఫూర్తి నింపుతుంది. ఈ పర్యటన విశ్వాసానికి, అభివృద్ధికి, ఏకతకు చిహ్నంగా నిలుస్తుంది" అని పేర్కొన్నారు. ప్రధాని రాక సందర్భంగా ప్రభుత్వ యంత్రాంగం, ప్రజా ప్రతినిధులు, భక్తులు సమన్వయంగా పనిచేసి కార్యక్రమం విజయవంతం చేయాలని ఇద్దరూ కోరారు. దేశవ్యాప్తంగా శ్రీశైలం క్షేత్రానికి మరో గుర్తింపు ఇవ్వనున్న ఈ పర్యటనలో ప్రతి తెలుగు భక్తుడూ పాల్గొని గౌరవించాలన్నారు. భవనాసి వాసు, నాగి వెంకటేశ్వర్లు నేతృత్వంలో స్థానిక జనసేన కార్యకర్తలు పర్యటన ఏర్పాట్లకు తమ వంతు సహకారం అందించేందుకు సిద్ధమయ్యారు.

# శ్రీ కొత్తూరు సుబ్బరాయునికి 42 గ్రాములు బంగారు గొలుసు విరాళం..!

**నంద్యాల ప్రతినిధి ఉదయం న్యూస్.**



ప్రముఖ శైవక్షేత్రం లక్షలాది మంది భక్తుల ఆరాధ్య దైవమైన పాణ్యం మండలం, ఎస్.కొత్తూరు గ్రామంలో వెలిసిన శ్రీ కొత్తూరు సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారికి 42 గ్రాములు బంగారు తాళిబొట్టు గొలుసు బుధవారం విరాళంగా వితరణ చేసినట్లు ఆలయ ఈవో యం.రామక్రిష్ణ తెలిపారు. తిరుపతి పట్టణమునకు చెందిన కర్నాటి సుబ్బ ప్రశాంత్, ధర్మపత్ని కర్నాటి స్వాతి వారి కుటుంబ సభ్యులకు శ్రీ స్వామి వారు ఇంటి ఇలవేల్పు కావడంతో మొక్కుబడిగా 42 గ్రాములు (4 తులముల,200 మిల్లీ గ్రాములు) బంగారు తాళిబొట్టు గొలుసును ఆలయ అధికార సిబ్బందికి అందజేశారు. వారికి ఆలయ మర్యాదలతో స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, శాలువాలతో సత్కరించి ప్రసాదము, స్వామి వారి కంకణం, స్వామి వారి ప్రతిమ అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధాన అర్చకులు సురేష్ శర్మ సిబ్బంది, ఆలయ సిబ్బంది సుబ్బారెడ్డి, నాగేశ్వరరావు మరియు దాత కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

ఉదయం


# వనపర్తి జిల్లాప్రతి కేసులోనూ నిందితులకు శిక్ష పడేలా కోర్ట్ డ్యూటీ ఆఫీసర్స్ కృషి చేయాలి:జిల్లా ఎస్పీ:

**ఉదయం న్యూస్ వనపర్తి.**



కోర్టు విధులు సమర్ధవంతంగా నిర్వర్తించడం వల్ల ఎక్కువ కేసులు పరిష్కార పెండింగ్ నాన్ బెయిలబుల్ వారెంట్లను పూర్తి పూర్తిగా అమలుచేయాలికోర్టు కేసులలో శిక్షల శాతాన్ని పెంచడం, తప్పు చేసిన నిందితులకు శిక్ష పడేలా చేయడం ద్వారా ప్రజలకు పోలీసుశాఖపై మరింత గౌరవం, నమ్మకం పెరుగుతుందని జిల్లా ఎస్పి రావుల గిరిధర్ ఐపీఎస్. అన్నారుమంగళవారం రోజు జిల్లాపోలీసు కార్యాలయంలో పోలీసు అధికారులు, కోర్టు డ్యూటీ కానిస్టేబుల్ లతో జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపీఎస్. సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.కోర్టు కేసుల్లో నిందుతులకు శిక్షలు పడినప్పుడే నేరాల నియంత్రణ సాధ్యమవుతుందని, ఇందుకు అనుగుణంగా కేసులు పెండింగులో లేకుండా చూసుకోవాలని అన్నారు. కోర్టు కానిస్టేబుల్ బాధ్యత చాలా కీలకమైనదని, ఎఫ్ఐఆర్ నమోదు అయినప్పటి నుండి కేసు పూర్తయ్యేంతవరకు నిందితుల నేరాలను నిరూపించేందుకు అవసరమైన రుజువులు, పత్రాలు, సాక్షుల వాగ్మూలంను కోర్టుకు సమర్పించడంలో కోర్టు పోలీసు అధికారులు వ్యక్తిగత బాధ్యత తీసుకోవాలని సూచించారు. సాక్షులను,బాధితులను సమయానికి కోర్టులో హాజరు పరిచేలా చూసుకోవాలని, బాధితులకు,సాక్షుల కు కేసుకు సంబంధించిన విషయాలలో అవగాహన కల్పించాలని అన్నారు. కోర్టు సమాచారం ప్రాసిక్యూషన్ కు సంబంధించిన సమాచారం ఎప్పటికప్పుడు సంబంధిత ఎస్సై లకు తెలియజేయాలని, అన్నారుఈ సందర్భంగా పెండింగ్ కేసుల పరిష్కారానికి సంబంధించి పలువురు కోర్టు కానిస్టేబుళ్లను అడిగి కేసుల పురోగతిపై సూచనలు చేశారు. కోర్టుల్లో పెండింగ్ లో ఉన్న కేసులు, నాన్ బెయిలబుల్ వారెంట్స్,(%చీదీఔ%) సమన్స్ సమీక్షించి త్వరగా నాన్ బెయిలబుల్ వారెంట్స్ కోర్టులో హాజరుపరిచి %చీదీఔ% లను పూర్తి చేయాలని సూచించారు.ఈ సమావేశంలో డిసిఆర్బి డిఎస్పీ, ఉమామహేశ్వరావు, స్పెషల్ బ్రాంచ్ సీఐ, నరేష్, డిసిఆర్బి ఎస్సై, తిరుపతిరెడ్డి, జిల్లాలోని అన్ని పోలీస్టేషన్ల కోర్టు డ్యూటీ అధికారులు పాల్గొన్నారు.

# అధిక వర్షాల వలన నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

**రైతు,వ్యవసాయ కార్మిక సంఘాలు.**
**తుగ్గలి:ఉదయం న్యూస్:**



తుగ్గలి మండల వ్యాప్తంగా ఆగస్టు,సెప్టెంబర్ నెలలలో కురిసిన భారీ వర్షాల వలన మండలంలో పంటలు పూర్తిగా దెబ్బతిన్నాయని,దెబ్బతిన్న పంటలకు ఎకరాకు 50 వేల పరిహారం ఇచ్చి ప్రభుత్వం రైతులను ఆదుకోవాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు వీరశేఖర్,జిల్లా సహాయ కార్యదర్శి శ్రీరాములు,రైతు సంఘం మండల కార్యదర్శి వి.కొండారెడ్డి లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం రోజున రైతు,వ్యవసాయ కార్మిక సంఘాల బృందం మండలంలోని ముక్కెళ్ళ,మారెళ్ళ,పెండేకల్లు గ్రామాలలో పంటల పరిశీలన చేశారు.ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు బి.వీరశేఖర్ మాట్లాడుతూ ఈ ఖరీఫ్ సీజన్లో ముఖ్యంగా ఆగస్టు,సెప్టెంబర్ మాసాలలో అల్పపీడనాలు,తుఫాన్ల ప్రభావంతో కురిసిన భారీ వర్షాల వలన మండలంలోని పంటలు తీవ్రంగా దెబ్బతిన్నాయని రైతాంగాన్ని ఆదుకునేందుకు ప్రభుత్వం నిర్దిష్టమైన చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. అధిక వర్షాలతో పంటలు పూర్తిగా దెబ్బతిన్నాయని దిగుబడి వచ్చే సమయంలో చేతికి వచ్చిన పంట రైతుల కళ్ళముందే ఎండిపోతుందని, పంట రాలిపోతుందని పేర్కొన్నారు. ఇప్పటికే పండిన ఉల్లి,టమోటా పంటలకు సరైన ధర లేక రైతాంగం తీవ్ర ఇబ్బందుల్లో ఉందని,ముల్గే నక్క పై తాటికాయ పడ్డ చందంగా అతివృష్టి వలన టమోటా,ఆముదం,కంది,పత్తి, సజ్జలు వంటి పంటలు కూడా తీవ్రంగా దెబ్బతిన్నాయని పేర్కొన్నారు. మండలంలో విస్తారంగా రైతాంగం ఆశతో విస్తృతంగా సాగు చేశారని తీరా పంట చేతికొచ్చే సమయంలో అధిక వర్షాల వలన చేతికొచ్చిన పంట కళ్ళముందే రాలిపోతుంటే రైతుల ఆవేదన వర్ణనాతీతమని రైతులను ఆదుకునేందుకు ప్రభుత్వం ఎకరాకు 50 వేల పరిహారం ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు.మండలంలో వెంటనే రెవిన్యూ,వ్యవసాయ శాఖ అధికారులు యంత్రాంగం కదిలి నష్టాన్ని అంచనా వేసి రైతులకు న్యాయంగా పరిహారం అందేటట్లుగా చర్యలు తీసుకోవాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో రైతు, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు రంగరాజు,సుధాకర్,ప్రభాకర్ రెడ్డి, గంగాధర,రైతులు తదితరులు పాల్గొన్నారు

# పాక్ నయవంచక విధానాలు !

ఆపరేషన్ సిందూర్ ద్వారా చావుదెబ్బతిన్న పాకిస్థాన్...కాల్పుల విరమణ ఒప్పందాన్ని తెరపైకి తెచ్చి, మరింత నష్టం జరక్కుండా చూసుకుంది. లేకుంటే భారత్ చేతిలో చావుదెబ్బ తినివుండేది. కానీ ఇప్పుడా విషయం మరచిపోయింది. మళ్లీ యుద్ధ ప్రేలాపనలు పేలుతోంది. ఆపరేషన్ సిందూర్‌తో భారత్ దెబ్బను రుచి చూసినా.. పాకిస్థాన్ ప్రగల్బాలు మాత్రం ఆపట్లేదు. తాజాగా ఆ దేశ రక్షణ మంత్రి ఖవాజా ఆసిఫ్ మాటలే ఇందుకు నిదర్శనం. భారత్‌తో మళ్లీ యుద్ధం జరిగే అవకాశాలను తోసిపుచ్చలేమన్నారు. అయితే, ఈసారి యుద్ధం వస్తే తాము అనుకూల ఫలితాలు సాధిస్తామంటూ బీరాలు పలికారు. నేను ఉద్రిక్తతలను కోరుకోవట్లేదు. కానీ, ముప్పు పొంచి ఉన్నమాట వాస్తవం. భారత్‌తో యుద్ధం అవకాశాలను కొట్టిపారేయ లేం. కానీ, ఈసారి యుద్ధం జరిగితే.. గతంలో కన్నా మెరుగైన ఫలితాలు సాధిస్తాం అంటూ రెచ్చగొట్టేలా మాట్లాడారు. సీమాంతర ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తోన్న పాక్‌కు ఇటీవల భారత్ ఆర్మీ చీఫ్ గట్టి వార్నింగ్ ఇచ్చిన సంగతి తెలిసిందే. దానికి బదులిస్తూనే ఖవాజా ఈ విధంగా కవ్వింపులకు పాల్పడ్డారు. ఇటీవల భారత ఆర్మీ చీఫ్ జనరల్ ఉపేంద్ర ద్వివేది మాట్లాడుతూ.. భారత్ పూర్తి సన్నద్ధంగా ఉంది. ఆపరేషన్ సిందూర్ 1.0లో మాదిరిగా ఈసారి సహనం ప్రదర్శించబోం. పాక్ ప్రపంచపటంలో ఉండాలనుకుంటే సీమాంతర ఉగ్రవాదాన్ని ఆపి తీరాల్సిందే. లేదంటే ఆ దేశాన్ని చరిత్ర నుంచి తుడిచిపెట్టాల్సి వస్తుంది జాగ్రత్త అని జనరల్ ద్వివేది గట్టిగా హెచ్చరించారు. అయితే వీటిని ఓ హెచ్చరికగా తీసుకుని జాగ్రత్తగా ఉండాల్సిన పాక్ నేతలు తరచూ మాటలు పేలుతూనే ఉన్నారు. ఇదంతా కేవలం అమెరికా అండచూసుకునే అని వేరుగా చెప్పనక్కరలేదు. అమెరికా కూడా గతాన్ని మరచి పాక్‌కు పాలుపోసి పెంచుతోంది. ఎందుకంటే ద్రోహం, వంచనకు మారుపేరు పాకిస్తాన్. ఇన్నాళ్లు కష్టకాలంలో ఆర్థికంగా, సైనికంగా రక్షిస్తూ వస్తున్న డ్రాగన్ కంట్రీ చైనాకు పాకిస్తాన్ నమ్మకద్రోహం చేస్తోంది. పాకిస్తాన్ ప్రధాని షెహబాజ్ షరీఫ్, పాక్ ఆర్మీ చీఫ్ ఆసిమ్ మునీర్‌లు అమెరికా పంచన చేరి, చైనా ప్రయోజనాలకు భంగం కలిగిస్తున్నారు. రెండుదేశాల మధ్య పాకిస్తాన్ డేంజరస్ గేమ్ ఆడుతోంది. ఇటీవల, పాకిస్తాన్ ట్రంప్‌తో చెట్టాపట్టాలు వేసుకుని తిరుగు తోంది. ముఖ్యంగా, ఇరు దేశాల మధ్య ఖనిజ ఒప్పందం కుదిరింది. దీంతో బలూచిస్తాన్ ప్రాంతంలోని రేర్ ఎర్త్ మినరల్స్,రాగి వంటి లోహాలను అమెరికా కొల్లగొట్టడానికి చూస్తోంది. దీనికి పాకిస్తాన్ ప్రభుత్వం ప్రత్యక్షంగా సహకరిస్తోంది. నిజానికి ఇంతకాలం చైనాతో చెట్టాపట్టాలేసుకుని తిరిగింది. ఆపరేషన్ సిందూర్ లో కూడా చైనా సాయం తీసుకుంది. అమెరికా దగ్గరకు పిలిచి ముద్దు చేయడంతో ఇప్పుడు చైనాకు చెక్ పెట్టి అమెరికా పంచన చేరింది. అమెరికా, పాకిస్తాన్ స్నేహం భారత్‌కు ఇబ్బందులు తెచ్చిపెట్టే అవకాశం ఉంది. ఇప్పటికే అమెరికా మద్దతుతో పాక్ బలుపు మాటలు మాట్లాడుతోంది. ఇక పస్నీ ద్వారా భారత వ్యూహాత్మక ఓడరేవు చాబహార్‌ని కౌంటర్ చేయవచ్చు. అమెరికా స్నేహం పాకిస్తాన్‌కు మిలిటరీ, ఇంటెలిజెన్స్ వంటి వ్యూహాత్మక సహకారాన్ని అందించవచ్చు. ఈ చర్యల ద్వారా పాకిస్తానతన రక్షణ ఒప్పందాలను మెరుగు పరుచుకోవచ్చు. పాకిస్తాన్ భౌగోళిక రాజకీయ విశ్వాసాన్ని పెంచుతుంది. భారత్‌తో పోలిస్తే తన స్థానాన్ని బలోపేతం చేస్తుంది. ఈ చర్యలు ఇరాన్‌కు కూడా ప్రమాదకరమే. ఇరాన్ షిప్పింగ్ లైన్లపై అమెరికా నిఘా పెరుగుతుంది. అమెరికా, పాక్ బందంపై భారత్ అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉంది. ట్రంప్ ఇప్పుడు భారత్‌ను ఇబ్బంది పెట్టే ఏ చర్యను కూడా వదలడం లేదు. నిజానికి పాకిస్తాన్ ద్వారా అరేబియా సముద్రానికి మార్గాన్ని ఏర్పాటు చేసుకోవాలని 60 బిలియన్ డాలర్లతో చైనా చైనా-పాకిస్తాన్ ఎకనామిక్ కారిడార్‌ను ప్రారంభించింది. బలూచిస్తాన్‌లో గ్వాదర్ పోర్టును నిర్మించింది. అయితే, ఇప్పుడు ఈ గ్వాదర్
పోర్టుకు కేవలం 70 మైళ్ల దూరంలో అమెరికాతో కలిసి పస్నీ ఓడరేవును నిర్మించేందుకు పాకిస్తాన్ సిద్ధమైంది. ఇది భారత్ ఇరాన్‌లో నిర్మిస్తున్న చాబహార్ పోర్టుకు కేవలం 178 మైళ్ల దూరంలోనే ఉంది. చైనా, భారత్, ఇరాన్, ఇరాన్, సౌదీ అరేబియా వంటి దేశాలకు కీలమైన ఈ వ్యూహాత్మక స్థానాన్ని పాకిస్తాన్ అమెరికాకు స్థానం కల్పిస్తోంది. ఈ ఓడరేవు అరేబియా, హిందూ మహాసముద్రంలోని సముద్ర భద్రతకు కూడా చిక్కులు కల్పిస్తుంది. ఈ పస్నీ ఓడరేవు ద్వారా బలూచిస్తాన్‌లోని ఖనిజ సంపదను అమెరికాకు తరలించవచ్చని పాకిస్తాన్ భావిస్తోంది. అయితే, ఇప్పటి వరకు దీనిపై రెండు దేశాలు అధికారికంగా ఎలాంటి ప్రకటన చేయలేదు. ఒక వేళ కార్యరూపం దాల్చితే, చైనాతో పాటు భారత్ ప్రయోజనాలకు కూడా తీవ్ర భంగం కలిగించవచ్చు. దీని నిర్మాణానికి 1.2 బలియన్ డాలర్ల వ్యయం అవుతుందని అంచనా వేస్తున్నారు.

ఈ ఓడరేవు బ్యాటరీ టెక్నాలజీ, క్షిపణుల తయారీ, అధునాతన ఎలక్ట్రానిక్స్ ఉత్పత్తుల్లో ఉపయోగించే రాగి, యాంటిమోనీ, నియోడైమియం వంటి ఖనిజాల ఎగుమతులకు గేట్‌వేగా మారుతుంది. సెప్టెంబర్ 8న పాకిస్తాన్ మిలిటరీ ఇంజనీరింగ్ కార్ప్స్‌తో 500 మిలియన్ల అవగాహన ఒప్పందంపై సంతకాలు చేశాయి. పాకిస్తాన్ ఈ ఖనిజాల షిప్‌మెంట్‌ను మిస్సోరీకి చెందిన జా స్ట్రాటజిక్ మెటల్స్‌కి ఎగుమతి చేసింది. అమెరికాను మచ్చిక చేసుకుని భారత్‌పై పగతీర్చుకోవడానికి పాక్ వెనకాడకపోవచ్చు.

# శివపురం గ్రామంలో పోషణ మహా వేడుకలు



**ఆత్మకూరు ఉదయం న్యూస్ ప్రతినిధి**

శివపురం గ్రామంలో పోషణ మహా వేడుకలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఐసిడిఎస్ సూపర్వైజర్ నాగేశ్వరమ్మ మాట్లాడుతూ . తల్లిపాల ప్రాముఖ్యతపై అవగాహన మరియు హ్యాండ్ వాష్ పైన అవగాహన కల్పించారు.గర్భవతులు బాలింతలు ఐదు సంవత్సరాలలోపు పిల్లలు మరియు 18 సంవత్సరాల లోపు కిశోర బాలికలు సరైనటువంటి పోషకాహారం తీసుకోకపోవడం వల్ల ఏర్పడే నష్టాలు వివరించారు. ముఖ్యంగా రక్తహీనత బారిన పడకుండా ఉండాలంటే తప్పనిసరిగా సమతుల ఆహారం తీసుకోవాలని చెప్పారు. బిడ్డ పుట్టిన వెంటనే వచ్చే ముర్రుపాలు బిడ్డకు మొదటి వ్యాక్సిన్ లాగా పని చేస్తాయని ఆ తర్వాత ఆరు నెలల వరకు కేవలం తల్లిపాలు మాత్రమే ఇవ్వాలని ఆరు నెలల తర్వాత అనుబంధపు ఆహారం మొదలు పెట్టాలని. బిడ్డ పెరుగుదలకు అనుగుణంగా ఆహార పరిమాణాన్ని పెంచుతూ బిడ్డలకు ఇవ్వడం ద్వారా పిల్లల్లో లోప పోషణ రాకుండా నివారించవచ్చు అని వివరించారు. మనకు అందుబాటులో దొరికే కూరగాయలు ఆకుకూరలు పండ్లు దుంపలు, పప్పు ధాన్యాలు చిరుధాన్యాలు వంటి వాటిని ఎక్కువగా ఆహారంలో తీసుకోవాలి ముఖ్యంగా మునగాకుల ఎక్కువ పోషకాలు ఉన్నందువలన వాటిని క్రమం తప్పకుండా తీసుకోవాలని కాల్షియం ఐరన్ విటమిన్స్ శరీరానికి సమతుల ఆహారాన్ని అందిస్తాయని కచ్చితంగా ఈ ఆహారాన్ని తీసుకోవడం వల్ల ఆరోగ్యంగా పిల్లలు అభివృద్ధి అవుతారని తెలియజేశారు. అందరి చేత హ్యాండ్ వాష్ కార్యక్రమం చేయించారు.ఈ కార్యక్రమానికి %ూచీవీ% సామమ్మ,అంగన్వాడీ టీచర్లు , లక్ష్మీదేవి, లలితమ్మ, ఆశా వర్కర్లు జయమ్మ, మంగమ్మ, గర్భవతులు, బాలింతలు, గ్రామస్తులు పాల్గొన్నారు

# బద్వేలులో 24/7 మద్యం విక్రయాలు...

**బద్వేలు ఉదయం ప్రతినిధి**




కూటమి ప్రభుత్వంలో మాయని మచ్చగా మారుతున్న మద్యం విధానాలు...మద్యం షాపుల యజమానులతో కుమ్మక్కై అంతా తామై నడిపిస్తున్న ఎక్సైజ్ అధికారులు...కడప జిల్లా బద్వేలులో 24 గంటలు అందుబాటులో ఉన్న మద్యం...తెల్లవారుజాము నుంచే తెరుచుకుంటున్న బార్లు %డ% మద్యం షాపులు...మున్సిపాలిటీతో పాటు అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలోని ప్రతి పల్లెలో విచ్చలవిడిగా బెల్ట్ షాపులు...బెల్ట్ షాపులకు వైన్ షాపుల నుంచి ఆటోల ద్వారా మద్యం సరఫరా...మద్యం షాపుల పేరు మీద మద్యాన్ని తెచ్చి బార్లలో విక్రయాలు...బార్ల మీద మద్యాన్ని తీసుకొని విక్రయిస్తే పర్సంటేజీ రాదని అడ్డదారులు తొక్కుతున్న బార్ల యజమానులు...బార్లలో ప్రభుత్వ అనుమతులు లేకుండానే 98 రూపాయల చీప్ మద్యం విక్రయాలు...ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండి...మద్యం షాపుల యజమానులు ఇచ్చే మామూళ్లతో చూసి చూడనట్లు వ్యవహరిస్తున్న ఎక్సైజ్ అధికారులు...

# నేడు ఎమ్మెల్యే కే.ఈ శాంబాబు చేతుల మీదుగా రాయితీ శనగ విత్తనాలు పంపిణీ

**మద్దికేర:ఉదయం న్యూస్:**



మండల కేంద్రమైన మద్దికేర లోని స్థానిక రైతు సేవా కేంద్రం1 నందు పత్తికొండ శాసనసభ్యులు కే.ఈ శాంబాబు చేతులమీదుగా రాయితీ శనగ విత్తనాలను పంపిణీ చేయుచున్నట్లు మద్దికేర మండల వ్యవసాయ అధికారి రవి తెలియజేశారు.గురువారం ఉదయం 10:30 గంటలకు ఎమ్మెల్యే కే ఈ శ్యాంబాబు రైతులకు రాయితీపై శనగ విత్తనాలను పంపిణీ చేయుచున్నట్లు ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమానికి రైతు సోదరులందరూ హాజరుకావాలని మద్దికేర మండల అధికారి రవి తెలియజేశారు.

# సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి గవాయిపై కోర్టులో దాడిని ఖండిస్తున్నాం

## ఎం ఎస్ యు ఐ జిల్లా అధ్యక్షులు వీరేష్ యాదవ్

**ఎమ్మిగనూరు ఉదయం న్యూస్**



ఎమ్మిగనూరు పట్టణంలో భారతదేశపు న్యాయవ్యవస్థలో అత్యున్నత పదవి అయినటువంటి సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి గవాయి పై లాయర్ చెప్పుతో దాడి చేయడానికి ప్రయత్నించడం చాలా దారుణం అని ఎన్ ఎస్ యు ఐ జిల్లా అధ్యక్షులు వీరేష్ యాదవ్ ఒక ప్రకటనలో ఈ సందర్భంగా బుధవారం మాట్లాడుతూ అట్టడుగు వర్గాల ప్రజలు, వ్యక్తి ఎంతటి ఉన్నత స్థాయిలో ఉన్న కుల వివక్షత వెంటాడుతూ ఉంటుంది అనటానికి ఈరోజు సుప్రీంకోర్ట్ ప్రధాన న్యాయమూర్తి గవాయిపై ఒక లాయర్ ప్రత్యక్షంగా తన చెప్పుతో దాడి చేయాలని ప్రయత్నించటం అనాగరికత, చదువుకున్న నిరక్షరాస్యుడు ఇంతటి అఘాయిత్యానికి పాల్పడటం దుర్మార్గం. దీన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం. ఈ దాడి రాజ్యాంగం మీద, భారత పార్లమెంట్ మీద, భారత అత్యున్నత న్యాయస్థానమైన సుప్రీంకోర్టు మీద, ప్రజాస్వామ్యం మీద దాడిగా పరిగణించి, ఆ లాయర్ పై దేశద్రోహం కేసు పెట్టి బహిరంగంగా ఉరిశిక్ష వేయాలని డిమాండ్ చేస్తున్నాం. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా తగిన చర్యలు తీసుకోవాలి, ఒక సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తికే ఇలా జరిగితే, సాధారణ పౌరుల పరిస్థితి ఏంటని అన్నారు. ప్రజాస్వామ్యం వాదులు అందరూ తీవ్రంగా ఖండించాలని పిలుపునిచ్చారు .

# శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీ ద్వారా బోయ రాధికకు రూ.4,50,000 పరిహారం చెక్కు అందజేత

**పత్తికొండ నూర్ :(ఉదయం న్యూస్ ):**



శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీ ఆధ్వర్యంలో అట్టికలగుండు గ్రామం, ఆస్పరి మండలం, కర్నూలు జిల్లా నివాసి బోయ రాధికకు రూ.4,50,000 నేచురల్ డెత్ క్లెయిమ్ చెక్కును బుధవారం అందజేశారు. మృతుడు రెండు సంవత్సరాల పాటు రూ.32,000 ప్రీమియం చెల్లించినట్లు కంపెనీ అధికారులు తెలిపారు.ఈ కార్యక్రమంలో శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీ జిల్లా జనరల్ మేనేజర్ వి. హరినాథ్ రెడ్డి, రీజనల్ మేనేజర్ గిరి రాజ్ కుమార్, అడ్వైజర్ %డ% డెవలప్మెంట్ ఆఫీసర్ బాదామి కృష్ణ, నారాయణ రెడ్డి (పత్తికొండ), మేనేజర్లు శంభు లింగా, విజయ్ కుమార్, ధనుంజయ పాల్గొన్నారు.ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ, శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ తమ పాలసీదారుల విశ్వాసాన్ని నిలబెట్టుకునేందుకు ఎల్లప్పుడూ వేగవంతమైన సేవలను అందిస్తున్నామని తెలిపారు. పాలసీదారుల కుటుంబ సభ్యులకు సమయానికి క్లెయిమ్ మొత్తాలను చెల్లించడం ద్వారా కంపెనీ సామాజిక బాధ్యతను వారు పేర్కొన్నారు.బోయ రాధిక చెక్కును స్వీకరించి శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీకి ధన్యవాదాలు తెలిపారు.

# న్యాయమూర్తులపై పని ఒత్తిడి !

మనదేశ జనాభాకు తగ్గట్లుగా హైకోర్టు, సుప్రీం కోర్టుల్లో న్యాయమూర్తుల సంఖ్యను పెంచాల్సిన తక్షణ అసవరం ఉంది. ఇప్పటికే కేసుల సంఖ్యపెరుగుతోంది. ఒక్కో కేసుకు దశాబ్దాల సమయం పడుతోంది. న్యాయమూర్తులపై ఒత్తిడి పెరుగుతోంది. రోజువారీ కేసులకే సమయం సరిపోవడం లేదు. ప్రపంచంలోనే అత్యధిక జనాభా ఉన్న మనదేశంలో సుప్రీంకోర్టుకు 34 మంది న్యాయమూర్తులు సరిపోతారా.. అనేది కీలక ప్రశ్న. ఇక హైకోర్టుల్లో 63 లక్షలకుపైగా, దిగువ కోర్టుల్లో దాదాపు ఐదు కోట్ల కేసులు పెండింగ్‌లో ఉన్నాయి. పెండింగ్ కేసులు కొండలా పేరుకుపోవడం ఆందోళనకరం. అత్యున్నత న్యాయస్థానం చరిత్రలోనే ఎన్నడూలేనంత అత్యధికంగా 88,417 కేసులు పెండింగ్‌లో ఉన్నాయి. న్యాయం ఆలస్యం కావడమంటే న్యాయం జరగకపోవడమే అనేది ప్రతి ఒక్కరూ గ్రహించాలి. ఎందుకంటే అండర్ ట్రయల్ ఖైదీలు కేసులు తెమలక ఏళ్లుగా జైళ్లల్లో మగ్గుతున్నారు. న్యాయం కోసం కోర్టు మెట్లు ఎక్కినా ఏళ్లతరబడి కేసులు తెమలడం లేదు. రాజకీయ కేసులు తప్ప క్రిమినల్ తదితర కేసులు తేల్చడం లేదు. ఈ క్రమంలో న్యాయమూర్తుల సంఖ్యను పెంచాలి. సుప్రీం కోర్టు బెంచ్‌లను పెంచాల్సిన అవసరాన్ని గుర్తించాలి.



కోర్టుల్లో తగినంతమంది న్యాయమూర్తులను, సిబ్బందిని, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, మౌలిక సదుపాయాలు కల్పించాల్సి ఉంది. లోక్ అదాలత్‌లు లాంటివి నిర్వహించి ఇరుపక్షాలు అంగీకరించిన కేసులను పరిష్కరిస్తే కోర్టులపై ఒత్తిడి తగ్గుతుంది. తీర్పులకు సమయం నిర్దేశిరచాలనే వాదన కూడా వుంది. న్యాయస్థానాలకు పూర్తిస్థాయిలో సహకరించాల్సిన కేంద్రం అనేక సందర్భాల్లో అడ్డుపడటం, అడ్డగోలుగా విమర్శలు చేయడం పరిపాటిగా వుంది. న్యాయమూర్తుల నియామకానికి ప్రత్యేకంగా ఒక జ్యుడీషియల్ కమిషన్ ఉండాలన్న చర్చ చాలాకాలంగా వుంది. అయితే నేడు కొలీజియం వ్యవస్థ ఆ బాధ్యత నిర్వహిస్తోంది. కాని కేందప్రభుత్వం తన రాజకీయ ప్రయోజనాల కోసం నియామకాలను తీవ్రంగా జాప్యం చేస్తోంది. ఏవో సాకులు చూపి తిరస్కరిస్తోంది. ఇంకొన్ని సందర్భాల్లో కొలీజియం, కేంద్ర న్యాయశాఖ మధ్య వివాదాస్పదం అవుతున్నవే వున్నాయి. భారత రాజ్యాంగం, పాలన, శాసన, న్యాయ వ్యవస్థల మధ్య స్పష్టమైన లక్ష్మణరేఖలను నిర్దేశించింది. పాలకులు వాటిని ఉల్లంఘించిన సందర్భాల్లోనే ఇటువంటి పరిస్థితి ఏర్పడుతోంది. నాగరిక సమాజంలో సత్వర న్యాయం అందించడం వ్యవస్థ బాధ్యత. అందుకోసం సుప్రీంకోర్టు తీసుకుంటున్న చొరవకు కేంద్రం వీలైనంత తోడ్పాటు నందించాలి. అప్పుడే పెండింగ్‌కు అడ్డుకట్టపడటంతోపాటు సత్వర న్యాయం అందేందుకు అవకాశముంటుంది. ఎందుకంటే ఇటీవల హైదరాబాద్ జర్నలిస్టుల హౌజింగ్ సొసైటీ కేసులో దాదాపు 17 ఏళ్ల నిరీక్షణ తరవాత పరస్పర విరుద్ధ తీర్పులు వచ్చాయి. జస్టిస్ ఎన్‌వి రమణ ఇచ్చిన తీర్పుకు భిన్నంగా మళ్లీ తదుపరి సిజెఐ తీర్పు వచ్చింది. దీనిపై అప్పీల్‌కు వెళితే కేసును కొట్టివేశారు. ఇది సమాజంలో ఓ పేదవర్గాల కోసం ప్రభుత్వం అనుసరించి గృహ సంబంధ విషయం. దీంతో జర్నలిస్టులు రోడ్డున పడ్డారు. ఇందులోని మెరిట్స్‌ను గుర్తించక పోవడంతో జర్నలిస్టులు ఆందోళనకు కారణమయ్యింది. కేసులో ప్రభుత్వం కూడా గట్టిగా వాదనలు ఇవ్వలేకపోయింది. జర్నలిస్టులకు 17 ఏళ్ల క్రితం ఎందుకు ఇంటి స్థలాలు ఇవ్వాల్సి వచ్చిందో ధర్మాసనం ముందుంచ లేపోయింది. కేసు వేసిన వారు సైతం జర్నలిస్టుల ఆర్థిక స్థితిగతులను తెలుసు కోకుండా కోర్టుకు వెళ్లారు. ఇదంతా ఎందుకుంటే కేసు ఏదాదిలోనే తేలివుంటే సమస్య వచ్చేది కాదు. అప్పుడే ప్రభుత్వాలు తగిని నిర్ణయాలు తీసుకునే వీలుండేది. కేవలం కోర్టుల్లో దశాబ్దన్నరం కాలంగా నలిగిపోచి చివరకు అన్యాయం జరగడంతో తమ సమస్యలపై నిరాహార దీక్షలు చేపట్టారు. రాష్ట్ర ప్రభుత్వం లోపం కూడా ఉంది. అందుకే కేసులు సత్వరంగా పరిష్కారం కావాలంటే న్యాయమూర్తుల సంఖ్యను ఇప్పుడున్న దానికి కనీసం పదివంతులు పెంచాలి. అప్పుడు త్వరగా పరిష్కారం దక్కుతుంది. జైళ్లలో మగ్గుతున్న ఎందరికో ఊరట కలుగుతుంది. లేకుంటే కేసులు తేలకుండానే ట్రయల్ ఖైదీలు జైళ్లల్లో మగ్గాల్సి వస్తోంది. జాతీయ జ్యుడీషియల్ గ్రిడ్ ఇచ్చిన తాజా సమాచారం ప్రకారం 69,605 సివిల్, 18,887 క్రిమినల్ కేసులు పెండింగ్‌లో ఉన్నాయి. ఈ సమస్యను పరిష్కరించేందుకు 2020 వేసవి సెలవుల సమయంలో అనేక సంస్కరణలను తీసుకొచ్చారు. ప్రస్తుత సిజెఐ బిఆర్ గవారు వేసవి సెలవుల్లోనూ పాక్షికంగా పనిచేసే పద్ధతిని తీసుకొచ్చారు. కొల్‌కతా, మహారాష్ట్ర హైకోర్టుల్లో కేసుల పెండింగ్ అత్యధికంగా ఉంది. జనాభాతో పోల్చితే న్యాయమూర్తుల నిష్పత్తి ప్రపంచ వ్యాప్తంగా పరిశీలిస్తే మనదేశంలోనే అత్యంత తక్కువగా ఉండటం కేసుల పెండింగ్‌కు కారణమవుతోందన్న వాదన ఉంది. . అమెరికాలాంటి దేశాల్లో సగటున ప్రతి 10 లక్షల జనాభాకు 150 మంది వరకూ న్యాయమూర్తులుండగా, మన దేశంలో 21 మంది న్యాయమూర్తులు మాత్రమే ఉన్నారు. కోర్టుల్లో కేసులు భారీగా పెరిగిపోవడానికి అనేక కారణాలున్నాయి. కేంద్ర ప్రభుత్వ, రాష్ట్ర ప్రభుత్వ కేసులతో న్యాయస్థానాలపై ఒత్తిడి తీసుకొస్తున్నాయి. దేశంలో కార్పొరేట్, అవినీతి, నేరగ్రస్థ రాజకీయాలు రోజురోజుకూ పెచ్చుమీరుతున్నాయి. చట్టసభల సభ్యుల్లో 45 శాతం మందికిపైగా క్రిమినల్ కేసులు పెండింగ్‌లో ఉన్నాయి. ప్రాధాన్యతా క్రమంలో చట్ట సభల సభ్యులు, అధికారులపై కేసులను పరిష్కరించడం కూడా అత్యవసరం. ఇక ఇతర కారణాల విషయానికి వస్తే న్యాయవాదులు తరచూ వాయిదాలు కోరడం, స్థానికంగా పరిష్కరించదగినవి కూడా కోర్టులకు తీసుకురావడం తదితర కారణాల వల్ల అసంఖ్యాకంగా కేసులు పెరిగిపోతున్నాయి. రిటైర్డ్ న్యాయమూర్తుల సేవలు సివిల్ కేసుల విషయంలో వినియోగించుకుని సుదీర్ఘకాలంగా వాయిదాలున్న కేసుల సంగతి తేల్చాలనే సూచన ఉంది. ఏదేమయినా ఈ విషయంలో కేంద్రం ఇక ఎంతమాత్రం ఉపేక్షించకుండా హైకోర్టు, సుప్రీం కోర్టుల్లో న్యాయమూర్తుల సంఖ్యను పెంచి , కేసుల సత్వర పరిష్కారం కోసం ప్రయత్నం చేయాల్సి ఉంది.



# బంగారం ధరలు మరింత ప్రియం

## మళ్లీ పెరిగిన పదిగ్రాములు ధర

హైదరాబాద్:బంగారం ధరలు రోజు రోజుకూ పెరుగుతున్నాయి. పసిడి పరుగులు ఆగడం లేదు. ప్రతిరోజు సరికొత్త గరిష్టాలకు చేరుకుంటూ రికార్డులు నమోదు చేస్తోంది. తాజాగా బంగారం ధర మళ్లీ పెరిగింది. క్రమంగా రోజురోజుకు పెరుగుతూ లక్షన్నరకు చేరువగా పరుగులు తీస్తోంది. మంగళవారం హైదరాబాద్‌లో 24 క్యారెట్ల బంగారం రూ.1,23,850కి చేరుకుంది. 22 క్యారెట్ల గోల్డ్ ధర రూ.1,11,500గా ఉంది. వెండి కిలో రూ.1,54,350కి చేరింది. సోమవారం హైదరాబాద్ బులియన్ మార్కెట్‌లో 24 క్యారెట్ల బంగారం ధర రూ.1,23,460 ఉండగా.. మంగళవారం మరో రూ.390 పెరిగింది. కిలో వెండి ధర రూ.1,54,200 ఉండగా.. తాజాగా మరో రూ.150 పెరిగి రూ.1,54,350కి చేరింది. అమెరికా షట్‌డౌన్ కొనసాగడం, ఫెడరల్ రిజర్వ్ వడ్డీరేట్లను ఈ ఏడాదిలో మరింత తగ్గిస్తుందనే అంచనాల నేపథ్యంలో ఇన్వెస్టర్ల తమ నిధులను బంగారం, వెండిపైకి మళ్లించడం ఈ పరిస్థితికి కారణమని అనలిస్టులు చెబుతున్నారు. పండగల సీజన్ కావడం, అంతర్జాతీయంగా మార్కెట్ల అస్థిరత, డాలర్‌తో పోల్చుకుంటే రూపాయి పతనం బంగారం పెరుగుదలకు కారణంగా కనిపిస్తోంది. భౌగోళిక రాజకీయ అనిశ్చితుల నేపథ్యంలో పెట్టుబడిదారులు సురక్షిత ఆస్తుల వైపు మొగ్గు చూపుతుండడంతో బంగారానికి డిమాండ్ పెరుగుతోంది బంగారం ధర మరింత పెరిగే అవకాశం ఉందని నిపుణులు అంచనా వేస్తున్నారు. మరోవైపు వెండి కూడా పరుగులు తీస్తోంది. వెండి కిలో రూ.2 లక్షలకు చేరే అవకాశం ఉందని ఇటీవల మార్కెట్ పండితులు అంచనా వేసిన సంగతి తెలిసిందే.

## 60కోట్ల మోసం కేసులో విచారణ ముంబై పోలీస్ విచారణకు శిల్పాశెట్టి



ముంబై: ఓ వ్యాపారవేత్తను రూ.60 కోట్ల మేర మోసం చేసిన కేసులో నటి శిల్పాశెట్టి దంపతులు ఆరోపణలు ఎదుర్కొంటున్న విషయం తెలిసిందే. ఈ కేసులో తాజాగా శిల్పాశెట్టిని ముంబయి పోలీసులు విచారించారు. 4 గంటల పాటు విచారించిన పోలీసులు ఆమె బ్యాంక్ స్టేట్‌మెంట్ వివరాలు, ఇతర ఖర్చుల గురించి ఆరాతీసినట్లు తెలుస్తోంది. కొన్ని కీలకమైన పత్రాలు స్వాధీనం చేసుకున్నట్లు కథనాలు వస్తున్నాయి. ఈ కేసు విషయంలో శిల్పాశెట్టి భర్త రాజ్‌కుంద్రాను కూడా ఇటీవల పోలీసులు విచారించారు. కొన్ని కంపెనీల్లో రూ.60కోట్లు పెట్టుబడులుగా పెట్టినట్లు ఆ సమయంలో ఆయన వెల్లడించారు. దీంతో ఈ నిధుల్ని నిజంగానే సంబంధిత కంపెనీలకు మళ్లించారా లేదా ఇతర వ్యక్తిగత ఖర్చులకు ఉపయోగించారా అనే దానిపైనా పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. ఇందులోభాగంగా శిల్పాను విచారించినట్లు తెలుస్తోంది. ఇక శిల్పా దంపతులు ఇటీవల థాయ్‌లాండ్ పర్యటనకు వెళ్లడానికి అనుమతి కోరుతూ బాంబే హైకోర్టులో పిటిషన్ వేయగా కోర్టు దాన్ని తిరస్కరించింది. ఈ కేసు విషయంలో స్పష్టత వచ్చేవరకూ విదేశాలకు వెళ్లడానికి వీల్లేదని పేర్కొంది.

## దేశం నివ్వెర పోయే ఘటన చీఫ్ జస్టిస్‌పై దాడి అత్యంత హేయం



న్యూఢిల్లీ: దేశ సర్వోన్నత న్యాయస్థానం ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బిఆర్ గవాయ్ పై మదం తలకెక్కించుకున్న ఓ న్యాయవాది బూటు విసిరి దాడికి యత్నించిన ఘటన అత్యంత హేయమైన చర్యగా చూడాలి. ఇది మాటలకు అందని ఆందోళనకర ఘటనగా చూడాలి. సుప్రీం కోర్టులో ఓ న్యాయవాది ఎంత మదమెక్కిన వాడు అయితే తప్ప ఇలాంటి ఉన్మాద చర్యకు పాల్పడడు. ఈ ఘటన దేశం యావత్తూ ఆందోళనకు గురిచేసింది. ప్రధాన న్యమూర్తిపైనే దాడికి తెగబడడం క్షమించరాని నేరం. సోమవారం అత్యున్నత న్యాయస్థానంలో, అదీ ఒక కేసు విచారణ సందర్భంగా వాదనలు జరుగుతుండగా దుండగ మనస్తత్వం నిలువెల్లా నింపుకున్న ఒక లాయర్ ఎలాంటి జంకుగొంకూ లేకుండా చీఫ్ జస్టిస్ పోడియం వైపు దూసుకెళ్లి దాడికి తెగబడటాన్ని తీవ్రంగా పరిగణించాలి. అప్రమత్తమైన భద్రతా సిబ్బంది ఆ వ్యక్తిని అదుపులోకి తీసుకొని పోలీసులకు అప్పగించక పోయివుంటే..దాడి జరిగి ఉండేది. ఈ హఠాత్పరిణామం తెలిసిన దేశ ప్రజలు ఆందోళనకు గురయ్యారు. కోర్టులో తీవ్ర గందరగోళం నెలకొనగా, ఇటువంటి బెదిరింపులు తనను ప్రభావితం చేయబోవని జస్టిస్ గవాయ్ చూపిన నిబ్బరం న్యాయవ్యవస్థపై గౌరవాన్ని, మన జ్యుడీషియరీ ధృఢత్వాన్ని ఇనుమడింపజేసింది. జస్టిస్ గవాయ్ పై దాడి ఉదంతంపై దేశ వ్యాప్తంగా నిరసనలు వ్యక్తమవుతున్నాయి. రాజ్యాంగ రక్షణను అభిలషించే ప్రతి ఒక్కరూ చీఫ్ జస్టిస్‌పై దాడిని ఖండించాల్సిందే. స్టిస్ గవాయ్ పై దాడి సాదాసీదా యాదృచ్ఛికంగా చోటు చేసుకున్నది కాదు. జస్టిస్ గవాయ్ పై దాడి రాజ్యాంగానికి, ప్రజలకు అవమానం. గవాయ్ పై దాడిని తరతమ భేదం లేకుండా పార్టీలు, సంస్థలు, వ్యక్తులు నిరసిస్తున్నారు. చీఫ్ జస్టిస్ బాధ్యతలు స్వీకరించాక మే నెలలో తొలిసారి స్వంత రాష్ట్రం ముంబరు పర్యటనకు వెళ్లినప్పుడు, అక్కడి బిజెపి ప్రభుత్వం కనీస ప్రొటోకాల్ పాటించకుండా ఘోరంగా అవమానపర్చింది. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, డిజిపి, ముంబరు పోలీస్ కమిషనర్ వంటి ముఖ్య అధికారులు గవారు పర్యటనకు ఉద్దేశపూర్వకంగా దుమ్మాకొట్టారు. అనంతరం పొరపాటు జరిగిందని మహారాష్ట్ర సర్కార్ సుప్రీం కోర్టు ముందు తప్పు ఒప్పుకొని విచారం వ్యక్తం చేయాల్సి వచ్చింది. కర్తవ్య కార్యాచరణెళి వైవిధ్యభరిత భారతావనికి, రాజ్యాంగానికి తిరుగులేని రక్షణ కవచం. జస్టిస్ గవాయ్ చిత్తశుద్ధి, ఆయన ధృడచిత్తం అభినందనీయం. అయితే ఈ దాడికి కారణమైన శక్తులు ఎంతటి వారైనా శిక్షించాల్సిందే.

## జూబ్లీహిల్స్ కాంగ్రెస్‌కు భారీ షాక్

### కాంగ్రెస్ నేత నవీన్ యాదవ్‌పై క్రిమినల్ కేసు

### ఓటరు కార్డులు పంచడంపై కేసు నమోదు




హైదరాబాద్: జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్ పార్టీకి భారీ షాక్ తగిలింది. కాంగ్రెస్ నేత నవీన్ యాదవ్‌పై క్రిమినల్ కేసు నమోదు అయ్యింది. మధురా నగర్ పోలీస్ స్టేషన్‌లో జూబ్లీహిల్స్ ఎన్నికల అధికారి రజినీకాంత్ రెడ్డి నవీన్ యాదవ్‌పై ఫిర్యాదు చేశారు. దీంతో పోలీసులు నవీన్‌పై క్రిమినల్ కేసు నమోదు చేశారు. ఎన్నికల కోడ్ అమల్లో ఉండగా నవీన్ యాదవ్ ఓటర్ కార్డులను పంపిణీ చేసినట్లు పేర్కొన్నారు. దీన్ని ఓటర్లను ప్రలోభాలకు గురిచేసే చర్యగా భావించిన ఎన్నికల సంఘం పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఈ మేరకు నవీన్ యాదవ్ మీద బీఎన్ఎస్ 170, 171, 174తో పాటు ప్రజా ప్రాతినిధ్య చట్టం కింద కేసు నమోదు అయ్యింది. ఎన్నికల సంఘం నిబంధనల ఉల్లంఘనల మీద అధికారుల సీరియస్‌గా ఉన్నట్లు తెలుస్తోంది. అయితే.. జూబ్లీహిల్స్ ఉపఎన్నికకు సమయం దగ్గర పడుతున్న నేపథ్యంలో కాంగ్రెస్ నేత నవీన్ యాదవ్‌పై క్రిమినల్ కేసు నమోదు అవ్వడం కాంగ్రెస్‌కు భారీ దెబ్బగా చెప్పుకొవచ్చు. నవీన్ యాదవ్‌ను జూబ్లీహిల్స్ కాంగ్రెస్ అభ్యర్థిగా అనుకున్నట్లు రాజకీయా వర్గాల్లో వార్తలు కూడా వినిపించాయి. ఈ నేపథ్యంలో నవీన్ యాదవ్‌పై కేసు నమోదు అవ్వడం చర్చనీయాంశంగా మారింది. అయితే తాజాగా.. ఎన్నికల సంఘంకు ఎంపీ రఘునందన్ రావు, నవీన్ యాదవ్ జూబ్లీహిల్స్‌లో ఓటర్ కార్డులు అందజేస్తున్నట్లు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు విచారణ జరిపిన ఎన్నికల సంఘం.. నవీన్ యాదవ్‌పై పోలీసులకు ఫిర్యాదు చేసింది.

# జగన్ అసమర్థత వల్లే వైద్య కళాశాలలకు దుస్థితి

### వైసిపి పాలనా పాపాలు శాపాలుగా మారాయి

### జగన్ బాధ్యతాయుత విపక్షనేతగా వ్యవహరించాలి

### వైద్యారోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ ఘాటు విమర్శలు

**విశాఖపట్నం:** గత ప్రభుత్వం అసమర్థ పాలన వలన మెడికల్ కళాశాలలకు ఈ దుస్థితి వచ్చిందని ఎపి వైద్యారోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ వ్యాఖ్యలు చేశారు. కేంద్ర ప్రభుత్వం పార్వతీపురం జిల్లాకు మెడికల్ కళాశాలను మంజూరు చేస్తే గత ఐదేళ్లలో కనీసం భూసేకరణ కూడా చేయలేదని అన్నారు. మంగళవారం మీడియాతో మాట్లాడుతూ.. గత వైసీపీ ప్రభుత్వం పాపాలు తమకు శాపాలుగా మారాయని వ్యాఖ్యలు చేశారు. హాస్పిటల్ నిర్మాణానికి టెండర్లు కూడా పిలవలేదని మండిపడ్డారు. గత ఐదేళ్లలో మెడికల్ కళాశాలల నిర్మాణం కోసం పట్టించుకోలేని వైసీపీ నాయకులు ఇప్పుడు విమర్శలు చేస్తున్నారన్నారు. పాడేరులో మెడికల్ కళాశాలను వైసీపీ ప్రభుత్వం పూర్తిగా చేయక పోతే కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత పూర్తి చేశామని చెప్పారు. జగన్ ఆత్మ పరిశీలన చేసుకొని బాధ్యతాయుతమైన ప్రతిపక్ష నాయకునిలా వ్యవహరించాలి. జగన్‌కు అసెంబ్లీకి రమ్మని సవాల్ విసిరినా రాలేదు' అంటూ మంత్రి సత్యకుమార్ వ్యాఖ్యలు చేశారు. వైసీపీ ప్రభుత్వం పూర్తిగా గిరిజన ప్రాంతాలను విస్మరించిందని.. గిరిజన విశ్వవిద్యాలయం రాకుండా అడ్డుకున్నాని విమర్శించారు. పీపీపీకి ప్రైవేటైజేషన్‌కు తేడా తెలియకుండా వైసీపీ నాయకులు మాట్లాడుతున్నారని మంత్రి దుయ్యబట్టారు. గత వైసీపీ ప్రభుత్వం హయాంలో వైద్య కళాశాలలో నిర్మించి ఉంటే ఇప్పుడు ఈ సమస్య ఉండేది కాదన్నారు. వైద్య విద్యను రాష్ట్రంలో పేద విద్యార్థులకు అందించాలనే లక్ష్యంతో కూటమి ప్రభుత్వం ముందుకు వెళుతోందని స్పష్టం చేశారు. గతంలో తాము చేయలేని పనిని కూటమి ప్రభుత్వం చేసి చూపిస్తుందని వైసీపీ నాయకులు ఓర్వలేక పోతున్నారుని వ్యాఖ్యలు చేశారు.వైసీపీ ప్రభుత్వం రాష్టాన్ని అనారోగ్య ఆంధ్రప్రదేశ్‌గా మార్చితే.. తాము ఆరోగ్య ఆంధ్రప్రదేశ్‌గా నిర్మాణం చేస్తున్నామని వెల్లడించారు. పాఠశాలలలో కనీసం నిర్వహణ పనులు గత ప్రభుత్వం చేయలేదన్నారు. జగన్మోహన్ రెడ్డి నర్సీపట్నం మెడికల్ కళాశాలల పరిశీలనకు వస్తే అదే సమయంలో నేను వస్తాను. మెడికల్ కళాశాలల పరిస్థితిని జగన్‌మోహన్ రెడ్డికి వివరిస్తాను. జగన్ ప్యాలెస్ పూర్తిస్థాయిలో నిర్మాణం చేసే వరకు లోపలికి వెళ్లారా. నర్సీపట్నం మెడికల్ కళాశాల పరిశీలనకు వస్తున్న జగన్ పార్వతీపురంలో నిర్మించిన మెడికల్ కళాశాల చూసి అక్కడ పరిస్థితిని వివరించాలి. జగన్ ప్రజలను అసత్యాలు చెప్పి నమ్మించే ప్రయత్నం చేస్తున్నారు. రాష్ట్ర ప్రజలు జగన్ కు గుణపాఠం చెప్పిన మార్పు రావడం లేదు.









# మహానటిలో ఎఎన్నార్ పాత్ర నా అదృష్టం

నటుడు నాగచైతన్య వెల్లడి'మహానటి' సినిమాలో పాత్రను తప్పించుకోవడానికి ఎన్నో ప్రయత్నాలు చేసినట్లు నటుడు నాగచైతన్య తెలిపారు. జీ5లో ప్రసారమయ్యే 'జయమ్ము నిశ్చయమ్మురా' కార్యక్రమానికి ఆయన అతిథిగా హాజరయ్యారు. తన కెరీర్ గురించి ఆసక్తికర విషయాలు పంచుకున్నారు. అలాగే, ప్రతి ఒక్కరి జీవితంలో ఒడుదొడుకులు ఉంటాయని, వాటి నుంచి పాఠం నేర్చుకొని పాజిటివ్‌గా ఆలోచిస్తూ ముందుకు వెళ్తే జీవితం ఆనందంగా ఉంటుందన్నారు. మహానటి' సినిమా గురించి ఆయన గుర్తుచేసుకుంటూ.. 'నాగ్ అశ్విన్ నాకు 'మహానటి'లో తాతయ్య పాత్ర (ఏఎన్ఆర్) చేయాలని చెప్పగానే తప్పించుకోవడానికి చాలా ప్రయత్నం చేశా. ఎందుకంటే ఆయన లాగా నటించడం మరొకరికి సాధ్యం కాదు. 'నేను ఏఎన్నార్‌లా చేయడం ఏంటి?. నా వల్ల కాదు. అది అసాధ్యం. మర్చిపోండి' అని నాగ్ అశ్విన్‌తో చెప్పాను. పైగా ఆ సమయంలో 'సవ్యసాచి' షూటింగ్ చేస్తున్నా. గడ్డంతో డిఫరెంట్ లుక్‌లో ఉన్నా. ఆ సినిమాలో ఏఎన్నార్ పాత్రకు ఈ లుక్ సరిపోదని కారణం చెప్పి తప్పించుకోవాలనుకున్నా. గడ్డం తీయలేనని పంపించేశా. మళ్లీ నెలన్నర తర్వాత నాగ్ అశ్విన్ నా దగ్గరకు వచ్చాడు. 'వీఎఫ్ఎక్స్‌లో గడ్డం తీసేస్తాను. ఈ క్యారెక్టర్‌లో నువ్వు మాత్రమే నటించాలి' అని పట్టుబట్టాడు. దీంతో ఓకే చెప్పానన్నారు. తర్వాత ఆలోచిస్తే ఒక విషయం అర్థమైంది. ఒకవేళ నేను చేయకపోతే వేరే నటుడు ఆ పాత్రలో చేస్తాడు. తాతయ్యగా వేరే వాళ్లు చేయడమంటే నా మనసు అంగీకరించదు. నాకు ఆఫర్ వచ్చాక.. నేనుండగా ఆ పాత్ర మరొకరు చేయడం ఏంటి? అనిపించింది. ఎవరేమనుకున్నా చేయాలి అని నిర్ణయించుకున్నా. ఆయనలాగా నేను నటించడం నాకు దక్కిన అదృష్టమని భావించాను. ఆయనపై నా ప్రేమను చూపించడానికి నాకు దక్కిన అవకాశమని అంగీకరించానని నాగచైతన్య చెప్పారు.

# నాగశౌర్య కొత్త సినిమా బ్యాడ్ బాయ్ కార్తీక్

టీజర్ విడుదల చేసిన మేకర్స్

నాగశౌర్య ప్రధానపాత్రలో నటిస్తోన్న చిత్రం 'బ్యాడ్ బాయ్ కార్తీక్' రామ్ దేశినా (రమేశ్) దర్శకత్వం వహిస్తున్నారు. విధి కథానాయిక. తాజాగా ఈ సినిమా టీజర్‌ను విడుదల చేశారు. యూత్‌ఫుల్, యాక్షన్ ఎంటర్‌టైనర్ కథతో దీనిని తెరకెక్కించినట్లు టీజర్ ఆధారంగా అర్థమవుతోంది. నటి పూర్ణ సీరియస్ లుక్‌లో కనిపించగా.. సాయి కుమార్ పోలీస్ పాత్రలో తనశైలిలో డైలాగ్ చెప్పారు. ఛలో సినిమాతో సూపర్ హిట్ అందుకుని బ్యాక్ టు బ్యాక్ సినిమాలు చేస్తూ వచ్చిన నాగశౌర్య కొంత కాలంగా సైలెంట్ అయ్యాడు. చివరిగా 2023 లో రంగబలి అనే సినిమాతో ఆడియెన్స్ ముందుకు వచ్చాడు. ఆ సినిమా కూడా యావరేజ్ టాక్ తెచ్చుకుంది. దాంతో సినిమాలకు లాంగ్ గ్యాప్ ఇచ్చేసాడు. ఇక ఇప్పుడు లేటెస్ట్ గా నాగ శౌర్య 'బ్యాడ్ బాయ్ కార్తీక్' అనే యాక్షన్-ప్యాక్డ్ ఎంటర్‌టైనర్‌తో ప్రేక్షకులని అలరించటానికి వస్తున్నాడు. నూతన దర్శకుడు రామ్ దేశిన దర్శకత్వం వహించిన ఈ సినిమాను ఎప్పుడో ప్రకటించాడు శౌర్య. ఎప్పటినుండో సెట్స్ పై ఉన్న ఈ సినిమా టీజర్ ను ఈ రోజు రిలీజ్ చేసారు మేకర్స్. అవుట్ అండ్ అవుట్ యాక్షన్ ఎంటె÷-టంల్గ÷నర్ గా బ్యాడ్ బాయ్ కార్తీక్ టీజర్ ను రిలీజ్ చేసారు. భార్గీ ÷ట్స్, రొటీన్ డైలాగ్స్ తో నింపేసారు. ఇక చివర్లో వెన్నెల కిషోర్ తో ఎదో కామెడీ అని ట్రై చేసారు. ఓవరాల్ గా చూస్తే బ్యాడ్ బాయ్ కార్తీక్ ఒక రొటీన్ కమర్షియల్ టీజర్ లానే అనిపిస్తోంది. ఈ సినిమాలో సీనియర్ నటుడు సముద్రఖని, సీనియర్ నరేష్, సాయికుమార్, మరియు శ్రీదేవి విజయ్‌కుమార్ కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ సినిమాకి రసూల్ ఎల్లోర్ సినిమాటోగ్రఫీ అందిస్తుండగా తమిల్ స్టార్ మ్యూజిక్ డైరెక్టర్ హారిస్ జయరాజ్ సంగీతం అందిస్తున్నారు. నాగ శౌర్య కు జోడిగా వీధి హీరోయిన్ గా నటిస్తుండగా వైష్ణవి ఫిలింస్ పతాకంపై శ్రీనివాసరావు చింతలపూడి ఈ చిత్రాన్ని నిర్మించారు.





# ద ప్యారడైజ్ ఇంటర్నేషనల్ మూవీ

## బాలీవుడ్ యాక్టర్ రాఘవ్ జుయల్ ప్రకటన

న్యాచురల్ స్టార్ నాని 'ది ప్యారడైజ్' సినిమాతో బిజీగా ఉన్నాడు. దసరా హిట్ తర్వాత మళ్లీ దర్శకుడు శ్రీకాంత్ ఓదెలతో జతకట్టిన నాని ఈసారి భారీ స్థాయి ప్రాజెక్ట్ చేయనున్నాడు. సుధాకర్ చెరుకూరి ప్రొడక్షన్‌లో నిర్మితమవుతున్న ఈ సినిమా 1980ల నాటి బ్యాక్‌డ్రాప్‌లో సాగనుందని సమాచారం. ఇందులో కాగా ఇప్పటికే విడుదలైన లుక్స్ లో.. నాని ఈ మూవీలో ఓ కొత్త తరహా మాస్ రోల్‌లో కన్పించనున్నాడు అని స్పష్టంగా అర్థమవుతుంది. ఇక ఈ సినిమాలో బాలీవుడ్ యాక్టర్ రాఘవ్ జుయల్ విలన్‌గా నటిస్తున్నారు. అయితే తాజాగా ఈ ప్రాజెక్ట్ గురించి ఆయన చేసిన కామెంట్స్ సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా మారాయి. ది ప్యారడైజ్ ఒక ఇంటర్నేషనల్ స్టాండర్డ్ మూవీ అవుతుంది. తెలుగు సినిమాను గ్లోబల్ లెవెల్‌కి తీసుకెళ్లే స్కోప్ ఈ ప్రాజెక్ట్‌కి ఉందని రాఘవ్ అన్నారు. అంతేకాదు, తన పాత్రకు న్యాయం చేయడానికి తెలుగు నేర్చుకుంటూ, సొంతంగా డబ్బింగ్ చెప్పేందుకు కూడా సిద్ధమవుతున్నట్లు తెలిపారు. ఆయన డెడికేషన్ చూసి ఫ్యాన్స్ ఆశ్చర్యపోతున్నారు. మరోవైపు నాని-శ్రీకాంత్ ఓదెల కాంబినేషన్‌కి దసరా తర్వాత మరోసారి బ్లాక్‌బస్టర్ హిట్టు ఖాయమని సినీ వర్గాలు చెబుతున్నాయి. అయితే 'ది ప్యారడైజ్'లో హీరోయిన్‌గా ఎవరు నటించబోతున్నారు అన్నది ఇంకా క్లారిటీ రాలేదు.

# చాలాకాలం తరవాత మళ్లీ తెర మీదకు సమంత

'మా ఇంటి బంగారం'తో ఫ్యాన్స్ ముందుకు స్టార్ హీరోయిన్ సమంత చాలా రోజుల తర్వాత మళ్లీ సిల్వర్ స్క్రీన్‌కి రాబోతున్నారు. హెల్త్ ప్రాబ్లం కారణంగా సినిమాలకు కొంత బ్రేక్ ఇచ్చిన సమంత తర్వాత ప్రొడ్యూసర్ గా ఎంట్రీ ఇచ్చి తన ప్రొడక్షన్ హౌస్ 'ట్రాలాలా మూవింగ్ పిక్చర్స్' పేరిట 'శుభం' మూవీతో నిర్మాతగా తన అడుగులు పెట్టి మొదటి చిత్రం తోనే హిట్ అందుకుంది. ఇప్పుడు మరో ప్రాజెక్ట్ 'మా ఇంటి బంగారం'తో ఫ్యాన్స్ ముందుకు రాబోతుంది. గతేడాది ఈ మూవీ నుండి విడుదల చేసిన అనౌన్స్‌మెంట్ వీడియోలో సమంత గన్, మెడలో తాళి బొట్టు, రక్తంతో నిండిన ముఖంతో ఫుల్ డ్రామా లుక్‌లో కనిపించారు. ఈ లుక్ చూసిన ఫ్యాన్స్ ఈ సినిమా షూటింగ్ ఎప్పుడు మొదలవుతుందని ఎదురు చూసే పరిస్థితి నెలకొంది. ఆ అప్‌డేట్ కోసం సోషల్ మీడియా ఫ్యాన్స్ చాలా కాలంగా ఎదురుచూస్తున్నారు. ఇక ఇప్పుడు ఈ నెలలోనే 'మా ఇంటి బంగారం' షూటింగ్ ప్రారంభం అవుతుంది అంటూ సమంత స్వయంగా తెలిపారు. దీంతో ఫ్యాన్స్ ఫుల్ ఖుష్. చాలా రోజుల తర్వాత సమంతను మళ్లీ స్క్రీన్‌లో చూడబోతున్నాం అంటూ మురిసి పోతున్నారు. సోషల్ మీడియాలో ఇప్పటికే ఈ వార్త ట్రెండ్ అవుతోంది.



# క్రికెటర్ సచిన్‌తో ప్రయాణం

## జీవితంలో మరవలేని అనుభూతి: తమన్

ప్రముఖ సంగీత దర్శకుడు ఎస్.ఎస్. తమన్ మరోసారి వార్తల్లో నిలిచారు. సంగీతంతో ప్రేక్షకుల మనసు దోచుకుంటూనే, సోషల్ మీడియాలోనూ యాక్టివ్‌గా ఉంటూ తన సినిమాలకు సంబంధించిన అప్‌డేట్స్‌తో పాటు వ్యక్తిగత అనుభవాలను పంచుకుంటూ అభిమానులను ఎప్పటికప్పుడు అలరిస్తూ ఉంటారు. తాజాగా తమన్ తన ఎక్స్ ఖాతాలో షేర్ చేసిన ఓ పోస్ట్ నెట్టింట్లో వైరల్ అవుతోంది. ఇందులో ఆయన తనకు తారసపడిన అరుదైన క్షణాన్ని అభిమానులతో పంచుకున్నారు. డల్లాస్ నుండి దుబాయ్‌కు వెళ్తున్న సమయంలో తనతో కలిసి ప్రయాణించిన క్రికెట్ లెజెండ్ సచిన్ టెండూల్కర్ గురించి ట్వీట్ చేస్తూ, ఆయనతో దిగిన ఫోటోను పోస్ట్ చేశారు. క్రికెట్ దేవుడు సచిన్ టెండూల్కర్ గారితో డల్లాస్ నుంచి దుబాయ్ వరకు ప్రయాణించడం గొప్ప అనుభవం. ప్రయాణ సమయంలో మేమిద్దరం చాలా విషయాలు మాట్లాడుకున్నాం. సీసీఎల్ మ్యాచ్‌లలో నా బ్యాటింగ్ వీడియోలు చూపించాను. చూసిన వెంటనే సచిన్ 'నీ బ్యాట్ స్పీడ్ అద్భుతంగా ఉంది' అని ప్రశంసించారు. ఇది నా జీవితంలోని గొప్ప క్షణం. త్వరలోనే ఆయనతో కలిసి పని చేసే అవకాశం రావొచ్చు' అంటూ తమన్ పేర్కొన్నారు.తమన్ చివరిగా 'త్వరలో కలిసి పని చేయొచ్చు' అనే వ్యాఖ్య నెటిజన్లలో ఆసక్తిని రేపుతోంది. దీనిపై సోషల్ మీడియాలో వివిధ ఊహాగానాలు వెలువడుతున్నాయి. 'సచిన్ సినిమాల్లో నటించనున్నారా?, తమన్ సచిన్ బయోపిక్‌కి సంగీతం అందించనున్నారా?, లేదా ఇద్దరూ ఏదైనా క్రికెట్ ప్రాజెక్ట్ కోసం కలవబోతున్నారా? అని అభిమానులు ప్రశ్నల వర్షం కురిపిస్తున్నారు. తమన్ కేవలం సంగీత దర్శకుడిగానే కాకుండా సెలబ్రిటీ క్రికెట్ లీగ్ లో తెలుగు వారియర్స్ తరఫున క్రికెట్ ఆడుతూ తన బాటింగ్ టాలెంట్‌ను చూపించారు. చాలా మ్యాచుల్లో తన ఆటతో జట్టుకు విజయాన్ని అందించారు.





Printed, Edited by , Published and Owned by .M Chandrasekhar Address Plot No 12. Journalist. Colony .Near. B.T.R.Nagar. vaartha Office Back Side .KG Road. Kurnool. Andhra Pradesh .Pincode 518 001
Printed at Uttejitha printer's, KURNOOL. AP. Cell No. 9440140418, RNI APTEL/2008/24570 ,